

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు

సీఎం చంద్రబాబుతో అమెరికా కాన్సుల్ జనరల్ భేటీ 4

నేనున్నా.. ఆదుకుంటా!
- ఆపన్నులకు మంత్రి లోకేష్ భరోసా
- విశాఖలో 78వ రోజు ప్రజాదర్బార్ 5

## ట్రైనీ కానిస్టేబుళ్లకు స్టైఫండ్..

# రూ.12,500కు పెంపు



- ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలతో యువతకు నియామకాల పండుగ
- రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిపట్ల జాగ్రత్త
- పోలీసులకు పూర్తి స్వేచ్ఛ- నేరస్తులపట్ల కఠినంగా ఉండాలి
- నూతన కానిస్టేబుళ్ల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారి కుటుంబ గాథల్ని విని చలించిన ముఖ్యమంత్రి - వివరాలు 2,3లో...
- ఎంపికైన 5,757 మందికి నియామక పత్రాలు అందించిన సీఎం, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

## కోర్టులంటే జగన్‌కు లెక్కలేదు

- పీపీపీ విధానం ఓ సక్సెస్ మోడల్ 5
- అందరినీ తప్పుదారి పట్టించేలా వైసీపీ వైఖరి
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం చంద్రబాబు

## సుపరిపాలన, సుస్థిరాభివృద్ధి, సంక్షేమం ఎజెండా

- నేటి నుంచి రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్
- 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు సర్వం సిద్ధం
- 18 నెలల పాలనపై సమీక్ష
- కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయనున్న సీఎం చంద్రబాబు
- నూతన లక్ష్యాలు, కార్యాచరణపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశం
- శాంతి భద్రతలపై రెండో రోజున ఎస్పీలతో చర్చించనున్న సీఎం చంద్రబాబు

5

# ప్రపంచానికే ఆదర్శంగా..!



- అయినా సాహసోపేత నిర్ణయాలతో ముందుకు
- 99 పైసలకే భూములు ఇవ్వడం వల్లనే ప్రతిష్టాత్మక సంస్థల రాక
- ఏపీ అభివృద్ధికి మిస్సైల్స్‌గా పనిచేస్తున్నాం
- మాకు జీపీఎస్‌లా సీనియర్ల మార్గదర్శకత్వం
- ప్రపంచ సివిల్ ఏవియేషన్ వర్క్‌ఫోర్స్‌లో 25 శాతం తెలుగువారు ఉండాలనేది లక్ష్యం
- జీఎంఆర్- మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్ ప్రారంభ వేడుకలో మంత్రి లోకేష్
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో జీఎంఆర్- మాన్సాస్ మధ్య ఎంవోయూ
- జీఎంఆర్- మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి
- ప్రస్తుతం రాష్ట్రంలో చూస్తున్నది ఓ చరిత్ర
- కొంతమంది విజన్‌లెస్ పీపుల్ విజనరీని ఎగతాళి చేస్తారు

6



జీవితాన్నే దేశానికి అంకితం చేసిన..

# గొప్పనేత వాజ్‌పేయి

- అటల్ అంటేనే నమ్మకం, అభివృద్ధి, సుపరిపాలన
- తెలుగుజాతి ఆయనకు రుణపడి ఉంటుంది
- నాకు స్ఫూర్తినిచ్చిన నాయకుడు వాజ్‌పేయి
- ఆర్థికంగా ఎదగడమే కాదు.. నైతిక విలువలూ ముఖ్యం
- మచిలీపట్నంలో అటల్ సందేశ్-మోదీ సుపరిపాలన యాత్రలో మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహం ఆవిష్కరణ

8

# వైద్యం భారం కాకూడదు



- ప్రజల వైద్య ఖర్చులను తగ్గించాలి
- అందుకోసం కార్యాచరణ
- ప్రివెంటివ్ హెల్త్ విధానాలపై ప్రత్యేక దృష్టి
- త్వరలో ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు
- వైద్యారోగ్య శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- ప్రజారోగ్యంపై గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యున్నతస్థాయి వైద్య సలహా బృందంతో సీఎం తొలి సమావేశం

4

రాష్ట్ర ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు, ప్రజల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు మేము కట్టుబడి ఉన్నాం. వైద్య చికిత్సల ధరలు అందరికీ అందుబాటులో ఉండేలా ప్రత్యేకంగా దృష్టి సారించాం. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజారోగ్య పరిరక్షణకు అవలంబించాల్సిన కీలకమైన విధానాలతో పాటు ప్రత్యేకించి సంజీవని ప్రాజెక్ట్ అమలుపై గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన అత్యున్నతస్థాయి వైద్య సలహా బృందంతో ఫలవంతమైన సమావేశం నిర్వహించాం. ఈ సమావేశంలో గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్, అత్యున్నతస్థాయి వైద్య సలహా బృందం సభ్యులు ఎన్నో విలువైన సూచనలు చేశారు. వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు.

– సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతిలో నిర్మించనున్న 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం, స్మృతివనం ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో అమరజీవి పొట్టి శ్రీరాములు ట్రస్ట్‌కు 10 లక్షల రూపాయల చెక్‌ను అందజేసిన ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు.

## జర్నలిస్టులకు అవకాశం

జర్నలిజంలో అనుభవం ఉండి.. సమకాలీన రాజకీయ అంశాలపై సమర్థ విశ్లేషణలు అందించగల అనుభవజ్ఞులకు ఆహ్వానం. తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో అనలిస్టులుగా పని చేయడానికి ఆసక్తికలిగిన అభ్యర్థులు.. తమ దరఖాస్తులను కింద పేర్కొన్న వాట్సాప్ నెంబర్‌కు పంపించవచ్చు. రాజకీయ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహనతోపాటు.. సరళమైన తెలుగుపై పట్టు ఉండాలి. సంక్షిప్తరూపంలో భావ వ్యక్తీకరణ చేయగల సమర్థత ఉండాలి.

తెలుగుదేశం పార్టీపట్ల నిబద్ధత, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న జర్నలిస్టులు, అనుభవజ్ఞులు దరఖాస్తు చేయవచ్చు.

దరఖాస్తులను 9440477221 మొబైల్ నెంబరుకు పీడీఎఫ్ ఫార్మాట్‌లో వాట్సాప్ చేయవచ్చు.

టీడీపీ నాలెడ్జ్ సెంటర్,
తెలుగుదేశం కేంద్ర కార్యాలయం, మంగళగిరి.



# ట్రైనీ కానిస్టేబుళ్లకు స్టైఫండ్..

# రూ.12,500కు పెంపు

- ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలతో యువతకు నియామకాల పండుగ
- రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిపట్ల జాగ్రత్త
- పోలీసులకు పూర్తి స్వేచ్ఛ - నేరస్తులపట్ల కఠినంగా ఉండాలి
- నూతన కానిస్టేబుళ్ల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారి కుటుంబ గాథల్ని విని చలించిన ముఖ్యమంత్రి
- ఎంపికైన 5,757 మందికి నియామక పత్రాలు అందించిన సీఎం, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



మంగళగిరి (చైతన్యరథం): శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ప్రజా భద్రతకే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పోలీసుల గౌరవాన్ని పెంచే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుం దని, ప్రజలకు రక్షణ ఇచ్చే బాధ్యత పోలీసులదన్నారు. మంగళగిరి ఏపీఎస్పీ 6 బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన కానిస్టేబుళ్ల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజర య్యారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హెూం మంత్రి అనితతో కలిసి కానిస్టేబుళ్లుగా ఎంపికైన 5,757 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కొత్తగా విధుల్లో చేరినవారు నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు స్టైఫండ్ రూ.12,500కు పెంచుతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు సభావేదికపై నుండి ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న రూ.4,500 నుంచి స్టైఫండ్ రూ.12,500 పెంచుతున్నామని.. సంక్రాంతి, క్రిస్మస్ పండుగలతో పాటు నియామక పండుగ కూడా అందరిలో సంతోషాన్ని నింపిందని సీఎం అన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాష్ట్రాన్ని పునర్నిర్మించి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం. మీకు ఉద్యోగం వస్తే నాకు , మిత్రులు పవన్ కల్యాణ్‌కు మంచి పేరు వస్తుందని 31 కేసులు వేశారు. వాటిని అధిగమించాం. కోర్టు కేసులు పరిష్కరించి నియామక పత్రాలను అందించాం. 6100 మంది రిక్రూట్మెంట్ కోసం నోటిఫికేషన్ ఇస్తే అందులో 6014 మంది సెలక్ట్ అయ్యారు. ఇందులో 5757 మంది ట్రైనింగ్‌కు ఎంపిక అయ్యారు. వీరిలో సివిల్ కానిస్టేబుళ్లుగా 3,343 మంది, ఏపీఎస్పీ కానిస్టేబుళ్లుగా 2,414 మంది ఎంపికయ్యారు. సివిల్‌లో మహిళా కానిస్టేబుళ్లు 993 మంది ఉన్నారు. మగవారికి ఏ విషయంలోనూ మహిళలు తీసి పోకూడదనే ఉద్దేశంతో గతంలోనే ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాను. ఆర్టీసీలో మహిళలను కండక్టర్లుగా నియమించాం. అలాగే ఉమ్మడి శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల్లో 183 మంది ఆదివాసీ అభ్యర్థులు ఎంపిక కావడం గర్వంగా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు.



## పారదర్శకంగా కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ

గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను మభ్య పెట్ట డానికి మొక్కుబడిగా నోటిఫికేషన్ ఇచ్చింది. కూటమి ప్రభుత్వం రికార్డ్ టైమ్‌లోనే పరీక్షలు, రిక్రూట్మెంట్ ప్రక్రియ నిర్వహించి 60రోజుల్లోనే ఫలితాలు ప్రకటిం చింది. మొత్తం ప్రక్రియను అవినీతికి తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాం.నియామకాల్లో టెక్నాలజీ సాయాన్ని తీసుకున్నాం. మానవ జోక్యం అనేది లేకుండా అన్ని ఫిజికల్ ఈవెంట్స్‌లో టెక్నాలజీని వినియోగించాం. డిజిటల్ మీటర్లతో ఎత్తు, ఛాతీ కొలతలు తీసుకున్నాం. లైవ్‌గా రికార్డ్ చేసి సర్వర్లలో భద్రపరిచాం. ఆర్ఎఫ్ఐడీ చిప్‌లతో 100 మీటర్లు, 1600 మీటర్ల పరుగులు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించాం. కానిస్టేబుళ్ల ఉద్యోగాలకు ఎంపికైన ఒక్కొక్కరిది ఒక్కో గాథ. వారికి విద్యను, విలువల్ని నేర్పిన వారి తల్లితండ్రులకు అభినందనలు తెలియచేస్తున్నాను. కానిస్టేబుల్‌గా ఎంపికైన గిరిజన యువకుడు బాబూరావు తన సొంత గ్రామానికి రహదారి వేయాలని సామాజిక హితం కోసం కోరారు. దీనికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రియల్ టైమ్ లోనే అనుమతులను, నిధుల్ని మంజూరు చేయించారు. అల్లూరి జిల్లా జీకే వీధిలోని వెలుగురాతి బండ- తిమ్మల బండ గ్రామానికి రోడ్డు నిర్మించేందుకు రూ.3.90 కోట్లు మంజూరు చేయడం ప్రజా సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని సీఎం చంద్రబాబు అన్నారు. ఉద్యోగాలు రావాలంటే ఎన్డీఏ రావాలని ప్రజలు ఆకాంక్షించి మమ్మల్ని గెలిపించారు. నేను ముఖ్యమంత్రిగా ఇప్పటివరకూ పోలీస్ శాఖలో 23,676 ఉద్యోగాలు ఇచ్చాను. రాష్ట్రంలో 58 వేల మంది కానిస్టేబుళ్లు ఉండగా వారిలో 24 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు గర్వ పడుతున్నాను. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే మెగా డీఎస్సీ ద్వారా 15,591 ఉద్యోగాలు ఇచ్చాం. అన్ని శాఖల్లో కలిపి 4 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి. 18 నెలల పాలనలో రూ. 8.5 లక్షల పెట్టుబడులకు ఆమోదం ఇచ్చాం. విశాఖలో 538 ఎంఓయూలు చేస్తే రూ.11.38 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. 735 పరిశ్రమలు, రూ.19 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు.

## నేరాల నియంత్రణకు పీపీపీ విధానం

పోలీసింగ్‌లో ప్రిడిక్షన్, ప్రివెన్షన్, ప్రొటెక్షన్ విధానాన్ని అవలంబించాలి. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారి పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలి. కూటమి ప్రభుత్వం వచ్చాక సమర్థవంతమైన పోలీస్ వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. విజిబుల్ పోలీసింగ్ – ఇన్విజిబుల్ పోలీస్ విధానంతో ముందుకు వెళుతున్నాం. నేరాల నియంత్రణలో పోలీసులు టెక్నాలజీని వాడాలి. అప్పుడే క్రిమినల్స్ ఆటలు కట్టించవచ్చు. నేరాలను తగ్గించేందుకు అవసరమైన ప్రణాళికలు అమలు చేయాలి. ముందు జాగ్రత్తల ద్వారా, అప్రమత్తత ద్వారా నేరాలను తగ్గించవచ్చు. డేటా, టెక్నాలజీ ద్వారా నేరాలను నియంత్రించే అవకాశం రావాలి. నేరం జరిగిన వెంటనే మీరు వేగంగా స్పందించాలి. ఒకప్పుడు నేరస్తులు రాజకీయాల్లో ఉండేవారు కాదు. నేడు రాజకీయ ముసుగులో నేరాలు చేసే వాళ్లు తయారు అయ్యారు. రాష్ట్రంలో లేడీ డాన్లను కూడా చూసే పరిస్థితి వచ్చింది. గత పాలనలో శాంతిభద్రతలు ఎంతగా దిగజారాయో ఇది ప్రత్యక్ష ఉదాహరణ. వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు. గుండె పోటు అని చెప్పి ముఖ్యమంత్రిగా నన్నే ఏమార్చారు.

- (మిగతా వివరాలు 3లో)

చైతన్యరథం

# ట్రైనీ కానిస్టేబుళ్లకు స్టైఫండ్..
# రూ.12,500కు పెంపు







(2వ పేజీ తరువాయి)

గదిలో రక్తపు మరకలు కడిగించినా అప్పటి సీఐ ఉన్నతాధికారులకు చెప్పలేదు. కానీ సీబీఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్ వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. అలాగే పాస్టర్ ప్రవీణ్ మృతిలో సీసీ కెమేరాల ఆధారాలు లేకపోయి ఉంటే హత్య అని చెప్పి ప్రభుత్వంపై నెపం వేసేవారని సీఎం అన్నారు.

## ప్రాణాపాయం వచ్చినా విధినిర్వహణలో వెరవలేదు

శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాం. సమైక్యాంధ్రలో ముఖ్యమంత్రిగా ఫ్యాక్షనిజం, రౌడీయిజం, నక్సలిజం అణిచివేశాం. మత కలహాలను అరికట్టాం. ప్రజలకు నష్టం కలిగించే వారిని ఉపేక్షించలేదు. నాడు తిరుమల వేంకటేశ్వరుని సేవలో పాల్గొనేందుకు వెళ్తుంటే నన్ను అంతమొందించేందుకు 23 క్లైమోర్ మైన్స్‌ను నక్సలైట్లు పేల్చారు. స్వామి వారే నన్ను కాపాడారు. ప్రాణాపాయ సమయంలోనూ ముఖ్యమంత్రిగా నా విధి నిర్వహణ మరువలేదు. నా భద్రత కంటే దోషుల్ని పట్టుకోవటం ముఖ్యమని ఎస్పీకి ఆదేశాలు ఇచ్చాను. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక నేరాలు అదుపులోకి వచ్చాయి. గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాం. సైబర్ క్రైమ్, ఆర్థిక నేరాలు, డ్రగ్ మాఫియా, మహిళలపై అఘాయిత్యాలను పూర్తిగా అరికట్టాలి. ప్రజలకు, వారి ఆస్తులకు భద్రత ఉందంటే అందుకు పోలీసులు రక్షణగా ఉండటమే కారణం. పోలీసులు పూర్తి స్వేచ్ఛతో పని చేసి రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్‌గా నిలబెట్టాలి. అలాగే హోంశాఖను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న వంగలపూడి అనితను అభినందిస్తున్నాను. 18 నెలల్లో చరిత్ర సృష్టించాం. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం. 2047 స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

అంతకుముందు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ర్యాంపులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి అనితతో కలిసి సీఎం నూతనంగా ఎంపికైన కానిస్టేబుళ్ల చెంతకు వెళ్లి వారికి అభివాదం తెలియచేశారు. నియామక ప్రక్రియలో టాపర్లుగా నిలిచిన వారికి శాలువా కప్పి నియామక పత్రాన్ని, రాజ్యాంగ ప్రతిని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి అందించారు. సభావేదికపై టాపర్లుగా నిలిచిన వారి కుటుంబ పరిస్థితుల దృశ్యమాలికను వీక్షించిన ముఖ్యమంత్రి చలించి పోయారు. వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.













# వైద్యం భారం కాకూడదు

- ప్రజల వైద్య ఖర్చులను తగ్గించాలి
- అందుకోసం కార్యాచరణ
- ప్రివెంటివ్ హెల్త్ విధానాలపై ప్రత్యేక దృష్టి
- త్వరలో ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు
- వైద్యారోగ్య శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- ప్రజారోగ్యంపై గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యున్నతస్థాయి వైద్య సలహా బృందంతో సీఎం తొలి సమావేశం



అమరావతి (చైతన్యరథం): ప్రజారోగ్య పరిరక్షణకు మెరుగైన విధానాలను అవలంబిస్తూ ప్రజలకు సేవలు అందించాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. ఈ మేరకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకోవడంతోపాటు... నిపుణుల సలహాలను తీసుకోవాలని సీఎం సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సీఎం సమీక్షించారు. ఈ మేరకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి వైద్యారోగ్య రంగంలో ప్రభుత్వం అమలు చేస్తోన్న సంజీవని సహా వివిధ ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఏపీలో మెరుగైన ప్రజారోగ్య నిర్వహణకు గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వైద్యారోగ్య రంగంలోని నిపుణులతో కూడిన 10 మంది సభ్యుల బృందాన్ని ఏర్పాటు చేశారు. అత్యున్నతస్థాయి నిపుణుల సలహా బృందంలో యూఎన్ ఎయిడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీటర్ పాయిట్, ప్రపంచ ఆరోగ్య సంస్థ సీనియర్ శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్, ఏఐజీ ఛైర్మన్ డి.నాగేశ్వర్ రెడ్డి, సింగపూర్ నేషనల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టియో, రిటైర్డ్ ఐఏఎస్ ఆర్తి అహూజా, సైటెస్ ఛైర్ పర్సన్ రిజ్వాన్ కొయిటా, కోస్లా ల్యాబ్స్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ నాదముని, గేట్స్ ఫౌండేషన్ జీనోమిక్స్ అండ్ ఎపిడమాలజీ డైరెక్టర్ డాక్టర్ గగన్ దీప్ కాంగ్, పబ్లిక్ హెల్త్ నిపుణురాలు మార్గరెట్ ఎలిజబెత్, ఢిల్లీ ఎయిమ్స్ ఎండోక్రినాలజీ విభాగాధిపతి డాక్టర్ నిఖిల్ టాండన్ ఉన్నారు. ఈ బృందం సభ్యులు వర్చువల్‌గా ఈ సమీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా డబ్ల్యూహెచ్ఓ లాంటి సంస్థలు నిర్దేశించిన అంశాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నాం. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశాం. రియల్ టైమ్ లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ప్రాజెక్టు పని చేస్తుంది. వివిధ అంశాల్లో ప్రజలకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుంది. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తామని సీఎం చెప్పారు.

### వైద్యారోగ్య రంగంలో టెక్నాలజీ వినియోగం

2047 నాటికి స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా మేం ప్రయత్నాలు చేస్తున్నాం. ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాల్సి ఉంది. ప్రివెంటివ్ వెల్‌నెస్, డిజిటల్ ఏఐ ఎనేబుల్డ్ హెల్త్, హెల్త్ ఫైనాన్సింగ్ రిఫార్మ్స్ లాంటి కీలకమైన అంశాలపై దృష్టి పెట్టాలి. వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున పెరగాలి. ఏపీలో మెడ్‌టెక్ పార్కు ద్వారా అధునాతన వైద్య పరికరాలను రూపొందిస్తున్నాం. వ్యాధుల బారిన పడి ఆ తర్వాత చికిత్స తీసుకోవడం కంటే..ముందుగానే నియంత్రించేలా ప్రివెంటివ్ విధానాలపై దృష్టి పెట్టాలి. ఇలా చేయగలిగితే ప్రజల వైద్య ఖర్చులు చాలా వరకు తగ్గుతాయి. దీని ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుంది... ఆర్థిక వెసులుబాటూ కలుగుతుంది. వైద్యారోగ్య రంగంలో మరింత వినూత్నంగా ప్రాజెక్టులు చేపట్టేందుకు అత్యున్నత స్థాయి నిపుణుల బృందం సలహాలు ఇవ్వాలని కోరుతున్నాం. ముంబైలో త్వరలో గ్లోబల్ ఏఐ కన్వెన్షన్ జరగబోతోంది...ఆ కన్వెన్షన్‌లో వైద్యారోగ్యంలో టెక్నాలజీ వినియోగంపై ఏపీ ప్రభుత్వం రూపొందిస్తున్న విధానాలను ప్రదర్శించాలని యోచిస్తున్నాం. దీనికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేయాలని నిపుణుల బృందాన్ని కోరుతున్నా. ప్రజల ఆరోగ్య డేటాను విశ్లేషించి ముందస్తుగానే తగిన నియంత్రణా చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. విధానాల రూపకల్పన ఒక్కటే సమస్యలకు పరిష్కారం కాదు. అది క్షేత్ర స్థాయిలో సమర్థంగా అమలు అయినపుడే అది విజయవంతం అవుతుంది. ఏడాదిలోగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను సిద్ధం చేస్తాం. స్క్రీనింగ్ లో టాప్ 10లో ఉన్న రోగాలను గుర్తించి విశ్లేషించేందుకు ప్రయత్నిస్తాం. ఇటీవల గిరిజన ప్రాంతాల విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతను నేర్పేలా ఓ చిన్న కార్యక్రమం చేపట్టాం. వివిధ అంశాలకు ఆంధ్రప్రదేశ్ ఓ స్టార్టప్ ఏరియాగా ఉంటుంది. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. నిపుణుల బృందం విలువైన సలహాలను ఏపీలో అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### ప్రజారోగ్య సంరక్షణకు నిపుణుల బృందం సూచనలు

ఈ సందర్భంగా నిపుణుల బృందంతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అలాగే ప్రజారోగ్యంలో వారి నుంచి సలహాలను కోరారు. ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ నిపుణుల బృందం వివిధ సూచనలిచ్చింది. ప్రజారోగ్య పరిరక్షణ, ముందస్తు జాగ్రత్తలపై విలువైన సిఫార్సులు చేశారు. వైద్యారోగ్య రంగంలో నర్సులు, వైద్యులు అందుబాటులో ఉండడం ఎంత అవసరమో... పౌష్టిక ఆహారం అనేది కూడా ముఖ్యమని ప్రపంచ ఆరోగ్యసంస్థ సీనియర్ శాస్త్రవేత్త సౌమ్యా స్వామినాధన్ అన్నారు. వాయు, జల, భూ కాలుష్యాల ద్వారా ప్రజారోగ్యం ఇబ్బందుల్లో పడుతోందని చెప్పారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేలా ప్రజల్ని చైతన్యం చేయాలని ఆమె స్పష్టం చేశారు. ప్రజారోగ్యాన్ని కేవలం మెడికల్ అంశంగానే చూడకూడదని యూఎన్ ఎయిడ్స్ డైరెక్టర్ పీటర్ పాయిట్ స్పష్టం చేశారు. ఇతర అంశాలు కూడా ప్రభావితం చేస్తాయని ఆయన అన్నారు. మూల కారణాలను విశ్లేషిస్తే.. రోగాల బారిన పడకుండా ముందుగానే నియంత్రణా చర్యలు చేపట్టవచ్చని విశ్రాంత ఐఏఎస్ ఆర్తీ అహుజా అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా యువతలో డయాలసిస్ పేషెంట్లు పెరుగుతున్నారని... దీనికి కాలుష్యమే ప్రధాన కారణమన్నారు. ఏఐ, డిజిటల్ హెల్త్ ద్వారా వైద్య సేవలు మెరుగ్గా అందుతున్నాయని సింగపూర్ నేషనల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ వైవై టియో చెప్పారు. ఈ మేరకు ప్రాధాన్యతలను విశ్లేషించుకుని ప్రజారోగ్యంలో సాంకేతికతను పెంచుకోవాలని సూచించారు. హెపటైటిస్ టీకాను సమర్థంగా వినియోగించుకున్న రాష్ట్రంగా ఏపీ ఉందని మార్గరెట్ ఎలిజబెత్ వెల్లడించారు. హెల్త్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రజారోగ్యంపై మెరుగైన విధానాల్ని తీసుకువచ్చే అవకాశం ఉంటుందని సూచించారు. డిజిటల్, ఏఐ ఎనేబుల్డ్ సేవలు వైద్యారోగ్యంలో ఇప్పుడు ముఖ్యమైన అంశాలుగా మారాయని శ్రీకాంత్ నాదముని అన్నారు. ఏఐ డాక్టర్ ద్వారా ప్రాథమికంగా రోగి సందేహాలు తొలగించవచ్చని చెప్పారు. సెంటర్ ఫర్ డిజిటల్ హెల్త్ కేర్ కేంద్రంగా ఏపీ తయారవుతోందని డాక్టర్ రిజ్వాన్ వెల్లడించారు. వైద్య విద్యార్థులు, నర్సుల లాంటి వారికి డిజిటల్ హెల్త్ కేర్‌లో శిక్షణ అందించాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ, రిస్క్ ఫ్యాక్టర్ ఎంత ఉందన్నది ప్రాథమికంగా గుర్తించాల్సి ఉంటుందని డాక్టర్ నిఖిల్ టాండన్ చెప్పారు. అన్ని వ్యాధులకు ఒకే రకమైన విధానాలను అనుసరించలేమని...ఈ మేరకు క్లినికల్ మేనేజ్మెంట్ అసెస్మెంట్ ద్వారా వేర్వేరు రకాలుగా వైద్యారోగ్య శాఖ చర్యలు చేపట్టాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేషన్ నుంచే హెల్త్ కేర్ సాధ్యం అవుతుందని డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఫిట్ నెస్, హైజీన్ లాంటివి వివరిస్తూ.. విద్యార్థి దశ నుంచే ఈ తరహా హెల్త్ ఎడ్యుకేషన్‌ను అమలు చేయాల్సి ఉంటుందని సూచించారు.

### ప్రభుత్వంతో కలిసి గేట్స్ ఫౌండేషన్ ముందుకు

రాష్ట్రంలో గ్లోబల్ స్థాయి ప్రమాణాలతో వైద్యారోగ్య నిపుణులు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి గేట్స్ ఫౌండేషన్ పనిచేస్తోందని.. ఆ సంస్థ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ అన్నారు. ప్రజారోగ్య పర్యవేక్షణ కోసం ఓ హెల్త్ సెక్రటేరియట్ ఏర్పాటు చేసుకుని పర్యవేక్షించేలా కార్యాచరణ రూపొందిస్తామని ఆమె స్పష్టం చేశారు. కాగా వైద్యారోగ్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చేందుకు అవసరమైన సూచనల్ని నిపుణుల బృందం చేసిందని ..వారి సిఫార్సులు హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధన కోసం ఉపకరిస్తాయని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. నిపుణుల సలహాలను మరింత లోతుగా చర్చించి వాటిని ఏపీలో అమలు చేస్తామన్నారు. సీఎం చంద్రబాబు తరచూ ప్రజారోగ్యం రంగాన్ని ఎలా పటిష్ట పరచాలన్న అంశాలపైనే ఆలోచన చేస్తారని మంత్రి వివరించారు. ఇకపై ఏడాదిలో రెండుసార్లు నిపుణుల బృందంతో భేటీ అవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. నిపుణులు ఇచ్చిన సలహాలను.. సూచనలను క్రోడీకరించి యాక్షన్ ప్లాన్ తయారు చేసే బాధ్యతను గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్‌కు ముఖ్యమంత్రి అప్పగించారు.




## దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం

- అమెరికా కాన్సుల్ జనరల్‌తో భేటీ సంతోషకరం
- ఎక్స్‌లో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. దీనిపై ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్‌ను కలవడం, ఆ దేశంతో మా దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే మార్గాలను చర్చించడం ఆనందంగా ఉంది. వాణిజ్యం, పెట్టుబడి, విద్య, ఆవిష్కరణలు, ప్రజల మధ్య సంబంధాలతో సహా పరస్పర ఆసక్తి ఉన్న రంగాల గురించి మేము మాట్లాడాము. బలమైన వ్యాపార పర్యావరణ వ్యవస్థ, శక్తివంతమైన తెలుగు డయాస్పోరాతో భారతదేశం-యుఎస్ సంబంధాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమైన పాత్ర పోషిస్తూనే ఉంది. మేము అమెరికా వ్యాపారాలకు, సంస్థలకు నమ్మకమైన.. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న భాగస్వామిగా ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.




# కోర్టులంటే జగన్‌కు లెక్కలేదు

- పీపీపీ విధానం ఓ సక్సెస్ మోడల్
- అందరినీ తప్పుదారి పట్టించేలా వైసీపీ వైఖరి
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): న్యాయస్థానాలంటే జగన్‌రెడ్డికి లెక్కలేదని సీఎం చంద్రబాబు ఆక్షేపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన సీఎం.. న్యాయస్థానాల పట్ల జగన్ వ్యవహార శైలిని తప్పుపట్టారు. జగన్ తన అక్రమాస్తుల కేసుల్లో కోర్టుకు గైర్హాజరవుతారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తున్నా అభ్యంతరం వ్యక్తం చేస్తారు. న్యాయస్థానాలంటే జగన్‌కు ఏ మాత్రం లెక్కలేదని విమర్శించారు. పరకామణి చోరీ కేసును సాధారణ కేసుగా చూడటాన్ని హైకోర్టు కూడా తప్పు పట్టిందని సీఎం గుర్తు చేశారు. భక్తులు కానుకలుగా సమర్పించిన సొమ్ము చోరీ కావటం సెంటిమెంట్‌తో ముడిపడిన అంశం అని.. పరకామణి లెక్కింపులో కూడా ఏఐ టెక్నాలజీ వాడాలని న్యాయస్థానాలు చెప్పటం శుభ పరిణామం అన్నారు.

వైద్య కళాశాలల పీపీపీ విధానం విషయంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను సైతం తప్పుదోవ పట్టించేందుకు వైసీపీ ఎంపీలు యత్నించారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీపీ విధానంపై తనను తప్పుదోవ పట్టించే యత్నం చేయవద్దని కేంద్ర ఆర్థిక మంత్రి గట్టిగా చెప్పటంతో వారు వెనుదిరిగారన్నారు. పీపీపీ అనేది ప్రపంచ వ్యాప్తంగా అమలవుతున్న సక్సెక్ మోడల్ అని.. అన్ని రంగాల్లోనూ ఇది అమలవుతోందన్నారు. దీని కారణంగా మెడికల్ సీట్లు పెరగటంతో పాటు పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. ఈ



విషయంలో ప్రజలతో పాటు అందరినీ తప్పుదారి పట్టించేలా వైసీపీ వ్యవహరిస్తోందన్నారు.


## జిల్లా పార్టీ కమిటీలపై చర్చ

జిల్లా పార్టీ కమిటీలపై త్రిసభ్య కమిటీలతో సీఎం చంద్రబాబు చర్చ నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవులపై అభ్యంతరాలను పునఃపరిశీలించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మహిళల్లో సమర్థ నాయకత్వాన్ని తీసుకురావాలి. రెండు రోజుల్లో జిల్లా అధ్యక్ష పదవుల ప్రకటన ఉంటుంది. నెలాఖరులోపు రాష్ట్ర కమిటీ ప్రకటిస్తాం. ప్రతి 3 నెలలకు ఒకసారి కమిటీల పనితీరును సమీక్షిస్తాను. పనిచేయని వారిని తొలగించేందుకు వెనుకాడను. నా నుంచి కార్యకర్త వరకు.. అందరూ పార్టీ క్యాలెండర్‌కు అనుగుణంగా పనిచేయాల్సిందే. జనవరి నుంచి పూర్తిస్థాయిలో పనిలోకి దిగాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# సుపరిపాలన, సుస్థిరాభివృద్ధి, సంక్షేమం ఎజెండా

- నేటి నుంచి రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్
- 18 నెలల పాలనపై సమీక్ష
- కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయనున్న సీఎం చంద్రబాబు
- 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు సర్వం సన్నద్ధం
- నూతన లక్ష్యాలు, కార్యాచరణపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశం
- శాంతి భద్రతలపై రెండో రోజున ఎస్పీలతో చర్చించనున్న సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించుకుని.. లక్ష్యాలకు అనుగుణంగా పని చేసేలా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనుంది. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో బుధవారం ఉదయం 10 గంటలకు 5వ కలెక్టర్ల



కాన్ఫరెన్స్ ప్రారంభం కానుంది. తొలి రోజు సీసీఎల్ఏ స్వాగతోపన్యాసంతో మొదలు కానున్న కలెక్టర్ల కాన్ఫరెన్సులో పరిపాలనకు సంబంధించిన కీలకాంశాలపై జిల్లాల కలెక్టర్లకు, ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేయనున్నారు. సుపరిపాలన–సుస్థిరాభివృద్ధి–సంక్షేమం అజెండాగా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనుంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, అభివృద్ధి లక్ష్యాలు వంటి వాటిపై తొలి రోజు సమావేశంలో కీలక చర్చ జరగనుంది. దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్లు ఆయా రంగాల్లో ఎలా పని చేయాలనే విషయమై సీఎం సూచనలు చేయనున్నారు. అలాగే వివిధ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమల్లో ప్రజల సంతృప్త స్థాయి ఏ మేరకు ఉందనే అంశం పైనా తొలిరోజు సమావేశంలో సీఎం సమీక్షించనున్నారు. అలాగే ఇ–ఆఫీస్, ఫైళ్ల పరిష్కారం, ప్రజా ఫిర్యాదులు, డేటా డ్రివెన్ గవర్నెన్స్ వంటి అంశాలపై ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఇక కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై ప్రభుత్వం పూర్తి స్థాయి ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో పథకాల అమలు ఏ విధంగా జరుగుతోంది... కేంద్ర నిధులను ఏ మేరకు వినియోగించారు... వీటికి సంబంధించిన యూసీలు ఆయా శాఖలు ఎంత వరకు జారీ చేశారనే అంశంపై సీఎం సమీక్షించనున్నారు. దీంతోపాటు పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలు...వాటిని అమలు చేసే అంశంపై జిల్లా కలెక్టర్లు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. సంక్షేమం ద్వారా సాధికారత – సూపర్ సిక్స్ అమలు వంటి అంశాలపై సమీక్షతో తొలి రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్ ముగియనుంది.

## సక్సెస్ స్టోరీస్... బెస్ట్ ప్రాక్టీసెస్...

వివిధ జిల్లాల్లో ఉత్తమ పద్ధతులు అవలంభించిన జిల్లాల కలెక్టర్లు రెండో రోజైన గురువారం ఉదయం ప్రజెంటేషన్లు ఇవ్వనున్నారు. అలాగే స్వర్ణ ఆంధ్ర ఏ 2047 2047 – పది సూత్రాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి వంటి అంశాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. దీంతో పాటు... రెండో రోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో కీలకమైన రెవెన్యూ, ఆదాయార్జన శాఖలపై కీలక చర్చ జరగనుంది. మధ్యాహ్నం నుంచి శాంతి భద్రతలపై సీఎం సమీక్షించనున్నారు. ఈ కాన్ఫరెన్సులో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోం కార్యదర్శి విశ్వజిత్ సహా వివిధ జిల్లాల ఎస్పీలు పాల్గొననున్నారు. చివరిగా ముఖ్యమంత్రి ఉపన్యాసంతో రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ ముగియనుంది.

# నేనున్నా.. ఆదుకుంటా!

- ఆపన్నులకు మంత్రి లోకేష్ భరోసా
- విశాఖలో 78వ రోజు ప్రజాదర్బార్
- ప్రజలను కలిసి అర్జీలు స్వీకరించిన మంత్రి లోకేష్
- సమస్యలు పరిష్కరిస్తామని హామీ

విశాఖపట్నం (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 78వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు.

విశాఖపట్నం కంచరపాలెంలోని ఓల్డ్ ఐటీఐలో ట్రైనింగ్ ఆఫీసర్‌గా పనిచేసి పదవీ విరమణ






పొందిన తనకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన అందజేసేలా చర్యలు తీసుకోవాలని లంకిరెడ్డి సతీశ్వరరెడ్డి.. మంత్రి లోకేష్ ను కలిసి కోరారు.

కోనసీమ జిల్లా ఐ పోలవరం మండలం గుత్తైనదీవిలో తన 20సెంట్ల భూమిని ఆక్రమించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, విచారించి తగిన న్యాయం చేయాలని గాలి దుర్గమ్మ విజ్ఞప్తి చేశారు.

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కృష్ణంపాలెం గ్రామ భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని బాధితులు విన్నవించారు. 2008లో వీసీఐసీ ఫేజ్–1లో భాగంగా పరిశ్రమల అభివృద్ధి కోసం ఏపీఐఐసీ భూసేకరణ చేసి ఏళ్లు గడుస్తున్నప్పటికీ పునరావాసం కల్పించలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ఫోర్జరీ డాక్యుమెంట్లతో విశాఖ ఏపీహెచ్‌బీ లే అవుట్‌లోని తమ 70వ నెంబర్ ఫ్లాట్‌ను ఆక్రమించారని, విచారించి న్యాయం చేయాలని ఎస్.వెంకట లావణ్య కోరారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.







చైతన్యరథం




# ప్రపంచానికే ఆదర్శంగా..!

- జీఎంఆర్- మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి
- ప్రస్తుతం రాష్ట్రంలో చూస్తున్నది ఓ చరిత్ర
- కొంతమంది విజన్‌లెస్ పీపుల్ విజనరీని ఎగతాళి చేస్తారు
- అయినా సాహసోపేత నిర్ణయాలతో ముందుకు
- 99 పైసలకే భూములు ఇవ్వడం వల్లనే ప్రతిష్టాత్మక సంస్థల రాక
- ఏపీ అభివృద్ధికి మిస్సైల్స్‌గా పనిచేస్తున్నాం
- మాకు జీపీఎస్‌లా సీనియర్ల మార్గదర్శకత్వం
- ప్రపంచ సివిల్ ఏవియేషన్ వర్క్‌ఫోర్స్‌లో 25 శాతం తెలుగువారు ఉండాలనేది లక్ష్యం
- జీఎంఆర్- మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్ ప్రారంభ వేడుకలో మంత్రి నారా లోకేష్
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో జీఎంఆర్ - మాన్సాస్ మధ్య ఎంవోయూ



విశాఖపట్నం (చైతన్యరథం): జీఎంఆర్-మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది.. ఈ రోజు ఏపీలో మీరు చూస్తున్నది ఓ చరిత్ర.. ప్రపంచ సివిల్ ఏవియేషన్ వర్క్‌ఫోర్స్‌లో 25 శాతం తెలుగువారు ఉండాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. మాన్సాస్ ట్రస్ట్ సహకారంతో భోగాపురం సమీపంలో భీమిలి మండలం అన్నవరం వద్ద 136.63 ఎకరాల్లో జీఎంఆర్ సంస్థ అభివృద్ధి చేయనున్న జీఎంఆర్- మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్‌కు మంగళవారం అంకురార్పణ జరిగింది. విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో మంత్రి నారా లోకేష్ సమక్షంలో జీఎంఆర్-మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టుకు సంబంధించిన అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రాజెక్ట్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ..బీహార్‌లో ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లినప్పుడు చాలా మంది కేంద్ర, రాష్ట్ర ముఖ్యమంత్రులు హాజరయ్యారన్నారు. అక్కడ ఓ ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లి పరిచయం చేసుకున్నాను. 18 నెలలుగా ఏపీలో ఏదో మ్యాజిక్ జరుగుతోందని, ఆ మ్యాజిక్ వెనుక సీక్రెట్ ఏంటని ఆయన అడిగారు. ఒకటి మిస్సైల్స్, రెండోది జీపీఎస్ అని నేను సమాధానం చెప్పారు. జీపీఎస్ అంటే వేదికపై ఉన్న అయ్యన్నపాత్రుడు, అశోక్ గజపతిరాజు లాంటి పెద్దలు. మిస్సైల్స్ కూడా వేదికపై ఉన్నారు. మా యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కె.రామ్మోహన్‌నాయుడు,ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, మేం మిస్సైల్స్‌గా పనిచేస్తున్నాం. ఎలాంటి మిస్సైల్స్ కన్నా దారి చూపించే జీపీఎస్ కూడా చాలా అవసరమని మంత్రి లోకేష్ అన్నారు.

## చరిత్ర సృష్టిస్తున్నాం

ఈ రోజు ఏపీలో మీరు చూస్తున్నది ఓ చరిత్ర. మేం చరిత్ర సృష్టిస్తున్నాం. ఏపీకి ఏదో చేయాలి అని ఇక్కడున్న పెద్దలందరూ అహర్నిశలు కృషిచేస్తున్నారు. విభజనతో మనం చాలా నష్టపోయాం. దక్షిణ భారత దేశంలో ఏపీ తలసరి ఆదాయం చాలా తక్కువగా ఉంది. దీనిని అధిమించాలని అహర్నిశలు కష్ట పడుతున్న వ్యక్తులు వీరు. ఈ యజ్ఞంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గెలుపు కోసం నేను ఎక్కువ కష్టపడుతున్నాను.ఎందుకంటే ఐటీ కంపెనీలు ఎక్కువగా భీమిలికే వస్తున్నాయని మంత్రి లోకేష్ తెలిపారు.

## ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ జీఎంఆర్

జీఎంఆర్ ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ. ఇక్కడే మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. ఆయన పదో తరగతి ఫెయిల్ అయ్యారు. తర్వాత పట్టుదలతో చదివి దేశానికే కాదు.. ప్రపంచానికే అతిపెద్ద పారిశ్రామికవేత్తగా ఎదిగారు. జీఎంఆర్ శంషాబాద్ విమానాశ్రయం నిర్మించాలని భావించినప్పుడు అప్పటి ఉమ్మడి రాష్ట్ర సీఎం చంద్రబాబుకి సందేహం ఉండేది. తర్వాత తన సామర్థ్యం నిరూపించుకున్నారు. చంద్రబాబుని ఒప్పంచి ప్రపంచంలో నెం.1 ఎయిర్ పోర్ట్ నిర్మిస్తామని చెప్పారు. అనుకున్నది సాధించారు. ఈ రోజు తెలంగాణ జీడీపీలో 12 శాతం జీఎంఆర్ ఎయిర్ పోర్ట్ అందిస్తోంది. ఎయిర్‌పోర్ట్ కు 5వేల ఎకరాలు అవసరమా అని ఆనాడు ఎగతాళి చేశారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఏ విధంగా అభివృద్ధి చెందిందో ఈ రోజు వెళ్లి చూడండి. బెంగళూరు, చెన్నైల్లో రెండో ఎయిర్ పోర్ట్ నిర్మించే పరిస్థితి ఉంది. చంద్రబాబు విజన్ వల్ల హైదరాబాద్‌కు ఆ అవసరం లేదు. వచ్చే వందేళ్లను దృష్టిలో పెట్టుకుని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మించారని మంత్రి లోకేష్ వివరించారు.

## గొప్ప వ్యక్తులు పూసపాటి వంశీయులు


విజన్ అనేది చాలా అవసరం. కొంతమంది విజన్‌లెస్ పీపుల్ విజనరీని ఎగతాళి చేస్తారు. ఈ ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకులు అశోక్ జగపతి రాజుని కలిసిన తర్వాత ప్రపంచ సివిల్ ఏవియేషన్ వర్క్‌ఫోర్స్‌లో 25 శాతం తెలుగువారు ఉండాలనేది తన లక్ష్యమని సీఎం చంద్రబాబు చెప్పారు. దేశంలో కనీసం 70శాతం వర్క్ ఫోర్స్ తెలుగువారు ఉండాలన్నారు. ముఖ్యమంత్రిగా తన సహకారం ఉంటుందని చెప్పారు. చంద్రబాబు తన విజన్‌తో ఒక వరల్డ్ క్లాస్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఏదో ఒక యూనివర్సిటీ ఏర్పాటుచేయడంకాదు..కామన్ ఇన్‌ఫ్రాస్టక్చర్, ఎకో సిస్టమ్ క్రియేట్‌చేయాలని మేమంతా భావించాం. బెస్ట్ ఇన్ క్లాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీని తీసుకువస్తేనే మన ప్రాంత రూపురేఖలు మారతాయని ఆనాడు మేం తీసుకున్న ఒక నిర్ణయం ఇది.

ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు గురించి ఆలోచిస్తున్న సమయంలో విశాఖ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ఒక మ్యాప్ తీసుకుని వచ్చారు. మాన్సాస్ ట్రస్ట్‌కు ఉన్న భూముల గురించి వివరించారు. వరల్డ్ క్లాస్ ఇన్‌స్టిట్యూట్‌ను తీసుకువస్తే ఉచితంగా భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన గొప్ప వ్యక్తి అదితి గజపతిరాజు. వేలాది ఎకరాలు ప్రజల కోసం అందించిన గొప్ప కుటుంబం వారిది. అయితే ఎంవోయూ ఫైల్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలి. నేను ఫాలో అప్ చేస్తున్నప్పుడు సీఎం సెక్రటరీ నాకు ఫోన్ చేసి ఉచితంగా భూమి ఇస్తున్నారని ఫైల్‌లో ఉందని, ఇది సాధ్యం కాదు అన్నారు. టోకెన్ అమౌంట్ కానీ, రూపాయి అయినా కట్టాల్సి వస్తుందేమో అన్నారు. ఈ విషయం గురించి ఎమ్మెల్యే అదితికి ఫోన్ చేసి చెప్పినప్పుడు రూపాయికి కూడా వారు ఒప్పుకోలేదు. గొప్ప మనసుతో వారు ఉచితంగా భూములు అందించారు. మా బ్లడ్ లోనే ఏవియేషన్ ఉందని, మాన్సాస్ పేరు పెడితే చాలని చెప్పారు. ఇందుకు సభాముఖంగా అశోక్ గజపతిరాజుకి, అదితికి మంత్రి లోకేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియశారు.

## ప్రపంచానికే ఆదర్శంగా..

ఈ ఎడ్యుసిటీ కేవలం దేశానికి, రాష్టానికే కాదు.. ప్రపంచానికే ఆదర్శంగా నిలవబోతోంది. ఐఎస్‌బీ సంస్థ గురించి ఏ విధంగా విన్నారో దానికంటే బెటర్‌గా ఉంటుంది. ఏవియేషన్ ఎడ్యుసిటీని ప్రపంచస్థాయి సంస్థగా తీర్చిదిద్దాలని మేం అహర్నిశలు కష్టపడుతున్నాం. ఏపీని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం.

- (మిగతా వివరాలు 7లో)





చైతన్యరథం








## మంత్రి లోకేష్‌కు విశాఖలో ఘనస్వాగతం

విశాఖపట్నం(చైతన్యరథం): ఢిల్లీ పర్యటన పూర్తిచేసుకుని విశాఖ చేరుకున్న విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌కు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రి లోకేష్‌కు సాదర స్వాగతం పలికారు.





# ప్రపంచానికే ఆదర్శంగా..!





(6వ పేజీ తరువాయి)

క్లసర్ విధానంలో ముందుకు వెళ్తాం. వివిధ జిల్లాల్లో 20కి పైగా క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం. ఈ క్లస్టర్లలో కేవలం కంపెనీలు తీసుకురావడమే కాకుండా.. మొత్తం ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తాం. ఏవియేషన్ రంగంలో ఒక ఇంజన్ తయారు చేయాలంటే సుమారు వెయ్యి కంపెనీలు వాళ్ల కాంపోనెంట్స్ అందిస్తారు. ఇది వర్టికల్ విధానం. హారిజాంటల్ క్లస్టర్ విధానంలో ఎడ్యుకేషన్ కీలకం. ఏవియేషన్ ఎడ్యుకేషన్ అనేది హారిజాంటల్ విధానమని మంత్రి లోకేష్ వివరించారు.

## ఎడ్యుకేషన్‌ను ఇండస్ట్రీని ఇంటిగ్రేడ్ చేస్తాం

ప్రపంచానికే మన టాలెంట్ అందజేయాల్సిన అవసరం ఉంది.ప్రతి క్లస్టర్‌లో సిస్టమాటిక్ అప్రోచ్‌తో ముందుకు వెళ్తున్నాం. ఎడ్యుకేషన్‌ను ఇండస్ట్రీని ఇంటిగ్రేడ్ చేస్తాం. యువకులను జాబ్ రెడీగా తయారుచేసి అందించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. క్లస్టర్ బేస్ అప్రోచ్ మోడల్ ఫాలో అయ్యే ఒకే ఒక దేశం చైనా. ఇప్పుడు క్లస్టర్ బేస్ అప్రోచ్ ను ఏపీ కూడా తీసుకుంటోంది. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే లక్ష్యం. ఇందు కోసం అహర్నిశలు కష్టపడుతున్నాం. అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చాం. ప్రజల సహకారం కూడా చాలా అవసరమని మంత్రి లోకేష్ కోరారు.

## అందుకే టీసీఎస్, కాగ్నిజెంట్ రాక

ఫార్చ్యూన్ 500 కంపెనీలకు 99 పైసలకే భూములు ఇస్తామంటే చాలామంది ఎగతాళి చేశారు. ఆ ఒక్క నిర్ణయంవల్ల టీసీఎస్, కాగ్నిజెంట్ వచ్చాయి. రాబోయే వంద రోజుల్లో మరో రెండు ఐటీ కంపెనీలు కూడా విశాఖకు రానున్నాయి. చాలా సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నాం. మంచి మనసుతో ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలు సహకరిస్తారు. ప్రకృతి సహకరిస్తుంది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఐఎస్‌బీ ఏర్పాటుచేసినప్పుడు చాలా మంది సాహసోపేత నిర్ణయం అన్నారు. అయినా అప్పట్లో సీఎం చంద్రబాబు వెనక్కి తిరిగి చూడలేదు. ఈ రోజు హైదరాబాద్ ఎలా అభివృద్ధి చెందిందో చూశాం. అలాంటి సాహసోపేత నిర్ణయాలు మేం కూడా తీసుకుంటున్నాం. కలిసికట్టుగా అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను నెం.1గా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి లోకేష్ అన్నారు.

## 12 నెలల్లో అభివృద్ధి చేస్తాం


ఢిల్లీలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని కలిసి స్టూడెంట్ మాక్ అసెంబ్లీ గురించి వివరించాను. బాలల రాజ్యాంగ పుస్తకం గురించి చెప్పాను. దేశవ్యాప్తంగా ఈ మోడల్‌ను ఇంప్లిమెంట్ చేస్తామని కేంద్ర మంత్రి చెప్పారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సహకారంతో ఇదంతా చేయగలిగామని చెప్పాను. మిస్పైల్, జీపీఎస్‌కు ఓ ఉదాహరణ చెబుతాను. శాసనసభలోనే స్టూడెంట్ మాక్ అసెంబ్లీ నిర్వహణకు నేను విజ్ఞప్తి చేశాను. రూల్స్ అంగీకరించవని అయ్యన్నపాత్రుడు చెప్పారు. అసెంబ్లీ ప్రాంగణంలోనే శాసనసభ సెట్టింగ్ వేసి నిర్వహించాలని చెప్పారు. కొంతమంది ప్రతిపక్ష నేతలకు మేము ఎక్కడ మాక్ అసెంబ్లీ నిర్వహించామో కూడా తెలియదు. మాపై ఆరోపణలు చేశారు. జీపీఎస్ గొప్పతనం ఏంటో అప్పుడు నాకు అర్థమైంది. యువ మిస్పైల్స్ రెడీగా ఉన్నాయి. అద్భుతమైన జీపీఎస్‌లు కూడా మాకు ఉన్నాయి. మాకు ఏదైనా గైడెన్స్ కావాలంటే సమయానుకూలంగా మార్గదర్శకం చేస్తారు. టీడీపీలో పనిచేయడం మాలాంటి వారికి అదృష్టం. ఓ వైపు సీనియర్ల గైడెన్స్, ప్రోత్సాహం మాకు దక్కుతోంది. మరోవైపు సీఎం మమ్మల్ని పరిగెత్తిస్తున్నారు. ఉత్తరాంధ్రకు సంబంధించి మరో సెక్టార్‌లో యూనివర్సిటీ తీసుకురావాలని భావిస్తున్నాం. ఇందుకు సంబంధించిన గైడెన్స్ కూడా అప్పుడే ఇచ్చారు. ఎడ్యుసిటీ ఏర్పాటులో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు సహకారం కూడా ఎనలేనిది. 12 నెలల్లో ఎడ్యుసిటీని అభివృద్ధి చేస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జీఎంఆర్ సంస్థల ఎయిర్ పోర్ట్స్ ఛైర్మన్ జీబీఎస్ రాజు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, తదితరులు పాల్గొన్నారు.




## జీవితాన్నే దేశానికి అంకితం చేసిన..

# గొప్పనేత వాజ్‌పేయి



- అటల్ అంటేనే నమ్మకం, అభివృద్ధి, సుపరిపాలన
- తెలుగుజాతి ఆయనకు రుణపడి ఉంటుంది
- నాకు స్ఫూర్తినిచ్చిన నాయకుడు వాజ్‌పేయి
- ఆర్థికంగా ఎదగడమే కాదు.. నైతిక విలువలూ ముఖ్యం
- మచిలీపట్నంలో అటల్ సందేశ్- మోదీ సుపరిపాలన యాత్రలో మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహం ఆవిష్కరణ



మచిలీపట్నం (చైతన్యరథం): జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప నేత అటల్ బిహారీ వాజ్‌పేయి.. అటల్ అంటేనే నమ్మకం, అభివృద్ధి, సుపరిపాలన అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఎన్డీయే ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అటల్ సందేశ్- మోదీ సుపరిపాలన బస్సు యాత్రలో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూ హౌసింగ్ బోర్డ్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. అనతంరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అటల్ సందేశ్- మోదీ సుపరిపాలన యాత్ర ధర్మవరంలో ప్రారంభమైంది. ఈ నెల 25న అమరావతిలో యాత్ర ముగుస్తుంది. అటల్ జీ గొప్పదనమే కాదు.. ఆయన సమాజానికి చేసిన సేవ, ఆయన నైతిక విలువలపై మాట్లాడుకోవాల్సిన అవసరం ఉంది. స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబులో ఎవరిని మీరు ఆదర్శంగా తీసుకుంటారని నన్ను చాలా మంది అడిగారు. అయితే ఒక మత్స్యకార గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఆనాటి సింగపూర్ ప్రధాని లీ క్వాన్ యూ, మొత్తం భారతదేశాన్ని కలిసికట్టుగా ముందుగా తీసుకెళ్లిన అటల్ బిహారీ వాజ్ పేయిని తాను ఆదర్శంగా తీసుకున్నానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### నమ్మకం, అభివృద్ధి, సుపరిపాలన

సమాజంలో నైతిక విలువలు పెంపొందించేందుకు మేము కృషి చేస్తున్నాం. అసలు సమాజంలో నైతిక విలువలు అంటే ఏంటో చూపించిన గొప్ప వ్యక్తి వాజ్ పేయి. ఆయన గురించి ఎవరిని అడిగినా గొప్పగా



చెబుతారు. ప్రత్యర్థులే లేని వ్యక్తి వాజ్ పేయి. చిన్నవయసు నుంచే ఆయన జీవితాన్ని కవిత్వానికి, దేశానికి అంకితం చేశారు. 18 ఏళ్ల వయసులోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. దేశం కోసం జైలుకు వెళ్లారు. అటల్ బిహారీ వాజ్ పేయి అంటేనే నమ్మకం, అభివృద్ధి, సుపరిపాలన. ఆయన మూడుసార్లు ప్రధాని అయ్యారు. మొదటిసారి కేవలం 13 రోజులే ప్రధానిగా ఉన్నారు. సాధారణంగా నాయకులు మెజార్టీ లేకపోయినా ఎట్టి పరిస్థితుల్లోనైనా మద్దతు కూడగట్టుకోవాలని కోరుకుంటారు. కానీ వాజ్ పేయి మాత్రం నైతిక విలువల కోసం నిలబడ్డారు. తర్వాత ఆయనకు తిరుగే లేకుండా పోయిందని మంత్రి లోకేష్ గుర్తు చేశారు.

### దేశ భద్రత, అభివృద్ధికి కృషి

వాజ్ పేయి హయాంలో పోఖ్రాన్‌లో అణు పరీక్ష నిర్వహించారు. దేశ భద్రత కోసమే అణు పరీక్ష అని చెప్పిన గొప్ప వ్యక్తి వాజ్ పేయి. కార్గిల్‌లో పాక్ దురాక్రమణను సమర్థంగా తిప్పికొట్టారు. ఆయనను మనం స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఓ వైపు దేశభద్రతకు ప్రాధాన్యత ఇస్తూనే, మరోవైపు అభివృద్ధిలోనూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లారు. స్వర్ణ చతుర్భుజి తీసుకువచ్చారు. అద్భుతమైన రోడ్లు వేశారు. చంద్రబాబు కోరితే టెలికాం మొత్తం డీ రెగ్యులరైజేషన్ చేశారు. అహర్నిశలు కష్టపడి సంస్కరణలు తీసుకువచ్చారు. నేడు దేశంలో అద్భుతమైన ఎయిర్ పోర్టులు చూస్తున్నామంటే కారణం అటల్ బిహారీ వాజ్ పేయి సంస్కరణలే అని మంత్రి లోకేష్ అన్నారు.

### తెలుగుజాతి రుణపడి ఉంటుంది

దేశాన్ని, హిందీని ఎల్లప్పుడూ ప్రేమించేవారు. ఐక్యరాజ్య సమితిలో హిందీలో మాట్లాడి స్టాండింగ్ ఓవేషన్ పొందిన గొప్ప వ్యక్తి వాజ్ పేయి. ఆయనను కలిసే అవకాశం నాకు దక్కలేదు. ఆయన గురించి చంద్రబాబు వద్ద తెలుసుకున్నాను. వారిద్దరి మధ్య ప్రేమ చూస్తే ఒక తండ్రికి, కుమారుడికి మధ్య ఉన్న ప్రేమ కనిపిస్తుంది. ఆనాడు ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు ఢిల్లీకి వెళితే.. కుమారుడు వస్తే తండ్రి ఎంత సంతోషపడతారో ఆ విధంగా వాజ్ పేయి ఆనందపడేవారు. 1998లోనే ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడింది. ఈ రోజు హైదరాబాద్ అభివృద్ధికి కారణం వాజ్ పేయి. ఐఎస్‌బీ సంస్థ కావాలని చంద్రబాబు కోరితే కలిసికట్టుగా తీసుకువచ్చారు. బీమా నియంత్రణ సంస్థను హైదరాబాద్‌లో ఏర్పాటుచేశారు. హైదరాబాద్‌లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్ నిర్వహణకు నిధులు కేటాయించిన వ్యక్తి వాజ్ పేయి. తెలుగుజాతి ఆయనకు రుణపడి ఉంటుంది. ఇండియా ఫస్ట్ అనేది వాజ్ పేయి ఆలోచన. దేశాన్ని బలోపేతం చేసేందుకు అహర్నిశలు కష్టపడ్డారు. ప్రధానిగా అనేక సంక్షోభాలు ఎదుర్కొన్నారు. ఏనాడూ అధైర్యపడలేదు. కలిసికట్టుగా ముందుకు వెళదామని చెప్పిన గొప్ప వ్యక్తి ఆయన అని మంత్రి లోకేష్ చెప్పారు.

### వాజ్ పేయి మార్గంలోనే ప్రధాని మోదీ..

వాజ్ పేయి మార్గంలోనే ప్రస్తుత ప్రధాని మోదీ వెళ్తున్నారు. మోదీకి కూడా యువకులంటే చాలా ఇష్టం. వారికి అండగా నిలుస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పొరుగుదేశానికి గట్టిగా బుద్ధి చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుంటే..

- (మిగతా వివరాలు 9లో)



## జీవితాన్నే దేశానికి అంకితం చేసిన..

# గొప్పనేత వాజ్‌పేయి





(8వ పేజీ తరువాయి)

ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ నడుస్తోంది. మోదీని మనం నమో అని కూడా పిలుస్తాం. నమో అంటే నాయుడు, మోదీ జోడీ నడుస్తోంది. గడిచిన 18 నెలల్లో ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయంటే, ఆర్థికంగా కేంద్ర ప్రభుత్వం అండగా నిలిచిందంటే 2024 ఎన్నికల్లో అందరం కలిసి సాధించుకున్న విజయమే కారణం. 175 స్థానాల్లో 164 స్థానాల్లో కూటమి గెలిచింది. ఒక పవిత్ర బాధ్యత మా భుజస్కందాలపై ఉంది. మేం అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతాం. రాష్ట్రాన్ని అభివృద్ధి దారిలో పెడతాం. రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### నైతిక విలువలూ చాలా ముఖ్యం

ఏ మార్గం అయితే వాజ్ పేయి మనకు చూపించారో ఆ మార్గంలో మనం నడవాలి. ప్రధాని మోదీ 2047 నాటికి దేశం అభివృద్ధి సాధించాలని చెబుతున్నారు. ఆర్థికంగా ఎదగడమే కాదు.. నైతిక విలువలు కూడా చాలా ముఖ్యం. ప్రభుత్వ పాఠశాలల్లో నైతిక విలువల గురించి బోధిస్తున్నాం. నైతిక విలువలు లేని సమాజం సమాజమే కాదు. అందుకే వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకుని నైతిక విలువలు పెంచుకోవాలి.

దేశాన్ని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలి. వాజ్ పేయి మొదటి విగ్రహం మంగళగిరిలోనే ఏర్పాటు చేస్తామని కోరాను. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత వాజ్ పేయి పెద్ద విగ్రహం మంగళగిరి నియోజకవర్గంలో ఏర్పాటుచేస్తాం. నాకు స్ఫూర్తిని ఇచ్చిన నాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయి. నేను పట్టుదల, కమిట్ మెంట్‌తో పనిచేస్తున్నానంటే కారణం వాజ్ పేయి. ఆయన మార్గంలోనే నడుస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, మంత్రి కొల్లు రవీంద్ర, శాసనమండలి బీజేపీ పక్షనేత సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, బోడె ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.









## సాధారణ కార్యకర్త బిడ్డ శాసనసభ్యుడి స్థాయికి...!

### ఆంధ్రప్రదేశ్ దశ-దిశ మార్చేసిన...

# సంస్కరణల సారథి చంద్రబాబు!



మద్దిపాటి వెంకటరాజు
గోపాలపురం ఎమ్మెల్యే



*(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)*

*ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెంలో యోహాను అనే సామాన్య తెలుగుదేశం కార్యకర్త కుటుంబంలో జన్మించిన మద్దిపాటి వెంకటరాజు... ఇంతింతై వటుడింతై అన్నట్లుగా ఒక్కోమెట్టు ఎదుగుతూ గోపాలపురం ఎమ్మెల్యేస్థాయికి చేరుకున్నారు. ఆరుగల్లు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్, రాజమండ్రిలో బిఎస్సీ కంప్యూటర్స్, రాజాంలో ఎంఎస్సీ ఇన్ఫర్మేటిక్ సిస్టమ్స్ విద్యను అభ్యసించారు. అనంతరం అమెరికా, సింగపూర్ లలో ఐటి ఇంజనీర్ గా పనిచేసిన వెంకటరాజు... తెలుగుదేశం పార్టీపై అభిమానంతో ఉద్యోగానికి రాజీనామా చేశారు. 2016 నుంచి 2019వరకు ఉత్తరాంధ్ర నుంచి ఉమ్మడి కృష్ణాజిల్లా వరకు పార్టీ ట్రైనింగ్ సెంటర్ల కోఆర్డినేటర్ గా కార్యకర్తల శిక్షణా శిబిరాలను పర్యవేక్షించారు. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలయ్యాక టిడిపి కేంద్ర కార్యాలయ ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ గా నియమితులై, 2022వరకు సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి కృషిచేశారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశీస్సులతో గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసి 26,784 ఓట్ల మెజారిటీతో అప్పటి హెూంమంత్రి తానేటి వనితపై ఘన విజయం సాధించి సంచలనం సృష్టించారు. తెలుగుదేశం పార్టీలో సాధారణ కార్యకర్త నుంచి ఎమ్మెల్యే స్థాయికి చేరుకున్న వెంకటరాజు అంతరంగం ఆయన మాటల్లోనే...!*

## ఐటి ఉద్యోగం వదిలి రాజకీయాల్లోకి!

*మా కుటుంబం మొదటి నుంచి కరుడుగట్టిన తెలుగుదేశం కుటుంబం. మా నాన్న చిన్నప్పటి నుంచే నాకు ఎన్టీఆర్ పేదప్రజల సంక్షేమానికి అమలుచేసిన పథకాలు, పార్టీ సిద్ధాంతాలు, భావజాలం గురించి చెప్పేవారు. సామాన్య దళిత కుటుంబం నుంచి వచ్చిన నన్ను చంద్రబాబు నాయుడు గారు తీసుకొచ్చిన ఐటీ విప్లవం బాగా ఆకర్షించింది. 2019లో పార్టీ ఓటమిపాలై కష్టకాలంలో ఉన్నపుడు పసుపుజెండాపై అభిమానంతో పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రోగ్రామ్ కమిటి చైర్మన్ గా నియమితుడనై పార్టీ బలోపేతానికి కృషిచేశాను. చంద్రబాబు నాయుడు గారు తీసుకొచ్చిన సంస్కరణలతో నిజమైన సామాజిక విప్లవం సిద్ధించింది. నాలాంటి వారు ఎందరో విదేశాల్లో ఐటి ఉద్యోగాలు చేస్తూ వారు కుటుంబ ఆర్థిక స్థితిగతులను మార్చారంటే అది నూటికి నూరుశాతం చంద్రబాబు గారి చలవే. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడటంతోపాటు వారికి రక్షణ కవచంలా నిలుస్తోంది.*



## ఐటి విప్లవంతో మారిన ఎపి రూపురేఖలు

ఆంధ్రప్రదేశ్ లో అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించాకే సామాజిక విప్లవం వచ్చింది. ఎటువంటి రాజకీయ వారసత్వంగానీ, ఆర్థికదన్నుగానీ లేని నాలాంటి ఎంతోమంది దళిత, బడుగు, బలహీన వర్గాల వారికి దివంగత ఎన్టీఆర్ రాజకీయ అవకాశాలు కల్పించారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమానికి రెండు రూపాయల కిలో బియ్యం, పక్కా గృహ నిర్మాణం, జనతావస్త్రాల లాంటి, వృద్ధాప్య పెన్షన్ వంటి ఎన్నో పథకాలను ఆనాడు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుచేశారు. అన్నగారి సంక్షేమాన్ని కొనసాగిస్తూ చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన తొలినాళ్లలో తీసుకువచ్చిన సంస్కరణలు రాష్ట్ర రూపురేఖలు మార్చేశాయి. విద్యుత్, సాగునీరు, వ్యవసాయం, విద్య, పారిశ్రామిక రంగంలో తెచ్చిన సంస్కరణలు బడుగు, బలహీనవర్గాల జీవన స్థితిగతుల్లో అనూహ్యమైన మార్పులు వచ్చాయి. నదుల అనుసంధానంతో జీవ నదులను కలిపి లక్షలాది ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం చేశారు. అన్నింటికంటే ముఖ్యంగా ఐటి



### లీడర్ వాయిస్

విప్లవం ద్వారా ఆంధ్రప్రదేశ్ దశ, దిశను మార్చేశారు. ఫలితంగా ఉమ్మడిరాష్ట్రంలో ప్రజల తలసరి ఆదాయం పెరిగింది. ఈరోజు మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందడానికి చంద్రబాబు గారి బ్రాండ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలే ప్రధాన కారణం.

## జగన్ పాలనలో దళితులకు రక్షణ కరువు!

*జగన్ అయిదేళ్ల విధ్వంసపాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిపోయింది. జె-ట్యాక్స్ దెబ్బకు పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు పారిపోయాయి. ఆనాడు రాష్ట్రంలో ఏ ఒక్కవర్గమూ ప్రశాంతంగా జీవించలేని పరిస్థితులు కల్పించారు. ముఖ్యంగా దళితుల విషయంలో అత్యంత కర్కశంగా, అమానవీయంగా వ్యవహరించారు. దళితులకు రక్షణ కరువైంది. కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్‌ను వేధించి, వెంటాడి, చివరకు పిచ్చివాడి ముద్రవేసి చంపేశారు. కాకినాడలో ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేశారు. దళితులు రోడ్డుపై తిరగలేని భయానక వాతావరణం సృష్టించారు. ఆడబిడ్డల ప్రాణాలకు రక్షణ కరువైంది. జగన్మోహన్ రెడ్డి సొంత నియోజక వర్గంలో నాగమ్మ అనే మహిళను అత్యాచారం చేసి కిరాతంగా చంపేశారు.జగన్ ఇంటికి కూత వేటు దూరంలో మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ చేస్తే పట్టించుకునే నాథుడు లేడు. చంద్రబాబుగారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నారు. దళితులు, బడుగు, బలహీనవర్గాలు ధైర్యంగా వచ్చి తమ సమస్యలు చెప్పుకోగలుగుతున్నారు. దళితుల ఆత్మగౌరవం పెరిగింది.*

## 18నెలల్లో గణనీయమైన అభివృద్ధి

*ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్ అవిశ్రాంత కృషితో స్వల్పసమయంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గత వైభవం చేకూరింది.కేవలం 18నెలల వ్యవధిలో దాదాపు రూ.24లక్షల కోట్ల పెట్టుబడులు తేవడం ఆషామాషీ కాదు. అభివృద్ధి చెందిన గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటక వంటి రాష్ట్రాలను కాదని గూగుల్ వంటి గ్లోబల్ కంపెనీలు ఎపిలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడానికి చంద్రబాబు నాయుడిపై నమ్మకమే కారణం. యువనేత లోకేష్ కృషితో విశాఖపట్నం డాటా సిటీగా, ఐటి హబ్‌గా మారుతోంది. టిసిఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఐటి కంపెనీలు ఎపికి వస్తున్నాయి. అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు లోకేష్ అహరహం శ్రమిస్తున్నారు.ఆయన చొరవతో విశాఖపట్నం గ్లోబల్ సిటీగా అభివృద్ధి సాధిస్తోంది. మరోవైపు ప్రజారాజధాని అమరావతి పనులుసుమారు రూ.65వేల కోట్ల వ్యయంతో శరవేగంగా సాగుతున్నాయి. గత పాలకులు చేసిన విధ్వంసం కారణంగా ఆర్థిక ఇబ్బందులున్నా చంద్రబాబుగారు అభివృద్ధి, సంక్షేమాలను జోడెద్ల బండిలా బ్యాలెన్స్ చేస్తూ ముందుకు నడిపిస్తున్నారు. కేవలం 18నెలల్లో ఇంతకంటే ఎవరైనా ఏం చేయగలరు?*

## గోపాలపురంలో 200 కోట్లతో అభివృద్ధి పనులు

*కూటమి ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టాక నియోజకవర్గంలో రూ.200కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టాం. నియోజకవర్గ పరిధిలో గత 40 సంవత్సరాలుగా వేధిస్తున్న అంతర్గత రోడ్ల సమస్యపై ప్రత్యేకంగా దృష్టిసారించి, అభివృద్ధి చేస్తున్నాం. గోపాలపురం పరిధిలో సుమారు 60కి.మీ.ల జాతీయ రహదారి ఉంది. తరచూ రోడ్డుప్రమాదాలతో ఇప్పటివరకు 72మంది చనిపోయారు. ఈసమస్య పరిష్కారానికి పుల్లెలపాడు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాం. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు మా నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ జోన్ ఏర్పాటు కోసం ప్రయత్నిస్తున్నా. సిఎంఆర్ ఎఫ్ ద్వారా 800మందికి రూ.7.5కోట్ల ఆర్థిక సాయం అందించాం. గోపాలపురం వ్యవసాయ ఆధారిత నియోజకవర్గం.ఎక్కువగా మహిళలు,కార్మికులు,వ్యవసాయ కూలీలుఉంటారు. కూటమి ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి వారి ఆదాయాన్ని పెంచేందుకు కృషిచేస్తున్నాం. రైతులు పండించిన ధాన్యాన్ని పౌర సరఫరాలశాఖ ద్వారా కొనుగోలుచేసి సకాలంలో డబ్బు అందిస్తున్నాం. సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఇస్తున్నాం. పంచసూత్ర కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. పెంచే వాణిజ్య పంటలపై రైతులను చైతన్యపరుస్తున్నాం. నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్స్ అభివృద్ధి చేస్తున్నాం. తల్లికి వందనం, సామాజిక పింఛన్లు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చర్యలు చేపట్టాం. చంద్రబాబు గారి ఆశీస్సులతో నియోజవర్గ సమగ్రాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నాను.*



# ఖాకీ సమాజానికి రక్షణ కవచం

- కానిస్టేబుల్ పోలీస్ వ్యవస్థకు మూల స్థంభం
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మీరొక చోదక శక్తి
- గత ప్రభుత్వంలో విలువైన కాలం కోల్పోయారు
- చిక్కులు తొలగించి నియామకాలు చేపట్టాం
- పోలీసులను బెదిరించే వారిని ఉపేక్షించం
- ప్రజలకు రక్షణ కల్పించండి..అండగా ఉంటాం
- నియామక పత్రాల ప్రదానంలో పవన్‌కళ్యాణ్



మంగళగిరి(చైతన్యరథం): కానిస్టేబుల్ ఉద్యోగం పోలీస్ వ్యవస్థకు మూల స్థంభం.. మీరు లేకపోతే పోలీస్ వ్యవస్థకు జీవం లేదు.. మీ ఒంటిపై ఉన్న ఖాకీ డ్రస్సు కనబడితే ప్రజలకు ఎక్కడ లేని ధైర్యం వస్తుంది. ఖాకీ సమాజానికి రక్షణ కవచం వంటిది. అలాంటి ఖాకీ గౌరవాన్ని తగ్గించుకోవద్దు అని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సూచించారు. శాంతిభద్రతలను పరిరక్షించే మీరు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తులన్నారు. నియామక పత్రాలు స్వీకరించిన కానిస్టేబుళ్లంతా శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యతలు స్వీకరించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిం చారు. మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు, హెూంమంత్రి వంగల పూడి అనితతో కలిసి కానిస్టేబుళ్లుగా శిక్షణకు ఎంపికైన 5,757 మందికి నియామక పత్రాల ప్రదానం కార్యక్రమానికి హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, నేను అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజునే పాలనలో సుస్థిరత కోసం, యువత భవిష్యత్తు కోసం నిలబడతామని మాటిచ్చాం. మేము అధికారం లోకి వచ్చేనాటికి అవినీతి వ్యవస్థీకృతమై ఉంది. వ్యవస్థీకృతమైన అవినీతిని పారదోలేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాం. అందులో భాగంగా ఈ రోజున ఆరు వేల మందికి ఒకేసారి నియామక పత్రాలు అందిస్తున్నాం. గత పాలకులు 2022లోనే కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేస్తా మంటూ ఆర్భాటంగా నోటిఫికేషన్ ఇచ్చారు.

కేసుల రూపంలో న్యాయపరమైన చిక్కులు ఎదురైతే పట్టించుకోకుండా వదిలేశారు. మీరు కోల్పోయిన మూడేళ్ల కాలం ఎంతో విలువైనది. ముఖ్యమంత్రి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మీకు అండగా మేమున్నామన్న భరోసా ఇస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కానిస్టేబుల్ నియామకాల ప్రక్రియ తక్షణం పూర్తి చేయాలని సంకల్పించింది. ఒక దృఢ సంకల్పంతో న్యాయపరమైన చిక్కులు తొలగించే ప్రక్రియను ప్రారంభించింది. ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. మొత్తం 6,100 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే... 6,014 మంది ఎంపిక కాగా, 5,757 మంది ఫిట్నెస్ పరీక్ష దాటి శిక్షణకు అర్హత సాధించారు. అందులో 1,062 మంది మహిళలు కూడా ఉండడం ఆనందంగా ఉందన్నారు. క్లిష్ట పరిస్థితులకు ఎదురునిలిచి ఇక్కడి వరకు వచ్చిన మీ అందరినీ ప్రత్యేకంగా సత్కరించాలి. ఒక్కొక్కరిలో నాకు ఒక్కో ఝాన్సీ రాణి కనిపించారు. ఈ మొత్తం ప్రక్రియ పూర్తి చేయడానికి హెూంశాఖ మంత్రి, సోదరి వంగలపూడి అనిత కృషి, పట్టుదల అభినందనీయం. మీ సాంకేతిక నైపుణ్యం సైబర్ నేరాలను అరికట్టడానికి ఉపయో గపడాలి. ఈ నెల 22 నుంచి సుమారు 9 నెలల పాటు మీకు నేరాల నియంత్రణ, అంతర్గత భద్రత, సైబర్ సెక్యూరిటీస్, స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారు. రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో తీవ్రవాద సానుభూతిపరుల జాడలు బయట పడుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో క్రికెట్ బెట్టింగులు, గంజాయి, డ్రగ్స్ వాడకం గ్రామ స్థాయికి చేరిపోయాయి. సైబర్ మోసాలు మితిమీరిపోయాయి. ఈ మోసాలకు అమాయకులు బలవుతూ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు. ఇలాంటి సంఘటిత నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని సూచించారు. ఉన్నతా ధికారులను కూడా బెదిరించే స్థాయికి వెళ్లారు. ఇలాంటి వ్యవస్థల్లో మార్పు తెచ్చేందుకు మేము బలంగా నిలబడతాం. అందుకు మీ నుంచి సంపూర్ణ మద్దతు కోరుకుంటున్నాం. ఏ రాజకీయ నాయకుడు కూడా పోలీస్ అధికారులను బెదిరించినా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు. మీరు ప్రజలకు అండగా ఉండండి. మీకు మేము అండగా ఉంటామని పేర్కొన్నా రు. శాంతి భద్రతల పరిరక్షణలో తరతమ భేదాలు చూడమని తెలిపారు.

## సీఎం ఆదేశించారు..పవన్ పూర్తిచేశారు

- రోడ్డు కోసం కానిస్టేబుల్ అభ్యర్థి విన్నపం
- నిమిషాల్లోనే పరిపాలనా అనుమతులు
- నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు



మంగళగిరి(చైతన్యరథం): కానిస్టేబుల్ నియామక పత్రాల ప్రదానం కార్యక్రమం వేదికగా ఓ కానిస్టేబుల్ అభ్యర్థి చేసిన విన్నపం మేరకు నిమిషాల వ్యవధిలో రోడ్డు మంజూరు చేశారు. కానిస్టే బుల్‌గా నియమితుడైన గిరిజన యువకుడు లాకే బాబూరావు వేదికపై తన సక్సెస్ స్టోరీ వివరించే క్రమంలో తన గ్రామానికి రోడ్డు వేయించమని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ఆయన కోరిక మేరకు గ్రామానికి రోడ్డు వేసే బాధ్యతను వేదికపై ఉన్న పవన్‌కళ్యాణ్‌కు అప్పగించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం దేవరపల్లి పంచాయతీ పరిధిలోని తెనుముల బండ గ్రామానికి చెందిన బాబూరావు చెప్పిన వివరాల మేరకు పవన్‌కళ్యాణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తక్షణం రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలు రూపొందించి అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఆఘమేఘాలపై కదిలిన యంత్రాంగం తెనుములబండ నుంచి ఎలుగురాతిబండ వరకు 2 కిలోమీటర్ల మేర రూ.2 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేసి పవన్‌కళ్యాణ్‌కు తెలిపారు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్ పరిపాలనా అనుమతులు ఇచ్చారు. వేదిక మీద రోడ్డు గురించి విజ్ఞప్తులు చేయగా సభ ముగిసేలోగా రోడ్డు మంజూరు చేయించిన సీఎం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కు అభినందనలు తెలిపారు.

## పీజీ మెడికల్‌లో అదనంగా 36 సీట్లు

- మంత్రి సత్యకుమార్ విజ్ఞప్తితో కేటాయింపు
- 5 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రవేశాలు



అమరావతి(చైతన్యరథం): వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకు మార్ యాదవ్ చొరవతో కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యలో అదనంగా 36 సీట్లను జాతీయ వైద్య కమిషన్ మంజూరు చేసింది. తొలివిడతలో ఇంతకుముందే 60 సీట్లను ఎన్ఎంసీ మంజూరు చేసింది. మరికొన్ని సీట్ల మంజూరు కోసం కూటమి ప్రభుత్వం అవసరమైన నియామకాలు చేపట్టడమే కాకుండా మౌలిక సదుపాయాలను సదరు కళాశాలల్లో కల్పించింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారుల సూచనల మేరకు ఏలూరు, రాజమహేంద్రవరం, నంద్యాల, విజయనగరం, మచిలీ పట్నం కళాశాలల ప్రిన్సిపాళ్లు ఎన్ఎంసీకి దరఖాస్తు చేశారు. ఇదే సమయంలో మంత్రి సత్యకుమార్ తనకు ఉన్న విస్తృత పరిచయాల మేరకు అదనపు సీట్ల మంజూరుపై చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు ఏలూరు వైద్య కళాశాలకు-12, రాజమహేంద్రవరం-4, మచిలీపట్నం-8, నంద్యాల-4, విజయనగరం కళాశాలకు 8 చొప్పున సీట్లను పీజీ వైద్య విద్యలో ఎన్ఎంసీ కేటాయించినట్లు మంగళవారం డీఎంఈ డాక్టర్ రఘునందన్ ఓ ప్రకటనలో తెలిపారు. తొలివిడతలో వచ్చిన 60కు 36 కలిపితే మొత్తం 96 సీట్లు వచ్చినట్లు లెక్క.

## 22న విజయవాడలో క్రిస్మస్ హై టీ

- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- ఏర్పాట్లపై న్యాయ శాఖ మంత్రి ఫరూక్ సమీక్ష



అమరావతి(చైతన్యరథం): విజయవాడలో ఈనెల 22న క్రిస్మస్ హై టీ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ వెల్లడించారు. మంగళవారం తాడేపల్లిలో మంత్రి క్యాంపు కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఉన్నతా ధికారులతో హైటీ ఏర్పాట్లపై మంత్రి సమీక్షించారు. క్రిస్మస్ పర్వ దినాన్ని పురస్కరించు కుని ముందస్తు వేడుకల్లో భాగంగా హైటీ కార్యక్రమాన్ని విజయవాడ ఏ-ప్లస్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతా రని, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జాగ్రత్తగా ఏర్పాటు చేయా లని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ ఏ.శేఖర్, మైనార్టీ కార్పొరేషన్ ఎండీ యాకుబ్‌బాషా, వక్ఫ్‌బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, మైనారిటీ కమిషన్ కార్యదర్శి నిజాముద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీలో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత

- శిక్షణా తరగతుల్లో మంత్రి సవిత

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నుముక అని, క్యాడర్‌కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే పార్టీ టీడీపీ అని రాష్ట్ర బీసీ సంక్షేమం, టెక్స్‌టైల్స్, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మండల స్థాయి క్యాడర్ శిక్షణా తరగతులలో (4వ గ్రూప్) మంగళవారం శిక్షణ ఇచ్చేందుకు విచ్చేసిన మంత్రికి మండలిలో ప్రభుత్వ విప్, టీడీపీ మానవ వనరుల విభాగం చైర్మెన్ డా. వేపాడ చిరంజీవిరావు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతుల్లో పలు అంశాలపై క్యాడర్‌కు శిక్షణ ఇవ్వడంతో పాటు వారితో వివిధ అంశాలపై మంత్రి సవిత మాట్లాడారు. కష్టించి పని చేసే కార్యకర్తలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎల్లప్పుడూ గుర్తిస్తారని ఆమె చెప్పారు. కాగా తరగతుల్లో శిక్షణ అందించిన మంత్రి సవిత, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబులు, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, టీడీపీ అధికార ప్రతినిధి మోకా ఆనంద్ సాగర్ , కేంద్ర కార్యాలయ ప్రతినిధి చంద్రశేఖర్‌లకు ప్రభుత్వ విప్ చిరంజీవిరావు జ్ఞాపికలు అందజేశారు.



# ఆక్వాకల్చర్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## రైతుల ఆదాయం పెంపే ప్రభుత్వ లక్ష్యం: వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఆక్వా రంగం కీలకమైన ఆధారంగా మారిందని, ఆక్వాకల్చర్ అభివృద్ధికి కూట మి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం కృష్ణా జిల్లా పెనమలూరు మత్స్యశాఖ కార్యాలయంలో రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి అధికార సంస్థ పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన టారిఫ్‌ల వల్ల ఏర్పడుతున్న ఇబ్బందు లు ఆక్వా రైతులపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, వాటిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వ యం చేసుకుంటూ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రొయ్యలకు ఉన్న నాణ్యత, విశ్వసనీ యతపై విస్తృత ప్రచారం అవసరమని, కొత్త మార్కెట్ల అన్వేషణ, ఎగుమతుల పెంపు, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొ న్నారు. నాణ్యతపై ప్రతి రైతు దృష్టి పెట్టాలని, అప్పుడే మంచి ధర లభిస్తుందన్నారు. దేశ మత్స్యరంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 29శాతం ఉందని తెలిపారు. చేపలు, రొయ్యల చెరువులకు సర్వే నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలని సీఎం సూచించారని, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా



48శాతం చెరువుల రిజిస్ట్రేషన్ పూర్తయిందన్నారు. గతంలో రైతులు చెరువుల రిజిస్ట్రేషన్ విషయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించామని, చెరువులకు జియో ట్యాగింగ్ కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఆక్వారంగ సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు ఆక్వా రైతులకు రూ.800 కోట్ల విద్యుత్ రాయితీ అందించామని, దీన్ని రూ.1,200 కోట్లకు పెంచుతున్నామని, రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకే విద్యుత్ రాయితీ వర్తిస్తుందని స్పష్టం చేశారు.

### బీసీల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడలో రాష్ట్ర కళింగ వైశ్య డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు సహా డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. వైసీపీ ప్రభుత్వం కేవలం గొప్పలు చెప్పుకునేందుకు 54 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సీఎం చంద్రబాబు జనాభా దామాషా ప్రకారం ప్రతి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి వారికి మేలు జరిగేలా చూస్తున్నారని తెలి పారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే బీసీలకు ఎక్కువగా ఉద్యోగాలు, మెడికల్ సీట్లు లభించాయని గుర్తు చేశారు. వైశ్యులను ఓబీసీలో చేర్చే అంశంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని, ఈ విషయమై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రధానితో కూడా చర్చించారని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లలో మరో మైలురాయి

- ఇప్పటివరకు 25.04 లక్షల టన్నుల సేకరణ
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్



విజయవాడ(చైతన్యరథం): ఖరీఫ్ 2025-26 సీజన్‌లో మును పెన్నడూ లేని విధంగా రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా 16 డిసెంబరు 16 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 3,96,854 మంది రైతుల నుంచి రూ.5,938.20 కోట్ల విలువ గల 25.04 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించటం జరిగిందని, ఇది రాష్ట్ర చరిత్రలోనే మైలురాయి అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 3,79,538 మంది రైతులకు రూ.5,682.77 కోట్ల రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరి గిందని వివరించారు. మిగిలిన రూ.255.43 కోట్లు తర్వాత బ్యాంకు బ్యాచ్ ప్రాసెస్‌లో రైతుల ఖాతాల్లో జమ చేయబడతాయని తెలిపారు. రైతులకు మద్దతు ధర అందించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు.

ఇందులో భాగంగా గోనె సంచులు, రవాణా వాహనా లు, టార్పాలిన్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచామని పేర్కొన్నా రు. రైతులు తమ ధాన్యం విక్రయంలో ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే విజయవాడలోని ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెం:1967ను సంప్రదించవచ్చని సూచిం చారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల మేరకు 24 గంటల లోపు మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3,500 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఈ సౌకర్యాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. దళారులను ఆశ్రయించి మద్దతు ధరకన్నా తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభు త్వం ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారానే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# 22ఏ భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక

- గత ప్రభుత్వం రాజకీయ కక్షలతో సంక్లిష్టం
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్
- ఏలూరులో ప్రజల నుంచి వినతుల స్వీకరణ

ఏలూరు(చైతన్యరథం): రాష్ట్రంలోనే మొదటిసారిగా ఏలూరు జిల్లాలో 22ఏ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక పరిష్కార కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఏలూరు జిల్లా మార్గదర్శకం అవుతుందని పౌర సరఫరాల మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం 'మెగా 22ఏ భూ సమస్యల పరిష్కార వేదిక' కార్య క్రమంలో పాల్గొని ప్రజలు, రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిం చి వాటి పరిష్కారానికి అక్కడికక్కడే చర్యలు తీసుకున్నారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జేసి అభిషేక్ గౌడ్, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన రాజకీయ కక్షల కారణంగా రాష్ట్రంలో 22ఏ భూ సమస్యలు అతి పెద్ద సమస్యగా మారాయని, ప్రైవేట్ భూములను కూడా ఉద్దేశపూర్వ కంగా ఆ జాబితాలో చేర్చారని, గత ప్రభుత్వ నేతలకు అనుకూ లంగా లేని వారి భూములను 22ఏ, చుక్కల భూములు వంటి వివాదాస్పద భూముల జాబితాలో చేర్చారన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ గుర్తించి రెవెన్యూ శాఖ ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. 22ఏ కింద నమోదైన భూములలో జిరాయితీ భూములు ఉండడంతో సదరు భూ యజమానులు తమ భూములు అమ్ముకునేందుకు గత కొన్ని సంవత్సరాల నుంచి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటికి శాశ్వత పరిష్కారం



అందించేలా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అన్ని జిల్లాలోనూ 22ఏ కింద పొరపాటుగా నమో దైన భూములను సదరు జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రులను ఆదేశించినట్లు చెప్పారు. జిల్లాలోని 27 మండలాలకు చెందిన రైతులు, ప్రజలు 22ఏ జాబితాలో పొరపా టుగా నమోదైన భూముల వివరాలను సదరు యజమానులు నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కార్యక్ర మాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో అంది న ప్రతి అర్జీని పరిశీలించి 90 శాతం వరకు ఇదేరోజు పరిష్క రించడం జరుగుతుందన్నారు. దేవాదాయ భూములు, వంటి సమస్యలు ఉన్న భూములను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో 1 లేదా 2 వారాలలో తప్పనిసరిగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నా రు. 22ఏ భూ సమస్యల పరిష్కార విషయంలో ఏలూరు జిల్లా రాష్ట్రంలో రోల్ మోడల్‌గా నిలుస్తుందని చెప్పారు.

# దేశ రాజకీయాల్లో అజాత శత్రువు వాజపేయి

- స్వర్ణ చతుర్భుజితో దేశ రూపురేఖలే మార్చారు
- ఆయన అడుగుజాడల్లోనే ప్రధాని మోదీ
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- బాపట్లలో కాంస్య విగ్రహ ఆవిష్కరణ
- పాల్గొన్న మంత్రి కొలుసు, బీజేపీ నేత మాధవ్

బాపట్ల (చైతన్యరథం): దేశ రాజకీయాల్లో మాజీ ప్రధాని అట ల్ బిహారీ వాజపేయి అజాత శత్రువు గుర్తింపు పొందారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కీర్తించారు. అటల్ సందేశ్ - మోదీ సుపరిపాలన యాత్ర మంగళవారం బాపట్ల చేరుకున్న సందర్భంగా మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథితో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో కలిసి వాజపేయి కాంస్య విగ్రహాన్ని బాపట్లలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ దేశంలో జాతీయ, గ్రామ రహదారుల అభివృద్ధి వంటి మౌలిక వసతులు ఏర్పాటు ద్వారానే దేశ సత్వర సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమని నమ్మి స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టును ప్రారంభించారని వెల్లడించారు. కాశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు రహదారులను నిర్మించిన మాజీ ప్రధాని వాజపేయి.. స్వాతంత్ర్యం తరువాత నవ, యువ భారత్ నిర్మాణంలో కీలక భూమిక పోషించారని స్పష్టం చేశారు.




8 లక్షల కిలోమీటర్ల గ్రామీణ రోడ్లతో పాటు, 5 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులను దశాబ్దాల క్రితమే నిర్మించారని తెలిపారు. 23 రాజకీయ పార్టీలను ఒక తాటిపైకి తేవడమే కాకుండా.. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాంను దేశ రాష్ట్రపతిని చేసిన ఘనత కూడా వాజపేయిదే అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ కూడా వందేభారత్ ద్వారా రైల్వేల అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. వాజపేయ్ కాంస్య విగ్రహం ఆవిష్కరణలో పాల్గొనడం తన జీవితంలో మరపురాని ఘట్టమని హర్షం వ్యక్తం చేశారు.

# ప్రపంచ ఏవియేషన్ కేంద్రంగా విశాఖ

## వచ్చే మే లో అందుబాటులోకి 'భోగాపురం': కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు



విశాఖపట్నం (చైతన్యరథం): ఏవియేషన్ రంగంలో ప్రపంచానికే కేంద్రంగా విశాఖ అభివృద్ధి చెందుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రస్తుతం ఏవియేషన్ రంగం బాగా ప్రాచుర్యం పొందుతోందన్నారు. ప్రతి ఏటా 12 శాతం గ్రోత్ రేట్‌తో ఏవియేషన్ రంగం ఎదుగుతోందన్నారు. భవిష్యత్‌లో విమానాల సంఖ్య ఎనిమిది వేలకు పెరిగే అవకాశం ఉందని అన్నారు. విశాఖలోని రాడిసన్ బ్లూ రిసార్టులో రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో జీఎంఆర్–మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో రామ్మోహన్నాయుడు మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు నుంచి పుట్టినదే ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏవియేషన్ విశ్వవిద్యాలయాలకు జీఎంఆర్ – మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ కేంద్రంగా ఉంటుందని కేంద్రమంత్రి చెప్పారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ కోసం ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వస్తారన్నారు. ఉత్తరాంధ్రలో పూసపాటి కుటుంబం ఉండడం అందరి అదృష్టమన్నారు. కోట్ల విలువచేసే భూమిని పూసపాటి కుటుంబం విద్యకు ఉచితంగా ఇస్తున్నారని తెలిపారు. ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీకి 136 ఎకరాల భూమిని ఇచ్చారన్నారు. భవిష్యత్ తరాలకు ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎడ్యుసిటీకి ఎన్నో విద్యాలయాలు, యూనివర్సిటీలు తరలివస్తాయన్నారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు ఇది ఉపకరిస్తుందని చెప్పారు. విమానయాన రంగంలో ట్రైనింగ్ కెపాసిటీ ఇంకా పెరగాల్సి ఉందని.. దీనికి జీఎంఆర్ – మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అందంగా సిద్ధం చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. వచ్చే నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఎయిర్ పోర్టును ప్రారంభించాలనుకున్నామని.. కానీ ఒక నెల ముందుగానే మే నెలలోనే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

# గుంతల రహిత రహదారులే లక్ష్యం

- రోడ్ల మరమ్మతులు, అభివృద్ధి పనుల్లో వేగం పెంచేందుకు చర్యలు
- సీఎం చంద్రబాబు సూచనతో టెండర్ నిబంధనల్లో మార్పులు
- రహదారుల టెండర్లలో సింగిల్ బిడ్ వచ్చినా ఆమోదం
- ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా యుద్ధ ప్రాతిపదికన రహదారుల మరమ్మతుల పనులు చేపడుతున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. రహదారులను గుంతల రహితంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబ నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో త్వరితగతిన రోడ్ల అభివృద్ధి పనులు పూర్తి చేయటమే లక్ష్యంగా ఆర్ అండ్ బీ శాఖ కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ఆర్ అండ్ బి శాఖలో రహదారుల అభివృద్ధికి సంబంధించిన కాంట్రాక్ట్ పనులకు టెండర్లు పిలిచే క్రమంలో.. సాధారణంగా ఒకే బిడ్ వచ్చిన సందర్భాల్లో తిరిగి టెండర్లు పిలవడం ఆనవాయితీ. అయితే దీని కారణంగా మళ్లీ, మళ్లీ టెండర్లు పిలవడం, బిడ్‌లు సమర్పించడం.. వాటిని ఫైనల్ చేసి, ఒప్పందాలు పూర్తిచేసి పనులు చేపట్టడానికి దాదాపు 45 రోజులు పైగా సమయం పడుతోంది. దీంతో పనులు సకాలంలో ప్రారంభం కాకపోవడంతో, అధ్వాన్నంగా మారిన రోడ్లతో ప్రజలు మరింత ఎక్కువకాలం ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంటోంది.

ఈ జాప్యాన్ని నివారించి, ప్రజా సౌకర్యార్థం, త్వరితగతిన రహదారుల మరమ్మతులు, అభివృద్ధి పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా.. ఆర్ అండ్ బీ శాఖలో తొలిసారి టెండర్లు పిలిచినప్పుడు, కేవలం ఒక్క బిడ్ మాత్రమే వచ్చినప్పటికీ.. రీ కాల్‌కు ఆస్కారం లేకుండా.. దానిని పరిగణలోకి తీసుకుని, టెండర్ ఫైనల్ చేసి, పనులు ప్రారంభించేందుకు వెసులుబాటు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నామని మంత్రి జనార్దన్ రెడ్డి చెప్పారు. తద్వారా అనవసర జాప్యాన్ని నివారించడంతో పాటు, వేగవంతంగా పనులను పూర్తి చేసి, ప్రజలకు సకాలంలో మెరుగైన రహదారులను కల్పిస్తూ.. భద్రతతో కూడిన, సాఫీ ప్రయాణానికి మార్గం సుగమమవుతుందన్నారు.



# అందరికీ సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

### - ప్రజాదర్బార్‌లో మంత్రి మండిపల్లి

చిన్నమండెం (చైతన్యరథం): రాష్ట్రంలో చివరి గడప వరకు అభివృద్ధిని, సంక్షేమాన్ని చేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన వారినుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశాలు జారీ చేశారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రిని పలువురు అధికారులు, నాయకులు దుశ్శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు.



# లబ్ధిదారులకు సబ్సిడీ వాహనాలు అందజేసిన మంత్రి మండిపల్లి

రాయచోటి (చైతన్యరథం): ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో మంత్రి మండిపల్లిని పలువురు రవాణా అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబ్సిడీపై కొనుగోలు చేసిన వాహనాలను రవాణా అధికారుల సమక్షంలో లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలనే దిశగా కృషి చేస్తున్నామని మంత్రి మండిపల్లి తెలిపారు.

# టూరిజం హబ్‌గా 'పోలవరం' పరిసరాలు

### - లేఔట్ ప్లాన్ డిజైన్ చేస్తున్నట్లు మంత్రి నిమ్మల వెల్లడి



అమరావతి (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టులో లైడార్ సర్వే చేసి గుర్తించిన 9900 ఎకరాల ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చబోతున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఇందుకు సంబంధించి లేఅవుట్ ప్లాన్ డిజైన్ చేస్తున్నామని తెలిపారు. అమరావతి సచివాలయంలో మంగళవారం పోలవరం స్పిల్ వే బ్యూటిఫికేషన్‌కు సంబంధించి ఆర్కిటెక్ట్‌లు, నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదనంతో పాటు రాష్ట్ర ఔన్నత్యం చాటేలా పోలవరం స్పిల్ వే ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో పోలవరం లెఫ్ట్ బ్యాంకును కలుపుతూ వంతెనల నిర్మాణానికి సైతం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. జాతీయ రహదారులు 365 బి నుంచి 516ఈ ని అనుసంధానం చేయాలన్నారు. ఇందుకుగాను రోడ్డు రవాణా సౌకర్యం ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేయమని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఉన్నతాధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, ఆర్కిటెక్ట్స్ పాల్గొన్నారు.

# మంత్రి మండిపల్లిని కలిసిన రెసర్జెంట్ ప్రతినిధులు

### - ఈవీ, బస్ టెర్మినల్స్ అభివృద్ధికి ప్రతిపాదనలు

విజయవాడ (చైతన్యరథం): రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో రెసర్జెంట్ ఇండియా లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఈవీ మొబిలిటీ నెట్‌వర్క్ అభివృద్ధి, బస్ టెర్మినల్స్ ఆధునికీకరణ, ఆర్థిక సహకారం, ప్రాజెక్ట్ అడ్వైజరీ అంశాలపై చర్చిస్తూ తమ ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. డెట్ సిండికేషన్, స్ట్రక్చర్డ్ ఫైనాన్సింగ్, గ్రీన్ బాండ్లు, పీపీపీ మోడళ్ల ద్వారా పూర్తిస్థాయి ఆర్థిక సహకారం అందించేందుకు సిద్ధమని తెలిపారు.

విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌తో పాటు విశాఖపట్నం, తిరుపతి, రాజమహేంద్రవరం, కర్నూలు బస్ టెర్మినల్స్ ఆధునికీకరణకు అవకాశాలున్నాయని పేర్కొన్నాయని తెలిపారు. ఈవీ మొబిలిటీతో సమగ్ర రవాణా వ్యవస్థ నిర్మాణా నికి ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు అవకాశం కల్పించాలని వినతిపత్రం అందజేశారు.

# మేరుగ నాగార్జున అనుచరుల వేధింపులు

- వైసీపీ నేత జనార్దన్‌రెడ్డి భూ ఆక్రమణ
- రైతు భరోసా కేంద్రం పేరుతో మోసం
- ప్రజావినతుల్లో బాధితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన మంత్రి ఫరూక్

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్. డి.ఫరూక్, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు అర్జీలు స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లా విజయ వాడకు చెందిన బలుగూరి పద్మావతి తన సమస్యను వివరిస్తూ మాజీ మంత్రి మేరుగు నాగార్జున, తనపై వ్యక్తిగత ద్వేషంతో ఉన్న కొంతమంది నాయకులు తనకు తెలియకుండా తెల్ల కాగితాలపై తన సంతకాలు తీసుకొని వాటిని దుర్వినియోగం చేసి తాడేపల్లి స్టేషన్‌లో తన పేరుతో తప్పుడు ఫిర్యాదు చేశారని వివరించారు. తన మాటలను వక్రీకరిస్తూ సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచా రం చేశారు. తనను పావుగా ఉపయోగించి తన కుటుంబ గౌరవాన్ని దెబ్బతీశారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### వైసీపీ నేత భూకబ్జా

సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి గ్రామానికి చెందిన నాగేంద్రు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ అమ్మమ్మ లింగమ్మ పేరు మీదుగా ప్రభుత్వం 1984 సంవ త్సరంలో సర్వే నెం.71 (సబ్ నెం. 5-1)లో 4.98 ఎకరాల భూమికి ప్రభుత్వం పట్టా మంజూరు చేసింది. అయితే అదే గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన జనార్దన్‌రెడ్డి అక్రమంగా తమ భూమిని ఆక్రమించారు. భూమి అడిగితే కులం పేరుతో దూషిస్తూ, బెదిరింపులకు పాల్పడి దాడి చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.




### భూ సమస్యను పరిష్కరించండి

నెల్లూరుకు చెందిన షేక్ నస్రీన్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నెం.2021/ఏ1లో 9 అంకణాల స్థలం కేటాయిం చబడిందని, ప్లాట్ నెం.200-ఏ/1 ఉంది. అయితే చాన్‌బాషా అనే వ్యక్తి తనకు కేవలం 18 అంకణాల స్థలానికి మాత్రమే డాక్యుమెం ట్లు ఉన్నప్పటికీ అదనంగా నిర్మాణం చేపట్టి తన స్థలాన్ని అక్రమం గా ఆక్రమించాడు. ఈ విషయం ఆర్టీఐ దరఖాస్తు నెం. 568/ 2025 ద్వారా వెలుగులోకి వచ్చింది. స్థలాన్ని ఖచ్చితంగా గుర్తిం చేందుకు పలుమార్లు అధికారులను సంప్రదించినా ఇప్పటి వరకు స్పందన లేదు. తమ స్వంత స్థలంలో చిన్న గది నిర్మించుకోవాల న్నా ఆక్రమణ అడ్డుకుంటోంది. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమిలో అక్రమ మైనింగ్

కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం జల్దాం గ్రామానికి చెంది ఆమూరు చంద్ర గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమపెద్ద కొడుకు బాబురావుకు సర్వే నెం.12ఏలో భూమి ఉంది. గత వైసీపీ పాలనలో తమ భూమిని తమకు తెలియకుండానే అక్ర మంగా మైనింగ్ చేసి తర్వాత సర్వే పేరుతో రోడ్డు వేసుకున్నారు. ఈ కారణంగా మా కుటుంబానికి తీవ్ర అన్యాయం జరిగిం ది. తమకు మొత్తం 7 ఎకరాల భూమి ఉండగా కొందరు కావాలని తమని ఇబ్బందులు పెడుతున్నారు. అధికారులు ముఖ్యంగా తహసీల్దారు నిజాలు దాచిపెట్టి అబద్ధాలు చెబుతూ తమ మీదనే తప్పు వేస్తున్నారు. పోలీసుల నుంచి కూడా వేధింపులు ఎదురవు తున్నాయి. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరిం చాలని కోరాడు.

### వైసీపీ నాయకుల వేధింపులు

అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం ఆదుర్రు గ్రామానికి చెందిన మంగాయమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 2001 సంవత్సరంలో చంద్రబాబు తన భర్త పేరుపై సర్వే నెం.142-సిలో 145 చ.గ స్థలానికి పట్టా ఇచ్చారు. తమ భర్తకు కంటి చూపు లేదు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసీపీ నాయ కులు అర్ధరాత్రి తమ స్థలంలో అంబేడ్కర్ చిన్న విగ్రహాన్ని పెట్టారు. దానిని తొలగించాలంటూ అర్జీలు ఇచ్చినా ఎవ్వరూ స్పందించ లేదు. దానికి కేవలం 50 గజాల దూరంలోనే మరో 5 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఇప్పటికే ఉంది. ఇటీవల తన భర్తతో పాటు తన అల్లుడు కూడా మృతిచెందారు. ఆ తర్వాత నుంచి తన కుమార్తెను, ఆమె పిల్లలను కూలి పని చేస్తూ పోషిస్తున్నాను. స్వంత కూడా ఇల్లు లేదు. ఇటీవల ఎమ్మెల్యే వచ్చి ఆ విగ్రహాన్ని తొలగించమని ఆదేశించినా తొలగించలేదు. వైసీపీ నాయకులు అడ్డుకుంటూ సమస్యను మరింత పెంచుతున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

### తప్పుడు పత్రాలతో భూమి విక్రయం

కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం కర్లకుంట గ్రామానికి చెందిన మోహన్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమకు అమకతౌరు గ్రామంలో సర్వే నెం. 614,615లలో జాయింట్ గా య.13 భూమి వారసత్వంగా వచ్చింది. అయితే తమకు తెలియ కుండా కొంతమంది అక్రమార్కులు తప్పుడు పత్రాలు సృష్టించి భూమిని విక్రయించారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్య ను పరిష్కరించాలని కోరాడు.

# ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు

**ఉన్నతస్థాయికి ఎదగాలన్నదే చంద్రబాబు సంకల్పం**

**ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ప్రారంభం: మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**




విజయవాడ(చైతన్యరథం): ఐఏఎస్‌లు కావాలన్న పేద విద్యార్థుల కలను సాకారం చేసేందుకే అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్స్ ఉచిత శిక్షణనిస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. మంగళవా రం విజయవాడ అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు సివిల్స్ ఉచిత శిక్షణను మంత్రి ప్రారంభించారు. గత వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ స్టడీ సర్కిళ్లను నిర్వీర్యం చేసిందని, పేద విద్యార్థుల కలను సాకారం చేసేందుకే అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్స్ ఉచిత శిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. రాష్ట్రంలో విజయ వాడ, విశాఖ, తిరుపతి అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో 340 మందికి సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో అభ్య ర్థులకు స్డడీ మెటీరియల్స్‌తో పాటు బోజనం, వసతి ఉచితంగా కల్పిస్తున్నాం. ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని పేద విద్యార్థుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల చేయూ తనిస్తోంది. సివిల్స్ కోచింగ్ అభ్యర్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాల న్నదే సీఎం చంద్రబాబు సంకల్పం. పేద విద్యార్థులను ఎక్కువ సంఖ్యలో ఐఏఎస్‌లను చేయాలన్న సంకల్పంతో ముందుకెళుతున్నాం. విశాఖ కేంద్రంగా అభ్యర్థులకు సివిల్స్ ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి.ప్రసన్న వెంక టేష్, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ బి.లావణ్యవేణి, సదా భార్గవి తది తరులు పాల్గొన్నారు.

# సంక్షేమం..సంస్కరణల ఆద్యులు వాజ్‌పేయి, ఎన్టీఆర్

**అటల్ సందేశ్-మోదీ సుపరిపాలన ర్యాలీ: ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం(చైతన్యరథం): దేశంలో అనేక సంస్కరణలు తీసు కురావడంతో పాటు, సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేసిన ఘనత అటల్ బీహారీ వాజ్‌పేయి, అన్న ఎన్టీఆర్ ద్వయానిదేనని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలో అటల్ సందేశ్-మోదీ సుపరిపా లనలో మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, జనసేన ఇన్‌చార్జి బండి రామకృష్ణతో కలిసి పాల్గొన్నారు. మూడు స్తంభాల సెంటర్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి లోకేష్‌ను ఆహ్వానించారు. అనంతరం బహిరంగసభలో మాట్లాడుతూ భారత రత్న, సంస్కరణల ధీశాలిగా పేరొందిన వాజ్‌పేయి విగ్రహం బందరులో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. ఒకప్పుడు అన్న ఎన్టీఆర్ రాజకీయ సంక్షోభంలో చిక్కుకున్నప్పుడు వాజ్‌పేయి అండగా నిలిచారు. తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తోడుగా నిలిచి దేశ అభివృద్ధికి తోడ్పాటునందించారు. కూటమి పాలనలోనే రాష్ట్రం దేశం ఎప్పుడూ అభివృద్ధి బాటలో నడుస్తోంది. అందుకే ప్రజలు ఈసారి ఏకంగా 94 శాతం సీట్లు అందించి అండగా నిలిచారు. విప్లవాత్మక మార్పులతో రాష్ట్రా న్ని అభ్యున్నతి పథంలో నడిచేందుకు మద్దతు పలికారు. ప్రజల సహకారం కారణంగానే నేడు ప్రపంచ దేశాలతో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నాం. మరోవైపు ఏపీని కూడా ఇతర రాష్ట్రాల కంటే మెండుగా అభివృద్ధి చేస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఉండే అనేక కంపెనీలను ఏపీకి తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి ఆదాయం సమకూర్చేందుకు కట్టుబడ పని చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# ఏపీ వక్ఫ్‌బోర్డ్ దేశానికి ఆదర్శం

- 820 ఎకరాల భూమి సంరక్షణకు చర్యలు చేపట్టాం
- రూ.650 కోట్ల విలువైన సేల్ డీడ్లను రద్దు చేయించాం
- గత ఏడాదితో పోలిస్తే రూ.3.50 కోట్ల ఆదాయం
- డిజిటలైజేషన్‌తో అదనంగా 15,618 ఎకరాల గుర్తింపు
- ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్



విజయవాడ(చైతన్యరథం): కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలోని ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో మంగళవారం ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 9వ బోర్డ్ సమావేశం జరిగింది. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. గత ఏడాది కాలంలో వక్ఫ్ బోర్డు పనితీరు దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. పూర్తిస్థాయి పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పరిపాలన తీసుకొ చ్చామని తెలిపారు. వక్ఫ్ ఆస్తుల రక్షణే ప్రధాన లక్ష్యంగా అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఈ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 953 అక్రమ ఆక్రమణ నోటీసులు జారీ చేసి దాదాపు 820 ఎకరాల వక్ఫ్ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. వీటి విలువ సుమారు రూ.2,000 కోట్లు ఉంటుందని తెలిపారు. అలాగే కర్నూలు, పశ్చిమగోదావరి జిల్లాల్లో సుమారు రూ.650 కోట్ల విలువైన వక్ఫ్ భూమి విషయంలో జరిగిన 89 అక్రమ సేల్ డీడ్లను రద్దు చేయించామని తెలిపారు. వక్ఫ్ బోర్డు చరిత్రలో తొలిసారిగా ఈ-టెండరింగ్ విధానం అమలు చేసి హుండీలు, వాణిజ్య ఆస్తుల ద్వారా గణనీయమైన ఆదాయం సమ కూర్చామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే రూ.3.50 కోట్ల అదనపు ఆదాయం సాధించి దాదాపు 46 శాతం ఆదాయ వృద్ధి నమోదు చేసినట్లు వెల్లడించారు. సంక్షేమ రంగంలో భాగంగా ఇమామ్‌లు, మౌజన్లకు పెండింగ్‌లో ఉన్న 18 నెలల గౌరవ వేతనాలను రూ.1.35 కోట్లతో పూర్తిగా చెల్లించామని తెలిపారు. పేద ముస్లిం మహిళల కోసం తలీమ్-ఎ-హునర్ వంటి నూతన పథకాలు ప్రారం భించడం తో పాటు, విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. ఉమీద్ పోర్టల్ ద్వారా వక్ఫ్ ఆస్తుల డిజిటలైజేషన్‌లో రాష్ట్రం దేశంలోనే ముందంజలో నిలిచిందని తెలిపారు. వక్ఫ్ భూమి విస్తీర్ణం 65,784 ఎకరాల నుంచి 81,402 ఎకరాలకు పెరిగిందని, అదనంగా 15,618 ఎకరాల వక్ఫ్ భూమిని గుర్తించగలిగామని పేర్కొన్నారు. అలాగే 100 శాతం వక్ఫ్ ఆస్తుల నమోదు పూర్తయిందని స్పష్టం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ బోర్డు నిర్వహణ మొత్తం 7% ఆదాయంతోనే సాగుతోందని, ఈ మొత్తం జీతాలు, పరిపాలనా ఖర్చులకే సరిపోతుందని తెలిపారు. మిగిలిన 93% ఆదాయాన్ని స్థానిక కమిటీలు, ముత్తావలీలు సమాజ సంక్షేమానికి వినియోగించాల్సిన బాధ్యత తీసుకోవాల్సి ఉందన్నారు. సరైన లీజులు, రీ-అగ్రిమెంట్లు లేకపోవడం వల్ల వక్ఫ్ ఆస్తులు అన్యాకాంతం కావడానికి ప్రధాన కారణమని, అందుకే వ్యవసాయ భూములు, కమర్షియల్ షాపులు అన్నింటికీ సరైన లీజ్ ఒప్పందాలు తప్పనిసరి చేస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చామని వివరించారు. ఐదు లక్షల రూపాయలకు పైగా ఆదాయం ఉన్న వక్ఫ్ సంస్థలకు తప్పనిసరిగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నియామకం చేస్తున్నామని తెలిపారు. వక్ఫ్ ఆస్తులు దేవుని ఆస్తులని, వాటి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ అవసరమని ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

# కూటమి వచ్చాక రెండు బ్లాక్‌లు పూర్తయ్యాయి

- మెడికల్ కాలేజీ సమస్యలు మా దృష్టికి వచ్చాయి
- గత పాలకులు చేసిన తప్పులు మాకు శాపాలుగా మారాయి
- దేశంలో పలు కళాశాల పిపిపి పద్ధతిలో నడుస్తున్నాయి
- మెడికల్ కాలేజీ సమస్యలపై సమీక్ష అనంతరం ఎమ్మెల్యే వాసు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): మెడికల్ కాలేజీ అసంపూర్తిగా ఉంటె, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.11 కోట్ల ఎంసిహెచ్ బ్లాకులో రెండు అంతస్తులు పనులు పూర్తిచేయడం వలన థర్డ్ ఇయర్ విద్యార్థులకు క్లాసులకు అనువుగా ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. అయితే తరచూ ఇక్కడ సందర్శిస్తునే ఉన్నామని, ఇంకా సమస్యలు ఉన్నాయని అన్నారు. మంగళవారం ఉదయం గవర్నమెంట్ మెడికల్ కాలేజీని కూటమి నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. విద్యార్థులు, సిబ్బంది, ఏపి ఎం.ఎస్.ఐ.డి.సి అధికారులతో సమావేశం అయ్యారు. కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజ్ భవనం, హాస్టల్ నిర్మాణ పనులు మందగమనంగా జరగడం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించి, సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే వాసు మీడియాతో మాట్లాడుతూ కాలేజీకి టైం లైన్ రావాలని, హాస్టల్ నిర్మాణం జి ప్లస్ 7నిర్మాణ దశలో ఉందని అన్నారు. హాస్టల్ నిర్మాణం కూడా తగిన సమయంలో తగిన సమయంలో పూర్తికాకపోతే విద్యార్థులు ఇబ్బంది పడతారని ఆయన అన్నారు. హాస్టల్‌లో చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని, హాట్ వాటర్‌కి సంబంధించి గీజర్స్ పనిచేయడం లేదని, స్టడీ రూమ్‌లో సౌకర్యాలు లేవని ఆయన అన్నారు. కాలేజ్ అయ్యాక హాస్టల్‌కి వచ్చి చదువుకోడానికి కనీస వసతులు లేకపోవడం విచారకరమన్నారు. గత పాలకులు చేసిన తప్పులు తమకు శాపాలుగ మారుతున్నాయని ఎమ్మెల్యే వాసు అన్నారు. కట్టిన కాలేజీల్లో కూడా సౌకర్యాలు అధ్వాన్నంగా ఉన్నాయని, వాటిని సరిచేసుకుంటూ వెళుతున్నామని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఇన్ని సమస్యలు వెంటాడుతుంటే, నిర్మాణాత్మక సూచనలు ఇవ్వడం మానేసి కోటి సంతకాల సేకరణ అంటూ వైసిపి వాళ్ళు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. విద్యాసంస్థలతో రాజకీయాలు అనేది చాలా ఆశ్చర్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కోటి సంతకాలు నిజంగా అయ్యాయా అనేది ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఎందుకంటే సిటీ నియోజక వర్గంలోనే 100, 200ఇచ్చి సంతకాలు చేయించారని ఆయన ఆరోపించారు. కనీసం బాధ్యతగా విద్యార్థుల సమస్యలు అడిగారా అని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. గెలిస్తేనే వచ్చి, లేకుంటే గాలికి వదిలేస్తారా అని ఆయన నిలదీశారు.

ఇక్కడ గుర్తించిన సమస్యలను మంత్రులు నారా లోకేష్, సత్య కుమార్ దృష్టిలో పెడతానని ఎమ్మెల్యే వాసు చెప్పారు. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టిలో పెడతామన్నారు. బాధ్యతగా తీసుకుని అన్నింటిని పూర్తిచేస్తామని అన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి



బుట్టాయగూడెం (చైతన్యరథం): గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. బుట్టాయగూడెం ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని వినతులను స్వీకరించారు. అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు కొత్త ఫోన్లను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లల్లో డి.డి.ఆర్.ఎస్ పథకం కింద రూ.112.67 కోట్లు విడుదల

- లబ్ధి పొందిన లబ్ధిదారుల సంఖ్య 25 వేల 534 మంది
- కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి బి.ఎల్. వర్మ వెల్లడి
- దీనదయాళ్ దివ్యాంగజన పునరావాస పథకంపై ప్రశ్నించిన ఎంపీ కేశినేని శివనాథ్



ఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): దీనదయాళ్ దివ్యాంగజన పునరావాస పథకం కింద స్వచ్ఛంద సంస్థల ద్వారా దివ్యాంగులకు పునరావాస సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్-ఇన్-ఎయిడ్ విడుదల చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో విస్తృత స్థాయిలో నిధులు విడుదల చేసింది. 2020-21 నుంచి 2024-25 వరకు మొత్తం 241 స్వచ్ఛంద సంస్థలకు డి.డి.ఆర్.ఎస్ పథకం కింద రూ.112.67 కోట్లు విడుదల చేయగా, 25 వేల 534మంది లబ్ధిదారులు లబ్ధి పొందినట్లు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ సహాయమంత్రి బి.ఎల్.వర్మ వెల్లడించారు. లోక్‌సభలో మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ దీనదయాళ్ దివ్యాంగజన పునరావాస పథకం కింద గత ఐదేళ్లలో ఆర్థిక సహాయం పొందిన స్వచ్ఛంద సంస్థల జాబితా, మంజూరు చేసి విడుదల చేసిన నిధుల వివరాలు, లబ్ధిదారుల సంఖ్య వివరాలపై కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ప్రశ్నించగా, ఆ శాఖ సహాయ మంత్రి బి.ఎల్. వర్మ లిఖిత పూర్వకంగా బదులిచ్చారు.

దివ్యాంగులకు సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, సాధికారత కల్పించడమే లక్ష్యంగా డి.డి.ఆర్.ఎస్ పథకం అమలు అవుతోందని, ఈ పథకం కింద స్వచ్ఛంద సంస్థల ద్వారా ఆరోగ్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి, రోజువారీ జీవన నైపుణ్యాల అభివృద్ధి వంటి సేవలు అందించబడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సేవల ద్వారా దివ్యాంగుల జీవితాల్లో గణనీయమైన మార్పు కనిపిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పథకం ఒక నిరంతర సేవా వ్యవస్థగా కొనసాగుతోందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 2022-21లో 49 స్వచ్ఛంద సంస్థలకు రూ.1605.02 లక్షలు విడుదల చేయగా, 5వేల 620 మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూరిందని వివరించారు. 2021-22లో 42 స్వచ్ఛంద సంస్థలకు రూ.1723.42 లక్షల నిధులు విడుదల, 4వేల 620 మందికి లబ్ధి, 2022-23లో 52 స్వచ్ఛంద సంస్థలకు రూ.2612.45 లక్షల నిధుల విడుదల, 5వేల 605 మందికి లబ్ధి, 2023-24 లో 50 స్వచ్ఛంద సంస్థలకు రూ.2705.53 లక్షల నిధులు విడుదల చేయగా, 4వేల 604 మందికి లబ్ధి, 2024-25 లో 48 స్వచ్ఛంద సంస్థలకు రూ.2620.44 లక్షల నిధులు విడుదల చేయగా, 5వేల 85 మంది లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. డి.డి.ఆర్.ఎస్ పథకం కింద దివ్యాంగుల కోసం విద్య, నైపుణ్యాభివృద్ధి, పునరావాస కేంద్రాల నిర్వహణ, హాస్టల్ సదుపాయాలు వంటి ప్రాజెక్టులు స్వచ్ఛంద సంస్థల ద్వారా అమలు చేయబడ్డాయన్నారు. భవిష్యత్తులో కూడా ఈ పథకం ద్వారా మరింత మంది లబ్ధి పొందేలా చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# మల్లవరం అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన జ్యోతుల నవీన్

- ఐదు కుటుంబాలకు 25 కేజీల బియ్యం, రూ.5 వేల నగదు అందజేత



గోకవరం (చైతన్యరథం): గోకవరం మండలం మల్లవరం గ్రామంలో ముమ్మనగంగరాజు, ముమ్మన పెద్దకాపు, యల్లంశెట్టి వీర్రాజు, యల్లంశెట్టి వెంకటరమణ, కరం నూక రత్నం... ఐదు కుటుంబాలకు చెందిన రెండు తాటాకుల ఇల్లు అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిగా కాలిపోయి. ఐదు కుటుంబాలు పూర్తి నిరాశ్రయులు అయ్యారు. అగ్ని ప్రమాదంతో మొత్తం 10 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని జ్యోతుల నవీన్ వద్ద బాధితులు విలపించారు. మంగళవారం అగ్ని ప్రమాద బాధితుల్ని పరామర్శించిన జ్యోతుల నవీన్... ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, రూ.5 వేలు తక్షణ సహాయం అందించారు. ప్రభుత్వం ద్వారా ఇల్లు నిర్మించేందుకు ప్రభుత్వ రణం అందించేందుకు కృషి చేస్తుందని జ్యోతుల నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లా చంటిబాబు, ఉంగరాల రాము, ఎస్సీఎస్ అప్పలరాజు, దాసరి తమ్మన్న దొర, దాసరి సీతారామకృష్ణ, మల్లవరం గ్రామ సర్పంచ్ యిదుదుల లక్ష్మి అర్జునరావు, ఎంపీటీసీ సభ్యులు మరిసే అరుణ(అప్పారావు), సత్యం రాజా, లంక శ్రీను, సీరందాసు రాజు, గొర్రపల్లి శ్రీను, పల్లెల సురేష్, దండుపాటి శ్రీను, అందే రాజీవ్, ఇంజురుపు జగదీష్ కుమార్, కొమరపు శివ, పల్లెల రమణ, ఈరోతి శ్రీను, పడాల నూకరాజు, సేనాపతి అబ్బులు, దండుపాటి నాగు, పడాల వెంకన్న, మరిసే పాండవ, పల్లెల కళ్యాణం, పడాల నాగేశ్వరావు, పల్లేల మహాలక్ష్మి, కొల్లి వీరబాబు, దాకరపు లోవరాజు, గంట బాబూరావు, అల్లం శ్రీను, కరణం గోవింద్ పాలకవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందన పొదుపుతో భావితరాలకు భద్రత

- గుంటూరులో విద్యుత్ ఇంధన పొదుపు వారోత్సవాలు




గుంటూరు (చైతన్యరథం): విద్యుత్ ఇంధనాన్ని పొదుపు చేయటంతో భావి తరాలకు ఇంధన భద్రత కల్పించవచ్చని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. విద్యుత్ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తక్కువ ఇంధన వినియోగంతో కర్బన ఉద్గారాలను తగ్గించి పర్యావరణాన్ని సంరక్షించ వచ్చని తెలిపారు. అనంతరం ర్యాలీలో కలెక్టర్ పాల్గొని నడిచారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, సీపీడీసీఎల్ ఎస్.ఈ. చల్లా రమేష్, సీఆర్డీపీ ఎస్.ఈ. ఎం. శ్రీనివాసరావు, ఈఈ. కె. సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఏలూరు ఎంపీ నివాసంలో నారా లోకేష్



ఏలూరు/ఢిల్లీ (చైతన్యరథం): ఢిల్లీ పర్యటనలో ఉన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం రాత్రి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నివాసానికి వచ్చారు. లోకేష్‌తో పాటు వచ్చిన కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఇతర టీడీపీ ఎంపీలకు పుట్టా మహేష్ కుమార్ తన నివాసంలో డిన్నర్ ఏర్పాటు చేశారు. ఎంపీలందరితో కలిసి కాసేపు సరదాగా గడిపిన లోకేష్ డిన్నర్ ముగిసిన అనంతరం ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, సమస్యలపై ఎంపీలతో చర్చలు జరిపినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన తర్వాత వివిధ సమస్యలపై ఆర్థిక, వాణిజ్య, రైల్వే మంత్రులను కలిసిన విషయాలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చినట్లు ఎంపీ కార్యాలయ వర్గాలు తెలియచేశాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ మరియు సహచర ఎంపీలు పాల్గొనడం జరిగింది.

## పీ4 కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గం, నూజెండ్ల మండలం, కమ్మవారిపాలెం ఎస్టీ కాలనీ నందు 'పీ4' కార్యక్రమం కింద దత్తత తీసుకున్న కుటుంబాలకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఉచిత గ్యాస్ కనెక్షన్లను అందజేశారు. పేదరిక నిర్మూలన మరియు సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకున్న పీ4 కార్యక్రమం కింద ఎస్టీ కాలనీలో దత్తత తీసుకున్న కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు పీ4 ద్వారా పేదలను దత్తత కార్యక్రమం చేపట్టారన్నారు. పేద ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ప్రతి కుటుంబానికి ప్రాథమిక అవసరాలు తీర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం, ఆనందం

◆ పారిశుద్ధ్యం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

◆ సత్తెనపల్లిలో చెత్త సేకరణ వాహనాలు ప్రారంభించిన కన్నా



సత్తెనపల్లి (చైతన్యరథం): ప్రతి ఒక్కరూ బాధ్యతగా వారి వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పారిశుద్ధ్యం పెంచుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. మంగళవారం సత్తెనపల్లి పట్టణం రఘురామ్‌నగర్ ప్రజావేదిక, నదుముప్పాళ్ల మండలానికి చెందిన స్వరాంధ్ర స్వచ్ఛాంధ్ర నూతన వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం స్వచ్ఛతకు పూర్తి ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగా ప్రతి శనివారం స్వచ్ఛత కోసం నేతలే స్వయంగా రోడ్లపై ఉన్న చెత్తను తొలగించేందుకు ముందుకు రావడం శుభపరిణామమన్నారు. గత ప్రభుత్వంలో చెత్తపై పన్ను వేసి ప్రజల్ని పీక్కుతిన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే చెత్తపై పన్ను తొలగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ డబ్బాల నివారణకు స్వచ్ఛందంగా ప్రజలు చైతన్యంతో కట్టడి చేయాలన్నారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని, వాటిని సంరక్షించాలని కన్నా లక్ష్మీనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు మరియు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటి సంతకాల పేరిట వైసీపీ మెలో డ్రామా

◆ప్రజల్లో స్పందన లేకపోయినా... సంతకాలు చేయించామంటూ నాటకాలు

◆జనం ఛీకొడుతున్నా ఆగని వైసీపీ నాయకుల దుష్ప్రచారం

◆మండిపడ్డ ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): "పచ్చ కామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది అన్నట్లు.. కూటమి ప్రభుత్వంపై కత్తిగట్టిన జగన్‌కు ప్రభుత్వం చేపట్టే మంచిపనులు కూడా ఘోర తప్పుల్లాగానే కనిపిస్తున్నాయి. మెడికల్ కాలేజీల పీపీపీ విధానం వల్ల చాలా లాభాలు ఉన్నాయని ప్రభుత్వం స్పష్టంగా చెబుతున్నా... ఏదో అన్యాయం జరిగిపోతోందని వైసీపీ నాయకుల రాద్ధాంతం చేయడం హాస్యాస్పదం. అన్నీ అసత్యాలు ప్రచారం చేస్తూ కోటి సంతకాల పేరిట డ్రామాకు తెరతీశారు." అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. సామాన్య ప్రజల విషయం పక్కన పెడితే, వైసీపీ చేస్తున్న నిరసనలకు కనీసం ఆ పార్టీ కార్యకర్తల నుంచి కూడా స్పందన కరువైందన్నారు. పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణంపై పార్లమెంట్ స్థాయి సంఘం పలు సిఫార్సులు చేసిందని, ఒక్కో మెడికల్ కాలేజీలో 250 యూజీ సీట్లు పెంచుకునే వెసులుబాటు ఉందని తన నివేదికలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్పష్టం చేసిందని మోహనకృష్ణ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మెడికల్ కాలేజీల నిర్మాణంపై హైకోర్టు సమర్థించినా ప్రతిపక్ష నేతల్లో మార్పు కనిపించకపోవడం దురదృష్టకరమని, మెడికల్ కాలేజీల నిర్మాణంపై ఎక్కడైనా చర్చకు తమ కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## మార్చి నాటికి సకల హంగులతో టిడ్కో గృహా సముదాయాలు సిద్ధం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

◆ రెండుదశల్లో రూ.365 కోట్లతో 5,520 ఇళ్ల నిర్మాణం చేపట్టాం

◆2,510 ఇళ్లలో లబ్ధిదారులు నివాసముంటున్నారు

◆రాష్ట్రంలోనే హయ్యెస్ట్ ఆక్యుపెన్సీ చిలకలూరిపేట టిడ్కో గృహాల్లో నమోదైంది




చిలకలూరిపేట (చైతన్యరథం): పేదలకు సొంతిల్లు లేదనే బాధ ఉండకూడదనే 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టామని, మా సొంతింటి నిర్మాణం కంటే ఎక్కువగా టిడ్కో గృహాలపై శ్రద్ధ పెట్టి, యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలనే లక్ష్యంతో ఎన్నోసార్లు పనుల్ని పరిశీలించామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ నగర్‌లోని టిడ్కో గృహ సముదాయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన ఆయన, మున్సిపల్, గృహనిర్మాణ విభాగాలు ఏర్పాటుచేసిన లబ్ధిదారుల అవగాహన సదస్సులో మాట్లాడారు. ముందుగా టిడ్కో గృహ సముదాయంలో నిర్మిస్తున్న వైద్యభవనం, పాఠశాల, ప్రార్థనా మందిరాల నిర్మాణాన్ని కూటమినాయకులతో కలిసి ప్రత్తిపాటి పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారుల్ని ఆదేశించారు. రెండుదశల్లో 5,520 ఇళ్ల నిర్మాణం చేపట్టి, 4,512 లబ్ధిదారులకు కేటాయించాం. 5,520 ఇళ్లలో 4,512 పూర్తిచేసి, ఎలక్ట్రానిక్ విధానంలో 2019 ఎన్నికలకు ముందే లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదలకు అప్పగించిన ఇళ్లలో చిన్నచిన్న సౌకర్యాలు కల్పించడంలో విఫలమైన గత పాలకులు, వాటిని పూర్తిగా పాడుపెట్టారని, లబ్ధిదారుల ఆశల్ని నిర్వీర్యం చేశారని ప్రత్తిపాటి తెలిపారు. కూటమిప్రభుత్వం వచ్చాక రెండో దశలో 1008 ఇళ్ల నిర్మాణం ప్రారంభించామని అవి కూడా కలిపితే, గతంలో టీడీపీప్రభుత్వంలో నిర్మితమైన వాటితో కలిపి మొత్తం 5,520 ఇళ్లను త్వరలోనే పేదలకు అందించనున్నామన్నారు. రెండోదశలో ప్రారంభించిన ఇళ్ల నిర్మాణం మార్చి నాటికి పూర్తవుతుందన్నారు. షీర్ వాల్ టెక్నాలజీతో నిర్మించిన గృహ సముదాయంలో ప్రార్థనా మందిరాలు, కులవృత్తులకు దుకాణ సముదాయం, కమ్యూనిటీ హాల్, అంగన్ వాడీ భవనం, వైద్య శాల, పాఠశాల భవనం, శ్మశానాల ఏర్పాటు వంటివి 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

2,510 ఇళ్లలో లబ్ధిదారుల నివాసంతో రాష్ట్రంలోనే హయ్యెస్ట్ ఆక్యుపెన్సీ నమోదు 5,520 ఇళ్లలో 2,510 మంది ఇప్పటికే నివాసముంటున్నారని, రాష్ట్రంలోనే ఎక్కువ మంది నివాసముంటున్న (హయ్యెస్ట్ ఆక్యుపెన్సీ) గృహ సముదాయంగా నెల్లూరు తర్వాత చిలకలూరిపేట టిడ్కో నిర్మాణాలు నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు..! దుష్ప్రచారం మానుకో

◆గుంటూరు నగర అభివృద్ధిపై అవాకులు చెవాకులు పేలితే ఊరుకునే ప్రసక్తే లేదు

◆మండిపడ్డ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): నగరంలో నిర్మాణంలో ఉన్న ఆర్‌ఓబి (రైల్వే ఓవర్ బ్రిడ్జ్) అంశంపై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, వైసీపీ నాయకులు కావాలనే దుష్ప్రచారం చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఉద్దేశించి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీవ్రంగా ఖండించారు. అంబటి రాంబాబును ప్రజలు మిమ్మల్ని సత్తెనపల్లిలో ఫుట్ బాల్ లాగా తంతే గుంటూరులో వచ్చిపడి, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను విమర్శించటం చూసి అంబటి రాంబాబు రాజకీయ మనుగడ కోసం ఈ రకమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు శంకర్ విలాస్ బ్రిడ్జి వద్ద మూడురోజుల క్రితం అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, డైమండ్ బాబు వంటి వైసీపీ నేతలు మా మీద బురద జల్లి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఏం చేశారో ప్రజలు చూసే వారిని 11 సీట్లకే పరిమితం చేసారని, కానీ తాము ఒకటిన్నర సంవత్సరంలోనే అభివృద్ధిలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

**అంబటి రాంబాబు వ్యాఖ్యలపై స్పందిస్తూ...**

"గుంటూరు నగరంలో ఉన్న ఎమ్మెల్యేలు డమ్మీలు అని అంబటి విమర్శించారని, కానీ తాము అభివృద్ధి డైనమైట్‌లాగా మీ గుండెల్లో, ప్రజల గుండెల్లో డైమండ్ లాగా నిలిచామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. మేము మొదటి సారి ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్‌గా 18 నెలల్లో చేసిన అభివృద్ధి ఎంత, మీరు 5 ఏళ్లలో ఏమి చేశారో అంబటి రాంబాబు సూటిగా చెప్పాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు. "ఇది ఫ్లైఓవర్ కాదు... ఆర్ఓబి. ఫ్లైఓవర్, ఆర్ఓబి మధ్య తేడా తెలియకుండా మాట్లాడటం బాధాకరం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు.

## మహిళలకు ఆదాయం, నైపుణ్యం, పర్యావరణ పరిరక్షణపై శిక్షణ

◆ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో వేప, తేనె ఉత్పత్తులపై 2వ రోజు నైపుణ్య శిక్షణ

విజయవాడ (చైతన్యరథం): ఎంపీ కేశినేని శివనాథ్ సారధ్యంలో, కేశినేని ఫౌండేషన్ మరియు ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాదు ఎన్.ఐ.ఆర్.డి లో ఐదు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కొనసాగుతోంది. మంగళవారం రెండో రోజు, మూడవ బ్యాచ్‌కు చెందిన శిక్షణ తరగతులు కొనసాగాయి.. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన 45 మంది ఎస్.హెచ్.జి మహిళలు శిక్షణ పొందుతున్నారు. వీరిలో వర్మి కంపోస్టింగ్, నేచురల్ ఫార్మింగ్‌లో 30 మందికి, తేనే తయారీలో 15 మంది మహిళలు శిక్షణ తీసుకుంటున్నారు. ఈ రెండో రోజు శిక్షణలో మహిళలు వేప, తేనె ఉత్పత్తుల ద్వారా ఆదాయ మార్గాలు, పర్యావరణ పరిరక్షణ అంశాలతోపాటు వాటికి సంబంధించిన నైపుణ్యాలు అభివృద్ధి చేసుకున్నారు. డిసెంబర్ 15 నుంచి ప్రారంభమైన ఈ శిక్షణ డిసెంబర్ 19వ వరకు కొనసాగుతోంది. వర్మి కంపోస్టింగ్, నేచురల్ ఫార్మింగ్ శిక్షణకి సంబంధించి రెండవ రోజు శిక్షణలో భాగంగా కరువు పీడిత ప్రాంతాల అభివృద్ధి సంఘం (ఎస్.డి.డి.పి.ఎ) ఎమ్.శ్రీనివాస్-వేప చెట్టు ఉత్పత్తుల నుంచి ఆదాయ మార్గం, పర్యావరణ ప్రాధాన్యత, నాణ్యత గల వేప గింజలు గుర్తింపు, వాటి నిల్వ / ఎండబెట్టే పద్ధతులు, మార్కెటింగ్ విధానం, ప్యాకేజింగ్, లేబెలింగ్, చిన్న స్థాయి వ్యవసాయ ప్రాసెసింగ్ కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించారు.అనంతరం వేప గింజల నుంచి నూనె తీసే విధానంపై ప్రాక్టికల్‌గా శిక్షణ ఇచ్చారు.

# హెల్మెట్ ఉంటేనే పెట్రోల్... తిరుపతి ఎస్పీ ఆదేశాలు

## • తిరుపతి ఎస్పీ నిర్ణయాన్ని అభినందించిన సీఎం చంద్రబాబునాయుడు

తిరుపతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. బైక్‌పై వెళ్తున్నప్పుడు హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని... హెల్మెట్ లేకుంటే బంకుల్లో పెట్రోలు నింపరని తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు స్పష్టం చేశారు. ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో భద్రతా చైతన్యాన్ని మరింతగా పెంచడం ప్రధాన లక్ష్యంగా గత కొద్ది రోజులుగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు హెల్మెట్‌ను కేవలం జరిమానా తప్పించుకోవడానికి కాకుండా, తమ ప్రాణ రక్షణ కోసం తప్పనిసరిగా ఉపయోగించుకోవాల్సిన జీవిత రక్షక సాధనంగా భావించాలని పోలీసు అధికారులు తెలిపారు.

ముఖ్యంగా యువత ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉండడంతో... వారికి ప్రత్యేకంగా చైతన్యం కల్పించే కార్యక్రమాలను కూడా పోలీసులు చేపట్టారు. ప్రమాదాలను నివారించేందుకు హెల్మెట్ ధరించడం, అధిక వేగాన్ని నివారించడం, రోడ్డు నియమాలు పాటించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వాడకపోవడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి జాగ్రత్తలు ప్రతి వాహనదారుడి బాధ్యత అని పోలీసులు సూచించారు.

జిల్లాలో అమలులో ఉన్న 'No Helmet -- No Petrol" నిబంధన ప్రకారం హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకుల్లో ఇంధనం ఇవ్వరాదని కూడా తిరుపతి జిల్లా పోలీసులు స్పష్టం చేశారు. డిసెంబర్ 15 నుంచి జిల్లా వ్యాప్తంగా ఈ నిబంధనను అమలులోకి తీసుకొచ్చారు. ఈ మేరకు పెట్రోల్ బంక్‌లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇకపై హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే ఫైన్ తప్పదని కూడా వాహనదారులను హెచ్చరించారు.

బైక్ నడిపే ప్రతి వ్యక్తి, అలాగే వెనుక కూర్చున్న వ్యక్తి గానీ హెల్మెట్‌ను తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ... రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించాలని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఇక, ప్రజలకు హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తూ కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా రిజర్వు పోలీసు గ్రౌండు నుంచి ఎస్పీ కార్యాలయం వరకు ఈ ర్యాలీ సాగింది. ఎస్పీ హెల్మెట్ ధరించి స్వయంగా బైక్ డ్రైవ్ చేయగా, కలెక్టర్ వెనక కూర్చున్నారు.




**అభినందించిన సీఎం చంద్రబాబు...**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన చర్యలు హర్షణీయమని సీఎం చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం "నో హెల్మెట్ నో పెట్రోల్" నిబంధనను తీసుకు రావడం మంచి ఆలోచన అని అన్నారు. దీనిపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు పోలీసు సిబ్బందితో కలిసి 700 మందితో ద్విచక్ర వాహనాల హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించడాన్ని సీఎం చంద్రబాబు అభినందించారు. ఈ అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు స్వయంగా పాల్గొనడం ద్వారా మంచి సందేశాన్ని ఇచ్చారని అన్నారు. ప్రజల భద్రత కోసం ప్రభుత్వం తెచ్చే నిబంధనలు, సూచనలు పాటించాలని ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

# టీటీడీ క్యాలెండర్లకు తగ్గని క్రేజ్

## • 2026 ఏడాది క్యాలెండర్లు, డైరీలను పొందేందుకు భక్తులు ఆసక్తి




దేశ విదేశాలల్లోని శ్రీవారి భక్తుల నుండి టీటీడీ డైరీలు, క్యాలెండర్లకు విశేష స్పందన లభిస్తోంది. టీటీడీ ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్లు, డైరీలను పొందేందుకు భక్తులు ఆసక్తి కనబరుస్తున్నారు. శ్రీవారి భక్తుల సౌకర్యార్థం టీటీడీ 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలు, టేబుల్ టాప్ క్యాలెండర్లు, టీటీడీ అనుబంధ ఆలయాల క్యాలెండర్లు అత్యంత ఆకర్షణీయంగా ముద్రించి అందుబాటులో ఉంచింది. ఇక 12 పేజీల క్యాలెండర్ రూ.130, డీలక్స్ డైరీ రూ.150, చిన్న డైరీ రూ.120, టేబుల్ టాప్ క్యాలెండర్ రూ.75, 6 పేజీల 3డి డిజిటల్ క్యాలెండర్ రూ.450, శ్రీవారి పెద్ద క్యాలెండర్ రూ.20, శ్రీ పద్మావతి అమ్మవారి క్యాలెండర్ రూ.20, శ్రీవారు, శ్రీపద్మావతి అమ్మవారి క్యాలెండర్ రూ.15 ధర నిర?యించి టీటీడీ విక్రయిస్తోంది. తెలుగు పంచాంగం క్యాలెండర్ రూ.30 లకు అందుబాటులో ఉంచింది. ఇక టీటీడీ స్థానిక ఆలయాల క్యాలెండర్లు రూ.130లకు విక్రయిస్తోంది. తిరుమల, తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం ఎదురుగా సేల్స్ సెంటర్, శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయం సమీపంలోని ధ్యానమందిరం, శ్రీనివాసం, విష్ణువాసం ప్రాంతాల్లోనూ, తిరుచానూరులో ఉన్న టిటిడి పబ్లికేషన్ స్టాల్స్‌లలో డైరీ లు, క్యాలెండర్లు అందుబాటులో ఉన్నాయి. చెన్నైలోని శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయాలు, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్‌లోని శ్రీవారి ఆలయాలు, ముంబయి, న్యూఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, కర్నూలులోని టీటీడీ కల్యాణ మండపాల్లో కూడా క్యాలెండర్లు, డైరీలు విక్రయిస్తున్నారు. అదేవిధంగా ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం, దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాలతో పాటు టీటీడీ అనుబంధ ఆలయాల్లో భక్తుల కోసం డైరీలు, క్యాలెండర్లను టీటీడీ సిద్ధంగా ఉంచింది. డైరీలు, క్యాలెండర్లు టిటిడి వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో భక్తులకు విక్రయిస్తోంది. భక్తులు డిడి తీసి పంపి కూడా టిటిడి క్యాలెండర్, డైరీలను పొందవచ్చు. ఇందుకోసం కార్యనిర్వహణాధికారి, టిటిడి, తిరుపతి పేరిట ఏదైనా జాతీయ బ్యాంకులో డిడి తీసి కవరింగ్ లెటర్‌తో కలిపి డిప్యూటీ ఈవో, పుస్తక ప్రచురణల విక్రయ విభాగం, ప్రెస్ కాంపౌండ్, కేటీ రోడ్, తిరుపతి అనే చిరునామాకు పంపాల్సి ఉంటుంది. తపాలా శాఖ ద్వారా భక్తులకు టిటిడి క్యాలెండర్, డైరీలను పంపడం జరుగుతుంది. రవాణా ఛార్జీలను అదనంగా తపాలా శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. ఇక క్యాలెండర్, డైరీలకు సంబంధించిన ఇతర సమాచారం కోసం 0877-2264209 నంబర్లలో సంప్రదించవచ్చని టీటీడీ విజ్ఞప్తి చేసింది.



# ప్రజల హృదయాలను గెలిచిన నారపుశెట్టి ఆశయాలను కొనసాగిద్దాం

## ●దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

## ●నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ వెల్లడి

దర్శి (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ స్థానిక గడియార స్తంభం సెంటర్లో మంగళవారం ఎన్టీఆర్ మరియు శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టీడీపీ యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, దర్శి సొసైటీ అధ్యక్షులు కలువకొలను చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ... శ్రీరాములు ప్రజల్లో నుంచి వచ్చిన నాయకుడని, ప్రజల హృదయాలను గెలిచిన నాయకుడని, ఆనాడు కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఎదురించి పోరాడి గెలిచిన ప్రజా నాయకుడన్నారు. అణగారిన వర్గాల నుండి అరాచకాలకు వ్యతిరేకంగా, నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు గుండెల్లో పెట్టుకొని గెలిపించుకున్న నాయకుడు నారపుశెట్టి శ్రీరాములు అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రమంతా ఏకపక్షంగా వైసీపీ నామినేట్ చేసుకొని ఎన్నికలకు రానివ్వకుండా దౌర్జన్యాలు చేస్తుంటే, చైతన్యవంతమైన దర్శి యువత తెలుగుదేశం శ్రేణులు అరాచక శక్తులకు ఎదురొడ్డి పోరాడి పిచ్చయ్యని గెలిపించుకున్నారంటే అది ఇక్కడున్న వారికి పార్టీపై ఉన్న అభిమానమన్నారు. రాబోయే రోజుల్లో దర్శిలో టీడీపీ జెండా ఎగరవేయడం ఖాయమని, శ్రీరాములు స్ఫూర్తితో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరు మండల టీడీపీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షులు చిన్నా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్

ఎమ్మిగనూరు (చైతన్యరథం): ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని కుర్ణి కమ్యూనిటీ హాల్‌లో నందవరం మండలానికి సంబంధించి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. మండలం నుంచి దాదాపు 120పైగా వినతులు వచ్చాయి. ఇందులో ప్రధానంగా కొత్తపెన్షన్లు, ఇళ్లస్థలాలు, ఇళు ్లు, గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీరు, హాలహర్వి నుంచి నందవరం వరకు బీటీ రోడ్డు వంటి సమస్యలపై ఆయా గ్రామనాయకులు, ప్రజలు ఎమ్మెల్యేకు అర్జీలు ఇచ్చారు. అలాగే ముగతి గ్రామానికి చెందిన మహబూబ్ బాషా వేదిక ఎక్కేందుకు చేతకాకపోవటంతో ఎమ్మెల్యే ఆయన దగ్గరకు వచ్చి వినతిపత్రం స్వీకరించారు. గతంలో విద్యుత్ స్తంభం నుంచి కిందపడి తీవ్రంగా గాయపడి దివ్యాంగుడిని అయ్యాయని, అప్పట్లో వైసీపీ ప్రభుత్వం ఆదుకోలేదని తెలిపారు. నందవరం పీఏసీ చైర్మన్ ధర్మాపురం గోపాల్, మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నరాముడు, మండల నాయకులు కాశీం వలి, రైస్‌మిల్లు నారాయణ రెడ్డి, వెంకటరామిరెడ్డి, నాగలదిన్నె ఈరన్న, బ్రహ్మానందరెడ్డి భార్గవ్, వీరేష్, భాస్కర్ పాల్గొన్నారు.



# క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి : ఎమ్మెల్యే డీవీ

బిట్రగుంట (చైతన్యరథం): బోగోలు మండలం కప్పరాలతిప్పలో క్రీడా మైదానం ఏర్పాటుకు అనుమతులు ఇప్పిస్తానని కావలి ఎమ్మెల్యే డీవీ కృషారెడ్డి తెలిపారు. మంగళవారం కప్పరాళ్ల తిప్పలో యూత్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. యువత విద్యతోపాటు ఆటపాటల్లోనూ రాణించాలన్నారు. రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు రూ.70 లక్షల నిధులతో కలెక్టర్కు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. క్రీడల అభివృద్ధికి తన వంతు ప్రోత్సాహాన్ని అందిస్తానన్నారు. అనంతరం బ్యాట్ చేతబట్టి క్రికెట్ ఆడారు.



## ధర్మవరం ఖ్యాతిని దేశమంతా చూసేలా చేశారు

- తోలుబొమ్మల కళాకారిణి డి.శివమ్మకు పరిటాల సునీత, శ్రీరాం అభినందనలు
- రాష్ట్రపతి చేతుల మీదుగా శిల్పగురు అవార్డు అందుకున్న శివమ్మ



ధర్మవరం (చైతన్యరథం): తోలుబొమ్మల కళాకారిణి డి.శివమ్మ ధర్మవరం ఖ్యాతిని దేశమంతా తెలుసుకునేలా చేశారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం మండలం, నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల కళాకారిణి డి.శివమ్మ గారు ప్రఖ్యాత జాతీయ"శిల్పగురు" అవార్డును అందుకున్నారు. 2025, డిసెంబర్ 9వ తేదీన న్యూఢిల్లీ లోని, విజ్ఞాన్ భవన్ లో జరిగిన హస్తకళల జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో శివమ్మ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ నేపథ్యంలో పరిటాల శ్రీరామ్, పరిటాల సునీత అనంతపురం క్యాంప్ కార్యాలయంలో శివమ్మని సత్కరించారు. స్థానిక నాయకులతో కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోలుబొమ్మలాట అన్నది మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు. అయితే కాలక్రమంలో ఈ కళ అంతరించిపోయే ప్రమాదంలో పడిందన్నారు. ఇలాంటి సమయంలో నిమ్మలకుంట వాసులు ఈ కళను మళ్లీ బ్రతికించి ప్రాణం పోశారన్నారు. వంశపారంపర్యంగా దీనిని ఆదాయ వనరుగా చూడకుండా వారు కొనసాగించడం అభినందనీయమన్నారు. ఇప్పటికే తోలుబొమ్మలాటకు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చారన్నారు. ఇప్పుడు శివమ్మ ప్రతిష్టాత్మకమైన శిల్ప గురు అవార్డు అందుకోవడం ధర్మవరం ప్రాంతానికి గర్వకారణంగా ఉందన్నారు.

## టెక్కలి ఇండోర్ మైదానానికి మహర్దశ

- మంత్రి కె.అచ్చెన్నాయుడు చొరవతో క్రీడాకారులకు మౌలిక వసతులు
- గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆటలకు దూరమైన క్రీడాకారులు
- మైదానం అభివృద్ధికి తొలివిడతగా 39లక్షల రూపాయలు మంజూరు



నిమ్మాడ (చైతన్యరథం): గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా అన్ని రంగాలకూ కూటమి ప్రభుత్వం సమున్నత ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా టెక్కలి ఇండోర్ స్టేడియంకు మహర్దశ కల్పించేందుకు నిర్ణయించి, తదనుగుణంగా పనులు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవ కారణంగా.. గతం కన్నా భిన్నంగా ఇప్పటి దాకా ఉన్న నిర్లక్ష్యాన్ని తరిమికొడుతూ.. కొత్త వెలుగు రేఖలు వచ్చే విధంగా ఇండోర్ స్టేడియం పనులకు నిధులు కేటాయించింది. దీంతో ఇక్కడి క్రీడాకారులలో ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం మాటలు చెప్పి పనులు చేయకుండా కాలక్షేపం చేయడం కాదని పాలన అంటే ఇచ్చిన మాట నిలబెట్టుకునే నైజానికి తార్కాణమని చాటిచెబుతూ.. మంత్రి అచ్చెన్న సంకల్పిస్తున్నారు. సంకల్పానికి అనుగుణంగా నారా చంద్రబాబునాయుడును ఒప్పించి నిధులు తీసుకుని వస్తున్నారు. ఇందులో భాగంగా తొలివిడతగా 39లక్షల రూపాయలు మంజూరు చేయించి తన నిబద్ధత చాటుకున్నారు. మొత్తం పనులకు సంబంధించి 75 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు రూపొందించారు. తొలి విడత నిధులతో త్వరలోనే టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే టెక్కలి నియోజకవర్గంలో అభివృద్ధి వెలుగులు ప్రసరిస్తున్నాయి. ఇందులో భాగంగా ఇండోర్ స్టేడియం పనులతో ఇక్కడి క్రీడాకారులలో ఆశలు రేగుతున్నాయి. తమ ఆకాంక్షలకు అనుగుణంగా మంత్రి అచ్చెన్నాయుడు చొరవ తీసుకుంటూ ఎప్పటికప్పుడు ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు తీసుకుని రావడంలో సఫలీకృతం అవుతున్నారని ఇక్కడి నియోజకవర్గ ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ పోస్టర్ ఆవిష్కరణ

రాయచోటి (చైతన్యరథం): వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమానికి సంబంధించిన 'ప్రతిసారి రెండు చుక్కలు – పోలియోపై నిరంతర విజయం' పోస్టర్‌ను అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీఆదర్శ్ రాజేంద్రన్ ఆవిష్కరించారు. పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన ముఖ్యమైన ప్రజారోగ్య కార్యక్రమమని, దీని ప్రధాన లక్ష్యం పోలియోమైలిటిస్ను



పూర్తిగా నిర్మూలించడమేనని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం కింద ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికీ నోటి పోలియో వ్యాక్సిన్ (OPV)ను ఉచితంగా అందజేస్తారని వివరించారు.

## సంక్రాంతికి ఊరెళ్లేవారికి రైల్వే శాఖ గుడ్ న్యూస్

- 2026 జనవరి 4వ తేదీ నుంచి 33 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటన

అమరావతి (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల ప్రజలు అత్యంత ఇష్టంగా జరుపుకునే పండుగ సంక్రాంతి. ఈ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులతో కలిసి ఎంతో సంబరంగా జరుపుకుంటారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ సంక్రాంతి పండుగ సంబరాలు అంబరాన్ని అంటుతాయి. మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకలలో ప్రతీ ఒక్కరూ పాల్గొంటారు.దేశ విదేశాలలో ఉన్నా సరే ఈ సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఇంటికి క్యూ కడతారు. అందుకే సంక్రాంతికి నెల రోజుల ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. ఇక హైదరాబాద్‌లో ఉండేవారు అయితే ఇప్పటికే అన్ని ట్రైన్స్‌లో టికెట్లు బుక్ చేసేసుకున్నారు. దీంతో సంక్రాంతికి టికెట్ దొరకడం కష్టంగా మారింది. మరోవైపు ఆర్టీసీ బస్సులలోనూ సేమ్ సీన్. ఇలాంటి సందర్భంలో పండుగకు సొంతూరు వెళ్లేవారికి భారతీయ రైల్వే తాజాగా మరో గుడ్ న్యూస్ చెప్పింది. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం స్పెషల్ ట్రైన్స్ ను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించినట్లు ప్రకటించింది.

**డిసెంబర్ 14 నుంచి రిజర్వేషన్లు ప్రారంభం**

సంక్రాంతి సందర్భంగా 2026 జనవరి 4వ తేదీ నుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్ నుంచి విజయవాడ మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర ప్రాంతాలకు, అలాగే ఇతర రాష్ట్రాలకు ఈ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక రైళ్లలో 1%AC, 2AC, 3AC, స్లీపర్, జనరల్, సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి అని పేర్కొంది. ఈ రైళ్లకు ముందస్తు రిజర్వేషన్లు 2025 డిసెంబర్ 14వ తేదీ (ఆదివారం) ఉదయం 08.00 గంటల నుండి ప్రారంభమయ్యాయి.



సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు వెళ్లాలనుకునేవారికి రైల్వే శాఖ నుంచి నిరాశ తప్పలేదు. పండుగకు నెల రోజుల సమయం ఉండగానే ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే రైళ్లలో బెర్తులన్నీ నిండిపోయాయి. ప్రస్తుతం ఏ రైలులో రిజర్వేషన్ కోసం ప్రయత్నించినా భారీ వెయిటింగ్ లిస్ట్ కనిపిస్తోంది. కొన్ని రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ కూడా దాటిపోయి 'రిగ్రెట్' అని చూపిస్తుండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఉద్యోగ, వ్యాపారాల హడావిడిలో ముందుగా టికెట్లు బుక్ చేసుకోలేకపోయిన వారు ఇప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విశాఖపట్నం, ఉత్తరాంధ్ర జిల్లాలకు వెళ్లే ప్రయాణికుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. దాదాపు 12 గంటల సుదూర ప్రయాణం కావడంతో ఎక్కువ మంది రైళ్లకు ప్రాధాన్యతనిస్తారు. అయితే రెండు నెలల క్రితమే సాధారణ, ప్రత్యేక రైళ్లలో రిజర్వేషన్లు పూర్తయినట్లు తెలుస్తోంది.

ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి పునరావృతం అవుతుండటంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రైళ్లలో బెర్తులు దొరకని కారణంగా చాలామంది బస్సులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూడాల్సి వస్తోంది.

## కోడి పందాలకు సిద్ధమౌతున్న బరులు



గోదావరి జిల్లాల్లో సంక్రాంతి పండుగ సందడి అప్పుడే మొదలైంది. పందెం రాయుళ్లు కోడి పందాలకు సిద్ధం అవుతున్నారు. ఈ సారి కోట్లలో పందాలు జరగడం ఖాయం అనే వాదన బలంగా వినిపిస్తుంది. ఎక్కడ ఎలా బరులు ఏర్పాటు చెయ్యాలి. ఎవరు ఎవరు సిండికేట్ గా ఉండాలి, వీఐపీలు, పందెం కాసే వారికి ఎలాంటి మర్యాదలు చెయ్యాలి, పందాలు నిర్వహణ ఎలా జరపాలనే అంశాలపై పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. పందెం రాయుళ్లను ఆకట్టుకునేందుకు వినూత్న ప్రయోగాలు, బహుమతులు ఏర్పాటు చేస్తున్నారు.

పశ్చిమగోదావరి జిల్లాలో జరిగే కోడిపందాలకు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, రాయలసీమ, తో పాటు కొంతమంది ఇతర దేశాల నుండి అధిక సంఖ్యలో వస్తుంటారు. ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ ఫుల్ జోష్ మీద ఉంటాదని అంచనా వేస్తున్నారు. పందాలు కోసం కోడి పుంజులను రెడీ చేస్తున్నారు. సంవత్సరం నుండి మకాంలలో పందెం పుంజులను బలిష్టంగా తయారుచేస్తున్నారు. బాదం, జీడిపప్పు, కోడిగుడ్డు, వేట మాంసం, ఆకుకూరలు వేసి బలంగా మేపుతున్నారు. ఉదయం, సాయంత్రం వ్యాయామం చేయిస్తున్నారు. పందెం సమయంలో కోడి పుంజులకు గస రాకుండా ఉండేందుకు నీటి తొట్టెలో ఈత కొట్టిస్తున్నారు.

## నల్లమల అభయారణ్యాల్లో కలకలం...
### పెద్దపులుల భద్రతపై అనుమానాలు

శ్రీశైలం–నాగార్జునసాగర్ టైగర్ రిజర్వ్.. దేశంలోనే అతిపెద్ద పులుల అభయారణ్యాల్లో ఒకటి. అయితే ఇప్పుడు ఇదే అడవి సంచలన ప్రశ్నలకు కేంద్రంగా మారుతోంది. పెద్దపులులు, చిరుతపులుల భద్రతపై అనుమానాలు పెరుగుతున్నాయి. అసలు నల్లమల అడవుల్లో ఏం జరుగుతోంది? వేటగాళ్లు అడవిలోకి చొరబడుతున్నారా? లేదా ఇప్పటికే వ్యవస్థను మోసం చేసే స్థాయికి చేరుకున్నారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నంద్యాల జిల్లా ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని నాగాలూటి రేంజ్‌లో పెద్దపులి కోసం వేసిన ఉచ్చులు లభ్యం కావడంతో అటవీశాఖ ఒక్కసారిగా అప్రమత్తమైంది. అత్యంత దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో, అంతర్జాతీయ స్థాయి నాణ్యత కల ఉచ్చులు ఎలా చేరాయి? పగడ్బందీ గస్తీ, చీమ చిటుకుమన్న ఉన్నతాధికారులకు తెలిసే సాంకేతిక పరిజ్ఞానం మధ్య వేటగాళ్లు ఎలా చొరబడ్డారు? ఇది సాధారణ వేటా? లేక పెద్ద ముఠా వెనుక ఉన్నదా?.. ఈ అంశాలపై లెక్క తేల్చేందుకు ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. నల్లమల అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. నాగార్జునసాగర్–శ్రీశైలం టైగర్ రిజర్వ్ అంతటా గస్తీని మరింత కట్టుదిట్టం చేశారు.పది రోజుల క్రితమే.. పెద్దపులిని చంపి గోళ్లు తీసుకెళ్లి.. హై సొసైటీ వ్యక్తులకు విక్రయించిన కేసులో ఏడుగురు నిందితులను అటవీశాఖ అరెస్టు చేసింది. అమ్మినవారితో పాటు కొనుగోలు చేసిన వారినీ అదుపులోకి తీసుకున్నారు. ఇప్పుడు లభ్యమైన ఉచ్చులకు.. ఈ కేసుతో సంబంధం ఉందా? లేదా ఇంకా పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తోందా? అన్నది చర్చనీయాంశంగా మారింది. గతంలో నల్లమలలో పెద్దపులులు, చిరుతపులుల మృతుల వెనుక వేటగాళ్ల హస్తం ఉందా అనే అనుమానాలు అప్పుడే



వ్యక్తమయ్యాయి. ఇప్పుడు అదే అనుమానాలకు ఉచ్చుల లభ్యం మరింత బలం చేకూరుస్తోంది. నల్లమల అభయారణ్యంలో పెద్దపులులు, చిరుతపులుల మనుగడకు నిజంగానే ప్రమాదం పొంచి ఉందా? అడవిలో అడుగడుగునా నిఘా ఉన్నా వేటగాళ్లు ఆధునిక సాంకేతికతతో అటవీశాఖ కళ్లకు గంతలు కడుతున్నారా? ఈ కోణంలోనే అటవీశాఖ అధికారులు..వేటగాళ్లపై మళ్లీ నిఘా పెంచారు. వారి కదలికలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.

చైతన్యరథం



### నేషనల్ హెరాల్డ్ కేసులో

## సోనియా, రాహుల్‌కు బిగ్ రిలీఫ్

ఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఊరట దక్కింది. నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జ్‌షీట్‌ను ఈడీ అధికారులు దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ కేసును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. నేషనల్ హెరాల్డ్ కేసులో కొత్తగా నమోదైన ఎఫ్ఐఆర్‌తో వచ్చే సమస్యలను పరిగణనలోకి తీసుకోవడానికి ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తు ఏ ఎఫ్ఐఆర్ ఆధారంగా విచారిస్తున్నారని ప్రశ్నించింది. కేవలం ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. ఈ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర నిందితులు ఈ దశలో ఎఫ్ఐఆర్ కాపీని పొందేందుకు అర్హులు కారని కూడా న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే, ఈ విషయంలో తదుపరి దర్యాప్తు కొనసాగించడానికి ఈడీ అధికారులకు అనుమతి ఇచ్చింది. ఈ కేసు బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి చేసిన ప్రైవేట్ ఫిర్యాదు, మేజిస్ట్రేట్ సమన్ల ఆదేశాలసారంగా పరిగణనలోకి తీసుకున్నట్లు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ప్రస్తావించింది. ఎఫ్ఐఆర్ నుంచి కాదని ఈ క్రమంలో విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది.

### మెస్సీ కార్యక్రమంలో గందరగోళం..

## బెంగాల్ మంత్రి రాజీనామా

అర్జెంటీనా ఫుట్ బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీ ఇటీవల భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. మొదట అతడు కోల్‌కతా చేరుకున్నాడు. అయితే కోల్‌కతాలో మెస్సీ కార్యక్రమం గందరగోళంగా మారింది. సరైన ఏర్పాట్లు చేయక పోవడంతో ప్రేక్షకులు, మెస్సీ అభిమానులు విధ్వంసానికి దిగారు. ఈ ఘటన పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి పెద్ద మచ్చగా నిలిచిపోయింది. ఈ ఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ బెంగాల్ క్రీడాశాఖ మంత్రి అరూప్ బిస్వాస్ తాజాగా రాజీనామా చేశారు. వెంటనే ఆయన రాజీనామాను సీఎం మమత బెనర్జీ ఆమోదించారు. 13వ తేదీన జరిగిన ఘటనపై విచారణ కోసం ఇప్పటికే బెంగాల్ ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఘటన జరిగిన రోజునే క్రీడాకారులకు మమత క్షమాపణలు చెప్పారు. ఈవెంట్ ఏర్పాటు చేసిన ఆర్గనైజర్లను బెంగాల్ పోలీసులు అరెస్టు చేశారు. అలాగే మెస్సీ కార్యక్రమంలో గందరగోళం, విధ్వంసంపై పశ్చిమబెంగాల్ ప్రభుత్వం డీజీపీ రాజీవ్ కుమార్, బిధన్ నగర్ సీపీ ముఖేష్ కుమార్, యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజేష్‌కుమార్ సిన్హాలకు షోకాజ్ నోటీస్ జారీ చేసింది. కార్యక్రమం జరిగిన రోజున తన విధులు, బాధ్యతలలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు డీసీపీ అనీష్ సర్కార్‌పై ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు ప్రారంభించింది.

### హిజాబ్ వివాదం..

## స్పందించిన దంగల్ నటి



బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ఓ మహిళ హిజాబ్ లాగడంపై వివాదం కొనసాగుతుంది. ఈ ఘటనపై తాజాగా దంగల్ నటి జైరా వసీమ్ స్పందించారు. ఒక మహిళ గౌరవ, మర్యాదలు ఆట వస్తువులు కాదంటూ నితీశ్‌ను ఉద్దేశిస్తూ పలు విమర్శలు చేశారు. 'ఒక మహిళ గౌరవ, మర్యాదలు ఆట వస్తువులు కావు. ముఖ్యంగా బహిరంగ వేదికలపై మహిళ హిజాబ్ను అంత తేలిగ్గా లాగడమే కాకుండా.. ఆయన నిర్లక్ష్యంగా నవ్వడం చూసి ఓ మహిళగా ఆగ్రహం కలిగించింది. అధికారం హద్దులు ఉల్లంఘించడానికి అనుమతి కాదు' అని ఎక్స్ రాసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆ మహిళకు బిహార్ సీఎం బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దీనికి నీతీక్‌ను ట్యాగ్ చేశారు. పట్నాలో ప్రభుత్వ కార్యక్రమంలో ఓ మహిళకు నీతీశ్ చేతులమీదుగా ఆయుష్ సర్టిఫికెట్ను అందజేశారు. ఈ క్రమంలో ఆమె హిజాబ్ను నీతీశ్ లాగేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుండగా.. ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక, నీతీశ్ మానసిక పరిస్థితి సరిగా లేదంటూ ఆర్జేడీ విమర్శించింది. కాంగ్రెస్ కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. నితీశ్ తక్షణమే రాజీనామా చేయాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేసింది.

# లోక్‌సభలో ఎంజీ నరేగా రద్దు బిల్లు

- గాంధీ ఆదర్శాలకు అవమానమన్న రాహుల్
- చట్టాన్ని బలహీనం చేస్తున్నారన్న ప్రియాంక



ఢిల్లీ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని (ఎంజీ నరేగా) రద్దు చేస్తూ దాని స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన 'వికసిత్ భారత్ రోజ్ గార్, ఆజీవికా హామీ మిషన్ (గ్రామీణ్) (వీబీ–జీ రామ్ జి) బిల్లు– 2025'ను కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఇది ఎంజీ నరేగా చట్టాన్ని బలహీనపర్చడమేనని దుయ్యబట్టారు. "ప్రభుత్వ పథకాల పేర్లను మార్చడం అనేది చాలా ఖర్చుతో కూడుకున్న పని అయినా కేంద్రం మారుస్తూనే ఉంది. పథకాల పేర్లను మార్చడం అంటే మోదీ ప్రభుత్వానికి ఎందుకంత ఇష్టమో అర్థం కావట్లేదు. ఎంజీ నరేగా చట్టం పేద ప్రజలకు 100 రోజుల ఉపాధి హామీ కల్పిస్తోంది. ఈ కొత్త బిల్లుతో ప్రస్తుత చట్టాన్ని బలహీనపర్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ బిల్లులో ఒకటో, రెండో కొత్త విషయాలు చేర్చారు. పని దినాలను పెంచారు. అంతేగానీ.. వేతనాన్ని పెంచారా?" అని ప్రియాంక ప్రశ్నించారు. "గతంలో గ్రామ పంచాయతీలు ఈ పథకం కింద పని చేయించేవి. ఇప్పుడు కొత్త బిల్లుతో పంచాయతీలకు ఆ హక్కును దూరం చేస్తున్నారు. ఇక, ఈ బిల్లుతో ఉపాధి హామీ పథకంపై కేంద్రం నియంత్రణను పెంచి, నిధులను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరి ఇష్టానుసారంగానో బిల్లులను ఆమోదించుకుంటామంటే కుదరదు. ఈ బిల్లును తక్షణమే కేంద్రం ఉపసంహరించుకోవాలి" అని కాంగ్రెస్ ఎంపీ అన్నారు. ప్రియాంక మాట్లాడుతుండగా.. ట్రెజరీ బెంచ్లో కొందరు 'ఫ్యామిలీ' అంటూ వ్యాఖ్యలు చేశారు. దీనికి ఆమె స్పందిస్తూ.. "మహాత్మాగాంధీ మా కుటుంబానికి చెందిన వ్యక్తి కాదు కానీ, మా కుటుంబసభ్యుడితో సమానం. గాంధీజీని యావత్ దేశం అలాగే భావిస్తోంది" అని కౌంటర్ ఇచ్చారు. అనంతరం టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ మాట్లాడుతూ రాముడి పేరుతో కేంద్రం దోపిడీకి పాల్పడుతోందని దుయ్యబట్టారు. ఉద్దేశపూర్వకంగా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే, విపక్షాల ఆరోపణలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తిప్పికొట్టారు. మహాత్మాగాంధీ అంటే తమకు ఎంతో గౌరవమని, ఆయన సిద్ధాంతాలను తమ ప్రభుత్వం పాటిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వాల కంటే మోదీ సర్కారు ఎంతో కృషి చేసిందని తెలిపారు. పేదల సంక్షేమం, ఉపాధి పెంపు కోసమే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ బిల్లుపై లోక్సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. కేంద్రం తీరును నిరసిస్తూ విపక్షాలు వెల్లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టాయి. అనంతరం గాంధీజీ ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ సభ నుంచి వాకౌట్ చేశాయి. మరోవైపు గాంధీ ఆదర్శాలకు అవమానమని రాహుల్‌గాంధీ విమర్శించారు.

# హత్యాచారం కేసు..క్షమాభిక్ష తిరస్కరించిన రాష్ట్రపతి



రెండేళ్ల బాలికను అపహరించి, ఆపై హత్యాచారానికి పాల్పడిన ఘటనలో నిందితుడి క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి దౌపది ముర్ము తిరస్కరించారు. ఆమె దేశాధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తిరస్కరణకు గురైన వాటిలో ఇది మూడో క్షమాభిక్ష పిటిషన్‌గా నిలిచింది. మహారాష్ట్ర జల్నా నగరంలోని ఇందిరానగర్ ప్రాంతంలో.. 2012లో అశోక్ ఘుమారే అనే వ్యక్తి రెండేళ్ల చిన్నారిని చాక్లెట్ ఇస్తానని ప్రలోభపెట్టి కిడ్నాప్ చేశాడు. తర్వాత ఆమెపై అత్యాచారానికి పాల్పడి, చివరకు ఆ పసికందును హతమార్చాడు. ఈ కేసుపై విచారణ చేపట్టిన ట్రయల్ కోర్టు.. నిందితుడైన అశోక్‌కు మరణ శిక్ష విధిస్తూ 2015 సెప్టెంబర్ 15 తీర్పునిచ్చింది. దీనిని 2016 జనవరిలో బాంబే హైకోర్టు సమర్థించింది. ఆ తర్వాత.. సుప్రీం న్యాయస్థానంలో ఈ కేసు విచారణకు రాగా 2019 అక్టోబర్ 03న అతడిపై మరణ శిక్షను ధృవీకరిస్తూ.. నిందితుడు తన లైంగిక వాంఛ తీర్చుకోవడం కోసం సామాజిక, చట్టపరమైన నిబంధలను ఉల్లంఘించాడని పేర్కొంది. ఈ విషయమై అశోక్ ఘుమారే.. క్షమాభిక్ష కోరుతూ రాష్ట్రపతికి పిటిషన్ వేసినట్టు రాష్ట్రపతి భవన్ వెల్లడించింది. అయితే ఆ పిటిషన్‌ను దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము తిరస్కరించారని అధికారులు తెలిపారు. దీంతో నిందితునికి మరణశిక్ష ఖాయమైనట్టైంది.

# లూథ్రా బ్రదర్స్ అరెస్ట్



గోవాలోని అర్పోరా ప్రాంతంలో డిసెంబర్ 6న జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 25 మంది మరణించిన ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. 'బిర్చ్ బై రోమియో లేన్' నైట్‌క్లబ్ యజమానులు సౌరభ్, గౌరవ్ లూథ్రా సోదరులను థాయ్‌లాండ్ పోలీసులు అదుపులోకి తీసుకుని, డిసెంబర్ 16న భారత్‌కు డిపోర్ట్ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే థాయ్‌లాండ్‌లోని పుకెట్‌కు పారిపోయిన లూథ్రా సోదరులను ఇంటర్‌పోల్ బ్లూ కార్నర్ నోటీసు ఆధారంగా థాయ్ అధికారులు అరెస్ట్ చేశారు. భారత పాస్‌పోర్టులను రద్దు చేసిన తర్వాత డిపోర్టేషన్ ప్రక్రియ వేగవంతమైంది. బ్యాంకాక్ నుంచి ఢిల్లీకి చేరుకున్న వారిని గోవా పోలీసులు అదుపులోకి తీసుకుని, ఇవాళ పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అక్కడ నుంచి ట్రాన్జిట్ రిమాండ్ తీసుకుని గోవాకు తరలించే అవకాశం ఉంది.ప్రమాదానికి కారణం క్లబ్‌లో జరిగిన ఫైర్ షో సమయంలో ఫైర్‌వర్క్స్ వల్ల మంటలు వ్యాపించడమే అని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఎమర్జెన్సీ ఎగ్జిట్లు లేకపోవడం, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడం వల్ల పరిస్థితి మరింత దిగజారింది. మృతుల్లో ఐదుగురు పర్యాటకులు కాగా, మిగతావారు స్టాఫ్ సభ్యులు.ఈ ఘటనపై గోవా ప్రభుత్వం మాజిస్టీరియల్ ఎంక్వైరీ ప్రకటించింది. ఇప్పటికే క్లబ్ మేనేజర్‌తో పాటు మరో ఐదుగురిని అరెస్ట్ చేశారు. లూథ్రా సోదరులపై కల్పబుల్ హోమిసైడ్, నిర్లక్ష్యం నిబంధనల కింద కేసు నమోదైంది. దర్యాప్తు కొనసాగుతోంది.

### బీజాపూర్‌లో 34 మంది మావోయిస్టుల లొంగుబాటు

చర్ల: చత్తీస్‌ఘఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎస్పీ డాక్టర్ జితేంద్ర కుమార్‌యాదవ్, సీఆర్పీఎఫ్ డీఐజీ ఎదుట మంగళవారం 34 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిపై మొత్తం రూ.84 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. మావోయిస్టులు ఇక హింస మార్గాన్ని విడనాడక తప్పదన్నారు.

### 7.71 లక్షల కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లు

గతేడాది ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం సత్ఫలితాలను ఇస్తోంది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 24.35 లక్షల కుటుంబాలు లబ్ధి పొందగా... వారిలో 7.7 లక్షల కుటుంబాలకు జీరో బిల్లు వచ్చినట్లు కేంద్రం పార్లమెంట్‌కు వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ రాజ్యసభకు మంగళవారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. రూఫ్‌టాప్ సోలార్‌ను ప్రోత్సహించే ఉద్దేశంతో కేంద్రం 2024 ఫిబ్రవరిలో ఈ పథకాన్ని తీసుకొచ్చింది. 2026–27 నాటికి మొత్తం కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చడం దీని లక్ష్యం.

# చూస్తుండగానే కబడ్డీ ప్లేయర్‌ను కాల్చి చంపారు

### మొహాలీలో విషాద ఘటన



పంజాబ్‌లోని మొహాలీలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రముఖ కబడ్డీ ప్లేయర్, ప్రమోటర్ అయిన రాణా బాలచౌరియాని దుండగులు దారుణంగా కాల్చి చంపారు. కబడ్డీ టోర్నమెంట్ మధ్యలోనే ప్రేక్షకులు చూస్తుండగా దుండగులు కాల్పులు జరిపి హతమార్చారు. ఈ దారుణ ఘటన వందల మంది ప్రేక్షకుల సమక్షంలో జరగడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురైయ్యారు. కాగా, ఈ హత్య ప్రముఖ పంజాబీ గాయకుడు సిద్దూ మూస్ వాలా హత్యకు ప్రతీకారంగా జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. మొహాలీలో సోమవారం సాయంత్రం కబడ్డీ టోర్నమెంట్ జరుగుతుంది. ప్రేక్షకులు ఆటను ఎంతో ఆసక్తితో తిలకిస్తున్నారు. అంతలోనే కాల్పుల శబ్దం వినిపించింది.. అదే సమయంలో కబడ్డీ ప్లేయర్ రాణా బాలచౌరియాపై దుండగులు దాడి చేసి.. అనంతరం కాల్చి చంపారు. అభిమానులమని వచ్చి సెల్ఫీ తీసుకుంటామని కాల్పులు జరిపారని మొహాలీ ఎస్పీ హర్మన్ దీప్‌సింగ్ హన్స్ తెలిపారు.

# ఉగ్రదాడి నిందితుడికి హైదరాబాద్‌లో మూలాలు!

ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండి బీచ్‌లో డిసెంబర్ 14న జరిగిన ఉగ్రదాడిలో 15 మంది మరణించగా, 40 మందికి పైగా గాయపడ్డారు. యూదుల హనుక్కా వేడుకలను లక్ష్యంగా చేసుకుని తండ్రీకొడుకులు సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24) కాల్పులు జరిపారు. సాజిద్ ఘటనా స్థలంలోనే పోలీసుల కాల్పుల్లో మరణించగా, నవీద్ గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందినవాడు కావడం ఇప్పుడు సంచలనంగా మారింది. తెలంగాణ డీజీపీ కార్యాలయం కూడా దీనిపై ప్రకటన చేసింది. బీకాం చదివిన సాజిద్ 1998లో స్టూడెంట్ వీసాపై ఆస్ట్రేలియాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. ఆ తర్వాత యూరోపియన్ సంతతికి చెందిన మహిళను వివాహం చేసుకున్నాడు. నవీద్ ఆస్ట్రేలియాలోనే జన్మించిన పౌరుడు. సాజిద్ వద్ద హైదరాబాద్ నుంచి జారీ చేసిన భారత్ పాస్‌పోర్ట్ ఉన్నట్టు ఆస్ట్రేలియా, ఫిలిప్పీన్స్ అధికారులు గుర్తించారు. దాడికి ముందు నవంబర్‌లో తండ్రీకొడుకులు ఫిలిప్పీన్స్‌కు వెళ్లి వచ్చారు. అక్కడ ఐసిస్ సంబంధిత ప్రాంతాల్లో శిక్షణ తీసుకున్నారనే అనుమానాలు




ఉన్నాయి. వారి వాహనంలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్‌లు, హోమ్‌మేడ్ ఐసిస్ జెండాలు లభ్యమయ్యాయి. దాడి ఐసిస్ భావజాలం ప్రేరేపితమని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. ఈ ఘటనపై భారత నిఘా సంస్థలు సాజిద్ కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తున్నాయి. విషయం తెలిసిన హైదరాబాద్‌లోని అతడి బంధువులు షాక్‌కు గురయ్యారు. దర్యాప్తు కొనసాగుతోంది. తాజాగా అందుతోన్న సమాచారం ప్రకారం ఆస్ట్రేలియాకు వలస వెళ్లిన తర్వాత సాజిద్ అక్రమ్ ఆరుసార్లు

- 27 ఏళ్ల క్రితం స్టూడెంట్ వీసాపై ఆస్ట్రేలియాకు..
- ఐసిస్‌తో సంబంధాలున్నట్లు అనుమానాలు

ఇండియాకు వచ్చినట్లు గుర్తించారు. ఆస్తి విషయాలతో పాటు తల్లిదండ్రులను చూడటానికి సాజిద్ అక్రమ్ హైద రాబాద్ వచ్చినట్టు తెలుస్తోంది. అయితే తండ్రి చనిపోయిన సమయంలో భారతదేశానికి సాజిద్ రాలేదని పోలీసులు చెబుతున్నారు. సాజిద్ అక్రమ్ ఐఎస్ఐఎస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు కలిగి ఉన్నట్లు కుటుంబసభ్యులకు తెలియదని పోలీసులు అంటున్నారు. సాజిద్ అక్రమ్, అతని కుమారుడు నవీద్ ఉగ్రవాదం వైపు వెళ్లడానికి స్థానిక ప్రభావం లేదని గుర్తించారు. 1998 సమయంలో సాజిద్ అక్రమ్‌పై భారతదేశంలో ఎటువంటి కేసులు లేవని పోలీసులు అంటున్నారు.



## కూలిన స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ

బ్రెజిల్‌లోని గ్వాయిబా నగరంలో తుపాను సృష్టించిన బీభత్సానికి అక్కడి 'స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ' కూలిపోయింది. బలమైన గాలుల కారణంగా 24 మీటర్ల(78 అడుగులు) ఎత్తున్న విగ్రహం తొలుత వంగి ఆ తర్వాత నేలకొరిగిందని అక్కడి అధికారులు వెల్లడించారు. అయితే.. ప్రతిమ కూలిపోతున్న దృశ్యాలు ప్రస్తుతం.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రియో గ్రాండే డో సుల్ మెట్రోపాలిటన్ ప్రాంత భాగమై న పోర్టో అలెగ్రే సమీపంలోని గ్వాయిబాలో సోమవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. విగ్రహం కూలిపోయే సమయంలో దాని తల ముక్కలయింది. విగ్రహం మొత్తం 40 మీటర్లు (114 అడుగులు) ఉండగా.. స్థానిక నివేదికల ప్రకారం.. 24 మీటర్లు గా కొలిచే పైభాగం ప్రతిమ మాత్రమే ఛిద్రమైందని, 11 మీటర్లు(36 అడుగులు) పీఠభాగం ఏమాత్రం చెక్కు చెదరలేదని అధికారులు పేర్కొన్నారు. అయితే.. ఆ సమయంలో అక్కడ పలు వాహనాలను పార్క్ చేసినట్టు తెలుస్తోంది. స్థానిక అధికారులు వెంటనే ప్రతిస్పందించడంతో అదృష్టవశాత్తూ ఎవరికీ ఏమీ కాలేదు. 'స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ' విగ్రహం కూలిపోవడంతో..దీనిపై అంత ర్గత దర్యాప్తు చేపట్టారు. విగ్రహం కూలడానికి తీవ్రమైన వాతావరణ పరిస్థితులే కారణమా లేక ఇతర అంశాలు ఏమైనా ప్రభావం చూపాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతుందని అధికారులు వివరించారు.

# రూ.90 వేల కోట్లు చెల్లించాల్సిందే..

❑ బీబీసీపై ట్రంప్ పరువునష్టం దావా

అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా 2021లో ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుడు అర్థం వచ్చేలా మార్చేసిన బీబీసీ చిక్కుల్లో పడిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ సంస్థపై ట్రంప్ పరువు నష్టం దావా వేశారు. తన ప్రసంగాన్ని సవరించి ప్రజలను తప్పుదారి పట్టించిందని ఆరోపిస్తూ.. 10 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.90 వేల కోట్లు) నష్టపరిహారం డిమాండ్ చేశారు. మియామిలోని ఫెడరల్ కోర్టులో 46 పేజీలతో ఈ దావా వేశారు. శాంతియుత నిరసనలకు పిలుపునిచ్చిన తన ప్రసంగాన్ని రెండుచోట్ల సవరించి ఉద్వేగభరితంగా మార్చారని ట్రంప్ ఆరోపించారు. తన పరువుకు నష్టం కలిగించడంతో






పాటు ఫ్లోరిడా చట్టాలను ఉల్లంఘించి అన్యాయమైన వ్యాపార విధానాలు పాటిస్తోందని అందులో వాదించారు. ఈ రెండు ఆరోపణలపై ఒక్కొక్క దానికి 5 బిలియన్ డాలర్ల చొప్పున నష్టపరిహారం డిమాండ్ చేశారు. 2021 జనవరి 6న వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌పై తన మద్దతుదారులు దాడులు చేసిన సందర్భంగా ట్రంప్ సుమారు గంట పాటు ప్రసంగించారు. దీనిని తన పనోరమ డాక్యుమెంటరీలో బీబీసీ తప్పుగా మార్చి ప్రసారం చేసింది. అందులో 'క్యాపిటల్ హిల్ వెళ్తుతున్నాం. మీతో పాటు నేనూ అక్కడికి వస్తున్నా. మనం పోరాడదాం. ఘోరంగా పోరాడదాం' అన్నట్లుగా ఉంది. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ట్రంప్ ఒత్తిడి నేపథ్యంలో.. బీబీసీకి ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవీ, న్యూస్ చీఫ్ టర్నెస్ డెబోరా రాజీనామా చేయాల్సి వచ్చింది.

# మొరాకో దేశంలో వరద బీభత్సం

**- 37 మంది మృత్యువాత**

మొరాకో దేశంలో వరద బీభత్సం సృష్టిస్తోంది. తీరప్రాంత నగరమైన సాఫీలో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు సంభవించడంతో సుమారు 37 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో జనం గాయపడ్డారు. ఈ ప్రవాహంలో దాదాపు 70 గృహాలు, వ్యాపార సంస్థలు నీట మునిగాయి. ఆదివారం సాయంత్రం గంటపాటు ఏకధా టిగా కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించా యని అక్కడి అధికారులు వెల్లడించారు. ఈ వరద ధాటికి ఆ దేశ రాజధాని రబాత్‌కు దక్షిణంగా 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న అట్లాంటిక్ తీరప్రాంత నగరంలో అనేక వాహనాలు ప్రవాహంలో కొట్టుకుపోయా యి. వరద నీరు రహదారిపై పారడంతో పలుచోట్ల రోడ్లు దెబ్బతిన్నా యి. టౌటొవాన్, టింఘిర్ తదితర నగరాల్లోనూ వరదల కారణంగా భారీ నష్టం వాటిల్లినట్టు తెలుస్తోంది. అగ్నిమాపక, అత్యవసర సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. అయితే.. రాబోయే రెండురోజుల్లో దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో అక్కడి అధికార యంత్రాంగం స్కూళ్లకు మూడురోజుల పాటు సెలవు ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.



# మెక్సికోలో కుప్పకూలిన విమానం: ఏడుగురి మృతి

మెక్సికోలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ఫ్లైట్ ల్యాండింగ్ చేసేందుకు యత్నిస్తున్న సమయంలో సాకర్ మైదానంలో జరిగిన ఈ దుర్ఘటనలో ఏడుగురు మృతిచెందారు. మెక్సికో నగరానికి సమీపంలో ఉన్న టోలుకా ఎయిర్‌పోర్ట్‌కు పరిసర ప్రాంతమైన శాన్‌మాటియో అటెన్కోలో ఓ చిన్న ప్రైవేట్ విమానం కూలిపోవడంతో ఈ ఘటన జరిగిందని అక్కడి అధికారులు తెలిపారు. మెక్సికో తీరం వెంబడి ఉన్న అకాపుల్కో నుంచి 8 మంది ప్రయాణికులు, ఇద్దరు సిబ్బందితో ఫ్లైట్ బయల్దేరింది. సాకర్ మైదానంలో ల్యాండ్ చేసేందుకు ప్రయత్నించే క్రమంలో సమీపంలోని ఓ వ్యాపార సంస్థ మెటల్ పైకప్పును ఢీకొట్టింది. దీంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. అయితే.. ప్రమాదం అనంతరం 7 మృతదేహాలను మాత్రమే గుర్తించారు అధికారులు. మిగిలిన ముగ్గురి ఆచూకీ తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదని అధికారులు చెప్పారు. దీనిపై దర్యాప్తు చేపట్టారన్నారు. ప్రమాద సమయంలో మంటలు చెలరేగడంతో సమీప ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు తెలిపారు.





# కామెరూన్ గ్రీన్‌కు భారీ ధర

- రూ. 25.20 కోట్లకు కోల్‌కతా సొంతం
- అత్యధిక ధర పలికిన విదేశీ ప్లేయర్‌గా రికార్డు
- అన్‌క్యాప్‌డ్ ఆల్‌రౌండర్లకు జాక్‌పాట్
- ప్రశాంత్ వీర్, కార్తీక్ శర్మకు రూ.14.20 కోట్లు చొప్పున పెట్టిన చెన్నై



కామెరూన్ గ్రీన్- రూ.25.20 కోట్లు (కేకేఆర్) - మతీశ పతిరన- రూ.18 కోట్లు (కేకేఆర్) - కార్తీక్ శర్మ - రూ. 14.20 కోట్లు (సీఎస్‌కే) - ప్రశాంత్ వీర్ - రూ. 14.20 కోట్లు (సీఎస్‌కే)

ఐపీఎల్ 2026 మినీ వేలం ముగిసింది. ఊహించినట్లుగానే ఆస్ట్రేలియా బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ భారీ ధర పలికాడు. కనీస ధర రూ.2 కోట్లు ఉన్న అతడి కోసం తొలుత కోల్‌కతా నైట్‌రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ పోటీపడ్డాయి. మధ్యలో సీఎస్కే కూడా రేసులో నిలిచింది. చివరకు కోల్‌కతా రూ.25.20 కోట్లతో గ్రీన్ ను కొనుగోలు చేసింది. ఐపీఎల్లో అత్యధిక ధర పలికిన విదేశీ ప్లేయర్‌గా గ్రీన్ రికార్డు సృష్టించాడు. అంతకుముందు 2024లో ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్‌ను కేకేఆర్ రూ.24.75 కోట్లు వెచ్చించి సొంతం చేసుకుంది. ఇప్పుడు ఆ రికార్డును గ్రీన్ తిరగరాశాడు. ఓవరాల్‌గా ఐపీఎల్ చరిత్రలో కామెరూన్ గ్రీన్‌ది మూడో అత్యధిక ధర. రిషబ్ పంత్ (రూ.27 కోట్లు, ఎల్ఎస్‌జీ), శ్రేయస్ అయ్యర్ (రూ.26.75 కోట్లు, పంజాబ్ కింగ్స్) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. శ్రీలంక పేసర్ మతీశ పతిరన కూడా వేలంలో జాక్‌పాట్ కొట్టాడు. కనీస ధర రూ.2 కోట్లతో వేలానికి వచ్చిన అతడి కోసం తొలుత ఢిల్లీ, లక్నో పోటీపడ్డాయి. మధ్యలో ఎంట్రీ ఇచ్చిన కేకేఆర్ రూ.18 కోట్లకు అతడిని కొనుగోలు చేసింది.

అన్‌క్యాప్‌డ్ ఆల్రౌండర్లు కూడా జాక్‌పాట్ కొట్టారు. కనీస ధర రూ.30 లక్షలతో వేలంలోకి వచ్చిన ప్రశాంత్ వీర్‌ను దక్కించుకోవడం కోసం లక్నో, ముంబయి, చెన్నై, రాజస్థాన్ పోటీపడ్డాయి. చివరకు ప్రశాంత్‌ను రూ.14.20 కోట్లకు సీఎస్కే సొంతం చేసుకుంది. కార్తీక్ శర్మ కూడా అనుహ్య ధర పలికాడు. అతడి కోసం కేకేఆర్, చెన్నై, హైదరాబాద్ పోటీపడ్డాయి. ఆఖరకు సీఎస్కే రూ.14.20 కోట్లకు కార్తీక్‌ను దక్కించుకుంది. మరో అన్‌క్యాప్‌డ్ ఆల్ రౌండర్ ఆకిబ్ దార్‌ను రూ.8.40 కోట్లకు ఢిల్లీ సొంతం చేసుకుంది.

ఇంగ్లాండ్ బ్యాటర్ లియామ్ లివింగ్ స్టోన్ ను రూ.13 కోట్లకు సన్‌రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేసింది. బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్‌ను రూ.9.20 కోట్లకు కోల్‌కతా దక్కించుకుంది. ఆస్ట్రేలియా బ్యాటర్ ఇంగ్లిస్ కోసం.. లక్నో, హైదరాబాద్ పోటీపడ్డాయి. చివరికి రూ.8.60 కోట్లకు లక్నో తీసుకుంది. భారత అన్‌క్యాప్‌డ్ ఆల్రౌండర్ ఆకిబ్ దార్‌ను రూ.8.40 కోట్లకు ఢిల్లీ సొంతం చేసుకుంది. టీమ్ ఇండియా స్పిన్నర్ రవి బిష్ణోయ్‌ని రూ.7.20 కోట్లకు రాజస్థాన్ దక్కించుకోగా.. వెస్టిండీస్ బౌలింగ్ ఆల్రౌండర్ జేసన్ హోల్డర్‌కు గుజరాత్ టైటాన్స్ రూ.7 కోట్లు వెచ్చించింది. భారత బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ కూడా రూ.7 కోట్ల ధర పలికాడు. అతడిని ఆర్సీబీ కొనుగోలు చేసింది.

సౌతాఫ్రికా బ్యాటర్ డేవిడ్ మిల్లర్‌ను అతడి కనీస ధర రూ.2 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది. సౌతాఫ్రికా వికెట్‌కీపర్, బ్యాటర్ క్వింటన్ డికాక్‌ను కనీస ధర రూ.కోటికి ముంబయి ఇండియన్స్ కొనుగోలు చేసింది. ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ డకెట్‌ను రూ.2 కోట్లకు ఢిల్లీ దక్కించుకుంది. కివీస్ ప్లేయర్ ఫిన్ అలెన్‌ను రూ.2 కోట్లకు కేకేఆర్ తీసుకుంది. శ్రీలంక ఆల్రౌండర్ వానిందు హసరంగను రూ.2 కోట్లకు లక్నో సూపర్ జెయింట్స్ సొంతం చేసుకుంది.

సౌతాఫ్రికా పేసర్ అన్రిచ్ నోకియాను రూ.2 కోట్లకు లక్నో తీసుకుంది. న్యూజిలాండ్ బ్యాటర్ జాకబ్ డఫీని రూ.2 కోట్లకు ఆర్సీబీ కొనుగోలు చేసింది. వెస్టిండీస్ ప్లేయర్ అకీల్ హొసేన్‌ను రూ.2 కోట్లతో చెన్నై సూపర్ కింగ్స్ దక్కించుకుంది. ఆంధ్ర పేసర్ పృథ్వీ రాజ్ యర్రాను రూ.30 లక్షల కనీస ధరకు గుజరాత్ టైటాన్స్ సొంతం చేసుకుంది.పృథ్వీ షాను రూ.75 లక్షలకు ఢిల్లీ క్యాపిటల్స్ సొంతం చేసుకుంది. హైదరాబాద్ ఆటగాడు అమన్ రావు పేరాలను రూ.30 లక్షలకు రాజస్తాన్ రాయల్స్ తీసుకుంది. లుంగి ఎంగిడిని రూ.2 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది. రాహుల్ చాహర్‌ను రూ.5.20 కోట్లకు సీఎస్కే సొంతం చేసుకుంది. ఆసీస్ బౌలర్ బెన్ ద్వార్షుయిస్ను రూ.4.40 కోట్లకు పంజాబ్ దక్కించుకుంది. ఆకాష్ దీప్, మాట్ హెన్రీలను కేకేఆర్, సీఎస్కే కొనుగోలు చేశాయి. రూ.2 కోట్ల కనీస ధరకే దక్కించుకున్నాయి. కివీస్ ఆల్రౌండర్ రచిన్ రవీంద్రను రూ.2 కోట్లకు కేకేఆర్ దక్కించుకుంది.



## కోల్‌కతా గందరగోళానికి కారకుడు మెస్సీనే..

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ మూడు రోజుల పాటు భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా'లో భాగంగా గత శనివారం ఉదయం కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వహించిన ఈవెంట్‌లో పాల్గొన్నాడు. అయితే షెడ్యూల్ ప్రకారం రెండు గంటల పాటు స్టేడియంలో ఉండాల్సిన మెస్సీ.. తొందరగా అక్కడి నుంచి వెళ్లిపోవడంతో అభిమానుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. స్టేడియంలో ఉన్న కుర్చీలు విరగ్గొడుతూ విధ్వంసం సృష్టించారు. ఈ ఘటనపై టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ స్పందించాడు. కోల్‌కతా ఘటనకు అసలు కారణం మెస్సీనే. అభిమానుల పట్ల తన నిబద్ధతను తెలియజేయడంలో మెస్సీ విఫలమయ్యాడు. అయితే ఆయనను తప్పా మిగతావారందరినీ కోల్‌కతా విధ్వంసానికి కారణమని నిందిస్తున్నారు. నిజానికి అసలు ఒప్పందం ఏంటో బహిరంగంగా తెలియదు. కానీ అతడు అనుకున్న సమయం కన్నా ముందే వెళ్లిపోయాడు. ఈ విషయంలో నిజమైన దోషులు మెస్సీ, అతడి బృందమే అని సన్నీ తేల్చిచెప్పాడు.

మెస్సీకి భద్రతా సమస్యలు ఎదురవుతాయేమోనన్న వాదనను కూడా సన్నీ తోసిపుచ్చాడు. మెస్సీ చుట్టూ రాజకీయ నాయకులు, వీఐపీలు మూగి ఉన్నారు. అతడికి లేదా.. అతడి బృందానికి ఏ విధమైన ముప్పు లేదు. అతడు స్టేడియంలో తిరుగుతూ.. ప్రేక్షకులను పలకరించాల్సింది. కాసేపు ఫుట్‌బాల్ ఆడాల్సింది. అలాగే చుట్టూ మూగినవారు కూడా తప్పుకుని ఉండాల్సింది. అప్పుడు ప్రేక్షకులు మెస్సీని స్పష్టంగా వీక్షించేవారు. మెస్సీ షెడ్యూల్ ప్రకారం సమయం వెచ్చించడం వల్ల హైదరాబాద్, ముంబై, ఢిల్లీ వేదికల్లో పర్యటన సజావుగా సాగింది. కోల్‌కతా గందరగోళానికి నిర్వాహకులు, అభిమానులు కారణమని నిందించే ముందు అసలు ఆ వ్యక్తులు తమ వాగ్దానాలు నిలబెట్టుకున్నారో, లేదో చూడాలని గవాస్కర్ అన్నాడు.

# అభిజ్ఞాన్ కుందు డబుల్ సెంచరీ

- మలేషియాపై యువ భారత్ ఘనవిజయం
- అండర్ 19 ఆసియా కప్

యువ ఆటగాడు అభిజ్ఞాన్ కుందు డబుల్ సెంచరీతో అండర్-19 ఆసియా కప్ -2025 లో మలేషియాను భారత్ చిత్తుగా ఓడించింది. మంగళవారం మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో యువ భారత్ 315 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి.. మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు.. నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 408 పరుగుల భారీ స్కోరు చేసింది.

భారీ టార్గెట్ తో బ్యాటింగ్ కు దిగిన మలేషియా 93 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో హంజా పంగి (35) టాప్ స్కోరర్. డీయాజ్ పాత్రో 13, ముహద్ అఫినిద్ 12 పరుగులు చేశారు. మిగిలిన బ్యాటర్లు ఇలా వచ్చి అలా పెవిలియన్‌కు చేరారు. భారత బౌలర్లలో




దీపేశ్ దేవేంద్రన్ ఐదు వికెట్లు తీసి.. మలేషియా పతనాన్ని శాసించాడు. ఉదవ్ మోహన్ 2, కిషన్ కుమార్ సింగ్, ఖిలాన్ పటేల్, కాన్షిక్ చౌహాన్ ఒక్కో వికెట్ సాధించారు.

భారత బ్యాటర్లలో ఐదో స్థానంలో వచ్చిన 17 ఏళ్ల అభిజ్ఞాన్ కుందు (209 నాటౌట్: 125 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్స్‌లు) డబుల్ సెంచరీతో మలేషియా బౌలర్లపై విరుచుకుపడ్డారు. నిర్ణీత 50 ఓవర్లు పూర్తి కావడంతో తృటిలో ప్రపంచ రికార్డ్ స్కోర్(215)ను కుంద మిస్సయ్యాడు. ఇక మిగిలిన భారత్ బ్యాటర్లలో వేదాంత్ త్రివేది (90), వైభవ్ సూర్యవంశీ (50) రాణించారు. కెప్టెన్ ఆయుష్ మాత్రే (14), కాన్షిక్ చౌహాన్ (14), విహాన్ మల్హోత్రా (7), హర్వంశ్ పంగాలియా (5), ఖిలాన్ పటేల్ (2) విఫలమయ్యారు. మలేషియా బౌలర్లలో మహ్మద్ అక్రమ్ 5, ఎన్.సత్నకుమారన్, జాశ్విన్ కృష్ణమూర్తి తలో వికెట్ తీసుకున్నారు. డబుల్ సెంచరీ చేసిన అభిజ్ఞాన్ కుందుకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును దక్కింది. అండర్-19 ఆసియా కప్ 2025 టోర్నీలోని గ్రూప్-ఏ టేబుల్ పట్టిక(Group A Points Table)లో భారత్ 3 విజయాలతో టాప్ ప్లేస్‌లో ఉంది.

# పాక్ బౌలర్ షాహిన్ అఫ్రిదికి ఘోర అవమానం

పాకిస్తాన్ స్టార్ బౌలర్ షాహిన్ అఫ్రిదికి ఘోర అవమానం ఎదురైంది. నిబంధనలకు విరుద్ధంగా బౌలింగ్ చేయడంతో.. ఓవర్ మధ్యలోనే అతడి బౌలింగ్‌ను ఫీల్డ్ అంపైర్ రద్దు చేశాడు. ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బిగ్ బాష్ లీగ్‌లో ఈ అనూహ్య ఘటన చోటు చేసుకుంది. అఫ్రిదికి బీబీఎల్‌లో ఇది అరంగేట్ర మ్యాచ్ కావడం గమనార్హం,

బిగ్ బాష్ లీగ్‌లో బ్రిస్బేన్ హీట్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న షాహీన్ అఫ్రిది.. మెల్‌బోర్న్ రెనెగేడ్స్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో 18వ ఓవర్‌లో ఒకే ఓవర్‌లో రెండు బీమర్స్ వేసి సస్పెన్షన్‌కు గురయ్యాడు. ఆ ఓవర్లో మూడో బంతిని హై ఫుల్ టాస్ వేయగా.. బ్యాటర్ హెల్మెట్‌కు తాకింది. అంపైర్ నోబాల్ ఇవ్వడంతో పాటు తొలి బీమర్‌గా వార్నింగ్ ఇచ్చాడు.



నాలుగో బంతిని మరోసారి ఔట్ సైడ్ ఆఫ్ దిశగా ఫుల్‌టాస్ వేసాడు. ఈ బంతిని కూడా అంపైర్ వైడ్‌గా ప్రకటించాడు. ఇక ఐదో బంతిని మరోసారి బీమర్ వేయడంతో అంపైర్ నోబాల్ ఇచ్చి బౌలర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించాడు.

**రూల్స్ ప్రకారం..**

ఐసీసీ రూల్స్ ప్రకారం ఒకే ఓవర్‌లో రెండు బీమర్స్ వేస్తే బౌలర్‌ను మ్యాచ్ మొత్తం బౌలింగ్ చేయకుండా సస్పెండ్ చేస్తారు. షాహిన్ అఫ్రిది విషయంలోనూ ఈ చర్యలే తీసుకున్నారు. మ్యాచ్ రిఫరీ అతడిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. మ్యాచ్ ఫీజులోనూ కోత విధించే ఛాన్స్ ఉంది. అయితే అఫ్రిది బౌలింగ్‌ను మెక్స్వీని పూర్తి చేశాడు. కాగా ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

చైతన్య రథం
సినిమా
బుధవారం 17 డిసెంబర్ 2025


# లొకేషన్ల వేటలో ఎన్‌బీకే 111

వీరసింహారెడ్డి లాంటి బ్లాక్‌బస్టర్ హిట్‌ని అందించిన గోపీచంద్ మలినేనితో అగ్రనటుడు నందమూరి బాలకృష్ణ మరో సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు యాక్షన్ సినిమాలకు కేరాఫ్‌గా నిలిచిన గోపీచంద్ మలినేని ఈ సారి పీరియాడిక్ డ్రామాతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నాడు. అఖండ సినిమా తరువాత బాలకృష్ణ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. అటు పొలిటికల్‌గా, ఇటు సినిమాల పరంగా బాలయ్య ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు. రీసెంట్‌గా అఖండ-2 తాండవం చిత్రంతో ట్రిబుల్ హ్యాట్రిక్‌ను సాధించి రికార్డులను తిరగరాస్తున్నారు. బాలయ్య మాస్ ఎనర్జీకి థియేటర్లు దద్దరిల్లుతున్నాయి. ఒక సినిమా సెట్స్‌లో ఉండగానే మరో సినిమాను రెడీ చేసుకునే విషయంలో బాలయ్య ఎప్పుడూ ముందే ఉంటాడు. దానికి తగినట్టుగానే గోపీచంద్ మలినేని సినిమాను పట్టాలెక్కించారు. ఎన్‌బీకే 111 ప్రాజెక్ట్‌కు నవంబర్ 26న ఓపెనింగ్ కూడా గ్రాండ్‌గా జరిగింది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ కార్యక్రమాలతో చిత్ర యూనిట్ బిజీ బిజీగా ఉంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లో రెండు భిన్నమైన కాలాలకు చెందిన బాలకృష్ణ లుక్ సోషల్ మీడియాలో ట్రెండవుతోంది. ఈ భారీ చిత్రంలో బాలకృష్ణకు జోడీగా లేడీ సూపర్‌స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్టుకు ఎస్.తమన్ మ్యూజిక్ అందించడం మరో హైలైట్. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై సతీష్ కిలారు ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు.




ఇక, సినిమాటోగ్రఫీ విషయానికి వస్తే... దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాంతార చిత్రానికి కెమెరామెన్‌గా పనిచేసిన అరవింద్ కశ్యప్‌ను ఈ సినిమాకు తీసుకోవడం మేకర్స్ విజన్‌కు నిదర్శనం. ఆ విజువల్స్ పీరియాడిక్ డ్రామాకు సరికొత్త జీవం పోస్తాయనడంలో సందేహం లేదు. అఖండ-2 సూపర్ సక్సెస్‌తో మరింత ఉత్సాహంగా ఉన్న బాలయ్య... వచ్చే ఏడాది జనవరి నుంచే ఎన్‌బీకే 111 షూటింగ్‌ను స్టార్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇది పీరియాడికల్ డ్రామా కావడంతో... చిత్ర యూనిట్ ఇప్పుడు కేవలం సెట్స్ వేయడంపైనే కాకుండా, కథకు సరిపోయే చారిత్రక, అద్భుతమైన లొకేషన్ల కోసం ప్రత్యేకంగా వేట మొదలుపెట్టింది. యూనిట్ సభ్యుల టాక్ ప్రకారం... అటు బడ్జెట్ పరంగా, ఇటు మేకింగ్ పరంగా యూనిట్ ఎక్కడా కూడా కాంప్రమైజ్ అవ్వట్లేదని తెలుస్తుంది. బాలయ్య కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచేలా ఈ చిత్రాన్ని రూపొందించడానికి దర్శకుడు గోపీచంద్ మలినేని విశ్వప్రయత్నాలు చేస్తున్నాడు.

# ఓజీ దర్శకుడికి పవన్ గిఫ్ట్



‘ఓజీ’ దర్శకుడు సుజీత్‌కు పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అదిరిపోయే బహుమతి ఇచ్చారు. ల్యాండ్ రోవర్ డిఫెండర్ కారును కానుకగా అందజేశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటూ సుజీత్ ఆనందం వ్యక్తంచేశారు. “బాల్యం నుంచి పవన్ అభిమానిని అయిన నేను ఇప్పుడు ఆయన్నుంచి గిఫ్ట్ అందుకున్నా. నాకు మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. నా ఓజీ పవన్ కల్యాణ్ ప్రేమ, ప్రోత్సాహం మరువలేనివి. ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటా” అని పేర్కొన్నారు. ఈ కారు ధర రూ.కోటికి పైగానే ఉంటుందని తెలుస్తోంది. పవన్‌తో దిగిన ఫొటోలను సుజీత్ పంచుకున్నారు. ప్రస్తుతం ఇవి నెట్టింట వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పవన్ కొత్త లుక్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కొత్త సినిమా కోసమే పవన్ హెయిర్ స్టయిల్ మార్చారని సమాచారం. ‘ఓజీ’తో పవన్- సుజీత్ క్రేజీ కాంబినేషన్ అనిపించుకున్న సంగతి తెలిసిందే. కొంతకాలంగా అభిమానులు తెరపై పవన్ను ఎలా చూడాలనుకున్నారో అదేస్థాయిలో చూపించి మెప్పించారు సుజీత్. సెప్టెంబరులో థియేటర్లలో సందడి చేసిన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్’లో స్ట్రీమింగ్ అవుతోంది. ‘ఓజీ’ ప్రీక్వెల్, సీక్వెల్ తెరకెక్కించే ఆలోచన ఉన్నట్లు సుజీత్ ఓ సందర్భంలో తెలిపారు. ‘ఓజీ’ విడుదలకు ముందే నాని హీరోగా ఓ సినిమాని ప్రకటించిన సుజీత్.. ప్రస్తుతం ఆ మూవీ పనులతో బిజీగా ఉన్నారు. కాగా‘ఉస్తాద్ భగత్ సింగ్’తో మరోసారి ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు పవన్ కల్యాణ్.

# నా పెళ్లిపై వార్తలు అబద్ధం..



తన పెళ్లి గురించి వస్తున్న పుకార్లపై టాలీవుడ్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా ఫైర్ అయ్యింది. కృష్ణగాడి వీరప్రేమగాథ సినిమాతో తెలుగుతెరకు పరిచయమైంది మెహ్రీన్. మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా తెలుగు ప్రేక్షకుల గుండెల్లో క్రష్‌గా నిలిచిపోయింది. ఆ తరువాత వెనకబడిపోయింది. ఈ లోపు బీజేపీ నాయకుడు భవ్య బిష్ణోయ్ తో ఎంగేజ్‌మెంట్ చేసుకుంది. త్వరలో పెళ్లి అనుకొనేలోపు నిశ్చితార్థాన్ని క్యాన్సిల్ చేసుకుంది. ప్రస్తుతం సింగిల్ గానే ఉంటున్న మెహ్రీన్ ఈ మధ్యనే సీక్రెట్‌గా పెళ్లి చేసుకుందనే వార్త సోషల్ మీడియాను షేక్ చేసింది. ఈ రూమర్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. తన పెళ్లంటూ ఆర్టికల్ రాసిన ఓ మీడియా సంస్థపై అసహనం వ్యక్తంచేశారు. గత రెండేళ్లుగా ఇలాంటి వ్యవహారాలపై మౌనంగా ఉన్నా. ఇప్పుడు మాట్లాడక తప్పడం లేదన్నారు. ఓ వ్యక్తిని నేను పెళ్లి చేసుకున్నట్లు వార్త రాశారు. అతడితో నాకు పరిచయం కూడా లేదు. నేను ఎవరినీ వివాహం చేసుకోలేదు. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు ప్రపంచానికి చెబుతా. నన్ను నమ్మండి.. అని పేర్కొన్నారు. తన పెళ్లి గురించి వదంతులు వ్యాప్తి చేయొద్దని కోరారు. తప్పుడు సమాచారం ఎలా వ్యాపింపజేస్తున్నారో చూస్తుంటే నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇక డబ్బు తీసుకుని రాసే పనికిమాలిన కథనాల విషయానికి వస్తే, జర్నలిజం కచ్చితంగా దెబ్బతింది. నేను ఈ విషయంపై 2 సంవత్సరాలుగా మౌనంగా ఉన్నాను, కానీ నిరంతర వేధింపుల కారణంగా ఇప్పుడు బయటపడాల్సి వచ్చిందని మెహ్రీన్ అన్నారు. ఇదంతా ఒక నీచుడి పని అంటూ ఆమె సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది.

# ఉత్కంఠగా ‘45’ ట్రైలర్




కన్నడ ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్న మల్టీస్టారర్ మూవీ ‘45’. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బీ శెట్టి వంటి అగ్ర తారలు లీడ్ రోల్స్‌లో నటించారు. పాన్ ఇండియా సినిమాగా మూడు నెలల క్రితమే విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడుతూ ఎట్టకేలకు థియేటర్లలోకి వచ్చేందుకు ముస్తాబయింది.ప్రముఖ కన్నడ సంగీత దర్శకుడు అర్జున్ జన్యా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతుండడం విశేషం. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్ర అన్ని భాషల ట్రైలర్స్ సోమవారం విడుదల చేయగా సోషల్ మీడియాలో విశేష స్పందన లభిస్తోంది. ట్రైలర్‌లో పవర్‌ఫుల్ విజువల్స్,ఇంటెన్స్ యాక్షన్ సీన్స్,హై క్వాలిటీబ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఉపేంద్ర, శివ రాజ్‌కుమార్ మధ్య వచ్చే సీన్లు సినిమాపై అంచనాలను మరింత పెంచాయి.కథను పూర్తిగా రివీల్ చేయకుండా సస్పెన్స్‌మెయింటెన్ చేస్తూ ట్రైలర్‌ను ఆసక్తికరంగా కట్‌చేశారు.ఉపేంద్ర పాత్రను గమనిస్తే..ఆయన గత సంవత్సరం నటించిన యూఐ సినిమాను గుర్తు చేసేలా ఉంది.

### 28 ఏళ్ల తరువాత సీక్వెల్

## బోర్డర్-2 టీజర్ విడుదల

భారత్- పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంతో తెరకెక్కిన హిట్ మూవీ ‘బోర్డర్’. 28 ఏళ్ల తర్వాత దానికి సీక్వెల్‌గా రూపొందింది ‘బోర్డర్ 2’. వచ్చే ఏడాది జనవరి 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ‘విజయ్ దివస్’ని పురస్కరించుకుని ఈ సినిమా టీజర్‌ని చిత్ర బృందం మంగళవారం విడుదల చేసింది. సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో తొలి భాగాన్ని జేపీ దత్తా తెరకెక్కించగా.. రెండో భాగాన్ని అనురాగ్ సింగ్ రూపొందించారు. సీక్వెల్లో లో వరుణ్ ధావన్, దిల్జీత్ దొసాంజ్, తదితరులు కీలక పాత్రలు పోషించారు.

### కార్తీ చిత్రం విడుదలకు

## తొలగిన అడ్డంకులు

నలన్ దురైస్వామి దర్శకత్వంలో కార్తీ హీరోగా నటించిన యాక్షన్ కామెడీ చిత్రం ‘వా వాత్తియార్’ ఈనెల 24వ తేదీ విడుదల చేయాలని చిత్ర యూనిట్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ నెల 12న విడుదల కావాల్సిన ఈచిత్రం, ఆర్థిక సమస్యల కారణంగా వాయిదా పడింది.సినిమాకి సంబంధించిన అన్ని సమస్యలు ఈ నెల 24వ తేదీలోగా పరిష్కరించేలా చిత్ర బృందం ప్రయత్నిస్తోంది.దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎంజీఆర్ వర్ధంతి రోజైన ఈ నెల 24న ఈ చిత్రాన్ని విడుదల చేస్తే బాగుంటుందని చిత్ర యూనిట్ భావిస్తోంది. స్టూడియో గ్రీన్ నిర్మించిన ఈ చిత్రంలో కార్తీ సరసన కృతి శెట్టి కథానాయికగా నటించింది. రాజ్ కిరణ్,సత్యరాజ్, కరుణాకరన్,తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి సంతోష్ నారాయణ సంగీతం అందించారు. ఇప్పటికే ఈ చిత్రం ట్రైలర్ ప్రేక్షకుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. తెలుగులో ఈ చిత్రాన్ని ‘అన్నగారు వస్తారు’ పేరుతో విడుదల చేస్తున్నారు.

## రణ్‌వీర్ అనుకరణతో ఇబ్బంది పడ్డా..

‘కాంతార’ లోని ఓ సన్నివేశాన్ని ఇటీవల బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ ఇమిటేట్ చేయడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. దానిపై కాంతార సినిమా దర్శకుడు, నటుడు రిషబ్ శెట్టి తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. రణ్‌వీర్ అలా చేయడం నాకుఇబ్బందిగా అనిపించింది. దైవిక అంశాలతో రూపొందిన సినిమా అది.దానితో మాకు(కన్నడ ప్రజలు) ఎమోషనల్ కనెక్షన్ ఉంది. అందుకే నేను ఎక్కడికెళ్లినా.. ఈ సినిమాలోని సన్నివేశాలను వేదికలపై హాస్యాస్పదంగా ఇమిటేట్ చేయొద్దని చెబుతుంటా” అని అన్నారు. కొన్నిరోజుల క్రితం గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ) వేడుకల్లో.. కాంతార లోని ఓ సీన్‌ను రణ్‌వీర్ కామెడీగా అనుకరించారు. అలా చేయడంపై కన్నడిగులు ఆగ్రహం వ్యక్తంచేశారు.



తర్వాత దీనిపై స్పందించిన రణ్‌వీర్ సారీ చెప్పారు. “రిషబ్ చాలా బాగా చేశారని చెప్పడం కోసం నేను అలా నటించాను. ఆ సన్నివేశాల్లో నటించడం ఎంత కష్టమో నాకు తెలుసు. ఎంతో కష్టమైన సన్నివేశాల్లోనూ అద్భుతంగా చేయగలరు కాబట్టే ఆయనంటే నాకు చాలా ఇష్టం. మన దేశంలోని అన్ని సంప్రదాయాల మీద నాకు గౌరవం ఉంది. నా వ్యాఖ్యలు ఎవరినైనా బాధ పెట్టి ఉంటే క్షమించండి.. అంటూ పోస్టు పెట్టారు.